VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి, నల్గొండ : ఆదివారం 16.08.2026
సంపుటి : 09 సంచిక : 68 , పేజీలు : 12 , వెల:రూ . 5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRAPRADESH

www.velthuru.com



సంగారెడ్డి పట్టణంలో మాజీ ప్రధానులు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ, రాజీవ్ గాంధీ విగ్రహాలను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పాల్గొన్న పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామి, ఎంపీ సురేష్ షెట్కర్, నిర్మల జగ్గారెడ్డి, జగ్గారెడ్డి, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫహీం, స్థానిక కాంగ్రెస్ నాయకులు.

# రాష్ట్ర ప్రజలందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

## గొల్కొండ కోటలో 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.. జాతీయ జెండా ను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ..





**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 15:**

భారత స్వాతంత్ర్యం కోసం సర్వస్వాన్ని త్యాగం చేసిన మహనీయులు, జాతిపిత మహాత్మాగాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, నవభారత నిర్మాణానికి పునాదులు వేసిన పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరులకు ఘన నివాళి.

▶ మిగతా 11లో

## తెలంగాణ ప్రజలందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు




- ఎర్రకోటపై కోటి మంది యువతకు ఏఐ శిక్షణ ఇస్తామని ప్రధాని ప్రకటించడం హర్షణీయం
- పోటీ పరీక్షల కోసం ఉచిత ఆన్ లైన్ కోచింగ్ అందిస్తామని చెప్పడం అభినందనీయం
- తెలంగాణ యువత పక్షాన ప్రధాని మోదీకి ధన్యవాదాలు చెబుతున్నా
- రోజ్ గార్ మేళా పేరిట 12 లక్షల ఉద్యోగాలను భర్తీ చేసిన ఘనత మోదీదే

## సిద్దిపేటలో జాతీయ పతాకావిష్కరణ చేసిన మంత్రి పొన్నం




అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి పెరేడ్ పర్యవేక్షించిన మంత్రి పొన్నం ప్రభాకర్

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



- రేషన్ కార్డు కేవలం ఒక కాగితం కాదు.. ఇది మీ ఆకలి తీర్చే ఆత్మగౌరవం
- పేదలకు నిత్యావసరాలను పంపిణీ చేసేందుకు రేషన్ షాపులను తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది

2

## దేవాదుల ప్రాజెక్టు పూర్తికి అత్యంత ప్రాధాన్యం

- తుంగతుర్తికి గోదావరి జలాలు... సూర్యాపేట సాగునీటి భద్రతకు మరింత బలం
- సూర్యాపేటలో రూ.2,392 కోట్లతో మూడు ప్రధాన సాగునీటి ప్రాజెక్టులు
- రైతు సంక్షేమం–ఆహార భద్రతకు సమాన ప్రాధాన్యం
- మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి



**సూర్యాపేట, వెలుతురు ఆగస్టు 15:**

రాష్ట్రంలోని తొమ్మిది జిల్లాలకు సాగునీటి ప్రయోజనం చేకూర్చే దేవాదుల ఎత్తిపోతల పథకాన్ని పూర్తిస్థాయిలో కార్యరూపంలోకి తీసుకు రావడానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ముఖ్యంగా దేవాదుల ఫేజ్–VIను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పూర్తి చేసి, సూర్యాపేట జిల్లాలోని తుంగతుర్తి నియోజకవర్గానికి గోదావరి జలాలను తీసుకొస్తామని ఆయన స్పష్టం చేశారు.

సూర్యాపేట జిల్లా కేంద్రంలో శనివారం జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం మంత్రి ప్రసంగించారు.

▶ మిగతా 2లో

## కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు, కొత్త పెన్షన్ల పంపిణీపై హర్షం వ్యక్తం చేసిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 15:**

తెలంగాణ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు, కొత్త సామాజిక భద్రతా పెన్షన్లపై టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.పేదలు, నిరుపేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు తదితర అర్హులైన వర్గాలకు సంక్షేమ పథకాల ప్రయోజనాలను మరింత పారదర్శకంగా అందించాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆయన పేర్కొన్నారు.

ఆగస్టు 15 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1.05 కోట్ల కొత్త రేషన్ కార్డుల పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు.119 అసెంబ్లీ




నియోజక వర్గాల్లో ఏకకాలంలో పంపిణీ చేపట్టడం ద్వారా అర్హులైన కుటుంబాలకు ఆహార భద్రత మరింత బలోపేతం అవుతుందని తెలిపారు.కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల్లో ఆధునిక సాంకేతికతను వినియోగించడం వల్ల ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకత పెరుగుతుందని, అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.

▶ మిగతా 2లో

## ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ భరోసా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**వెలుతురు హైదరాబాద్, హనుమకొండ, ఆగస్టు 15:**

పేదల ముఖంలో చిరునవ్వు చూడటమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండలోని అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.

ఎంపీ డాక్టర్ కావ్య, ఎమ్మెల్యేలు నాయిని




రాజేందర్ రెడ్డి, నాగరాజు, కాలెక్టర్ చాహాత్ బాజ్ పాయిలతో కలిసి స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు మంత్రి పంపిణీ చేశారు.

## సాగునీటి నుంచి పారిశ్రామిక రంగం వరకు అభివృద్ధి సంక్షేమం ప్రాధాన్యంగా రేవంత్ రెడ్డి ప్రజా పాలన




## నేడే మూడు జిల్లాల్లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి పర్యటన

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 15:**

ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ఆదివారం కామారెడ్డి, ములుగు, హనుమకొండ జిల్లాల్లో పర్యటించ నున్నారు. ఉదయం హైదరాబాద్ నుంచి బయలుదేరి కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలం కందర్‌పల్లి చేరుకుని, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు కుమార్తె వివాహ విందుకు హాజరవుతారు. అనంతరం ములుగు జిల్లా మేడారం చేరుకుని వన దేవతల సమ్మక్క–సారలమ్మ గద్దెలను దర్శించుకుంటారు. అక్కడి నుంచి ములుగు పట్టణానికి చేరుకుని



గట్టమ్మ ఆలయం సమీపంలో ఏర్పాటు చేసిన పైలాన్ ఆవిష్కరించి, కొత్త కలెక్టరేట్ సముదాయాన్ని ప్రారంభిస్తారు. అక్కడ నుంచి హన్మకొండ జిల్లా పరకాల చేరుకుని వివిధ శాఖలకు సంబంధించిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ శిలాఫలకాలను ఆవిష్కరిస్తారు. అక్కడే ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు.

## త్యాగధనుల ఆశయ సాధనే మన ముందున్న కర్తవ్యం

- సామాజిక రుగ్మతలను రూపు మాపేందుకు ప్రజల్లో చైతన్యం అవసరం
- మహబూబ్‌నగర్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి జూపల్లి కృష్ణారావు




## నల్గొండలో జాతీయ పతాకావిష్కరణ చేసిన మంత్రి కోమటిరెడ్డి

**నల్లగొండ వెలుతురు ఆగస్టు 15:**

80వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి



గౌరవ వందనం స్వీకరించారు.80వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు పురస్కరించుకొని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ

గౌరవ అతిథులకు..

▶ మిగతా 12లో

# సాగునీటి నుంచి పారిశ్రామిక రంగం వరకు అభివృద్ధి సంక్షేమం ప్రాధాన్యంగా రేవంత్ రెడ్డి ప్రజా పాలన

- **స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి తుమ్మల**

**ఖమ్మం వెలుతురు ఆగస్టు 15:**

సాగునీటి నుంచి పారిశ్రామిక రంగం వరకు
అభివృద్ధి సంక్షేమం ప్రాధాన్యంగా రేవంత్ రెడ్డి ప్రజా పాలన

ఎల్ నినో ప్రభావంతో సాగు నీటి కోసం రైతాంగం ఆందోళన పడుతుంటే సీతారామ భరోసాగా నిలిచింది.రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా సాగర్ ఆయకట్టు లక్షా పాతిక వేల ఎకరాలకు గోదావరి జలాలు అందించాం.సీతమ్మ సాగర్ ప్రాజెక్ట్ కు పర్యావరణ అనుమతులు రాగానే పనులు వేగవంతం.భద్రాచలం రామాలయం .586 కోట్లతో అభివృద్ధి విస్తరణ పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు .భద్రాచలం రామాలయం వచ్చే భక్తులకు సౌకర్యంగా గోదావరి పై రెండో బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేశాం.తెలంగాణ ఆయిల్ ఫామ్ హబ్ గా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నిలిచింది.తెలంగాణ సిరులు తల్లి సింగరేణి విస్తరణ కోసం కొత్త కోల్ బ్లాక్ లు కేటాయింపులో రాష్ట్ర ప్రభుత్వం పట్టుదలగా ఉంది.గోదావరి వరదల నుంచి భద్రాచలం పట్టణం సురక్షితంగా ఉండేలా కరకట్ట విస్తరణ పనులు సాగుతున్నాయి.గోదావరి పుష్కరాల నాటికి భద్రాచలం రామాలయం అభివృద్ధి విస్తరణ పనులు మొదటి దశలో పూర్తి చేస్తాం.విద్యా రంగంలో కొత్తగూడెం ఖ్యాతి పెరిగేలా మన్మోహన్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ స్థాపించడం జరిగింది .పారిశ్రామిక వ్యవసాయ రంగంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అగ్ర స్థానంలో నిలిపేలా జిల్లా యంత్రాంగం పని చేయాలి

# ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ భరోసా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో...

**(మొదటి పేజీ తరువాయి)**

అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. రేషన్ కార్డు అనేది కేవలం ఒక గుర్తింపు పత్రం కాదని, పేద కుటుంబాలకు ఆహార భద్రతతో పాటు అనేక సంక్షేమ పథకాలకు ఆధారమని పేర్కొన్నారు.

**మంత్రి పొంగులేటి కామెంట్స్...**

**పేదవాడి సంక్షేమం పట్టని గత పాలకులు.. కమిషన్ల కోసం ప్రాజెక్టులే ముఖ్యం:**

పేదవాడికి రేషన్ కార్డు ఇస్తే, సన్నబియ్యం ఇస్తే, ఉచిత విద్యుత్ ఇస్తే తమకు ఏం వస్తుందనే ఆలోచనలోనే గత పాలకులు ఉన్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్రంగా విమర్శించారు.

ప్రజల అవసరాల కంటే కమిషన్లే లక్ష్యంగా భారీ ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని మండిపడ్డారు.



ప్రజల జీవితాలను మార్చే సంక్షేమ కార్యక్రమాలపై దృష్టి పెట్టకుండా, భారీ ప్రాజెక్టుల పేరుతో ప్రజలపై ఆర్థిక భారాన్ని మోపారని విమర్శించారు.

"పేదవాడికి సొంత ఇల్లు అంటే ఆత్మగౌరవం. 'నీ ఇల్లు ఎక్కడ?' అని అడిగితే గర్వంగా చూపించుకునే ఇల్లు ఉండాలి. ఆ ఆలోచన కూడా గత ప్రభుత్వానికి రాలేదు" అని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో ఇప్పటికే 4.50 లక్షల ఇళ్లను అందిస్తున్నామని, రెండో విడతలో మరో 2.50 లక్షల ఇళ్లను నిర్మిస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇల్లు ఇచ్చే వరకు ప్రభుత్వం వెనక్కి తగ్గదన్నారు.

పేదలకు సన్నబియ్యం అందించాలనే ఆలోచన గత పాలకులకు ఎందుకు రాలేదని మంత్రి ప్రశ్నించారు. పేదింటి ఆడబిడ్డ కూడా నాణ్యమైన బియ్యం తిని గౌరవంగా జీవించాలన్నదే ఇందిరమ్మ ప్రభుత్వ సంకల్పమన్నారు.

గతంలో మాదిరిగా హామీలు ఇచ్చి చేతులు దులుపుకునే ప్రభుత్వం కాదని, ఇచ్చిన మాటను అమలు చేసి చూపిస్తున్న ప్రజా ప్రభుత్వం ఇది అని అన్నారు.

గత పాలకులు రాష్ట్రంపై సుమారు రూ.8.21 లక్షల కోట్ల అప్పుల భారాన్ని మోపారని, ఆ అప్పులకు అసలు–వడ్డీ చెల్లిస్తూనే పేదల సంక్షేమానికి ఒక్క రూపాయి కూడా తగ్గకుండా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.

అప్పుల భారం ఉన్నప్పటికీ పేదల సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ, అదే సమయంలో వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని చెప్పారు.

గత పాలకులు చేయలేని పనులను ప్రజా ప్రభుత్వం చేపడుతోందని, సుమారు రూ.5,700 కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు.

వరంగల్‌కు విమానాశ్రయం రావాలన్న ప్రజల చిరకాల కోరికను నెరవేర్చేందుకు కేంద్రాన్ని ఒప్పించి, మెప్పించి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.

క్యూఆర్ కోడ్‌తో కూడిన స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా లబ్ధిదారులు తమ ప్రాంతంతో పాటు పరిసర ప్రాంతాల్లోని రేషన్ దుకాణాల్లోనూ సరుకులు పొందే అవకాశం కల్పించామని తెలిపారు.

పేదవాడి కడుపు నింపేందుకు ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం విషయంలో తూకంలో తేడాలు, అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని రేషన్ డీలర్లను మంత్రి హెచ్చరించారు.

"ఇది కాకుల కబుర్లు చెప్పే ప్రభుత్వం కాదు": గతంలో హైదరాబాద్‌లోనో, ఢిల్లీలోనో కూర్చొని మాటలు చెప్పే పాలన ఉండేదని, ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రజల మధ్యే ఉండి సమస్యలు పరిష్కరిస్తున్నారని అన్నారు.

పేదవాడి కష్టం తెలిసిన ప్రభుత్వం: "పేదవాడి కష్టం తెలిసిన ప్రభుత్వం.. పేదవాడి బాధ తెలిసిన ప్రభుత్వం.. పేదవాడికి కష్టం వచ్చినప్పుడు అండగా నిలిచే ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం" అని మంత్రి స్పష్టం చేశారు.మూడోసారి, నాల్గోసారి కూడా ఇళ్లు ఇస్తాం: అర్హత ఉన్న ప్రతి పేదవాడికి సొంత ఇల్లు ఉండే వరకు ఇందిరమ్మ ప్రభుత్వం నిరంతరం ఇళ్ల నిర్మాణాన్ని కొనసాగిస్తుందని మంత్రి హామీ ఇచ్చారు.

"కమిషన్ల కోసం కాదు.. ప్రజల కోసం ప్రభుత్వం": గత పాలనకు భిన్నంగా, ప్రాజెక్టుల్లో కమిషన్ల కోసం కాకుండా పేదవాడి కడుపు నింపడం, పేదవాడి తలపై సొంతింటి పైకప్పు వేయడం, పేద పిల్లలకు మంచి విద్య అందించడం, ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

# కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు, కొత్త పెన్షన్ల పంపిణీపై హర్షం వ్యక్తం చేసిన...

**(మొదటి పేజీ తరువాయి)**

QR కోడ్‌తో కూడిన స్మార్ట్ కార్డులు ప్రజలకు దీర్ఘకాలికంగా ఉపయోగపడేలా రూపొందించడం మంచి నిర్ణయమని పేర్కొన్నారు.

అదేవిధంగా అర్హులైన కొత్త లబ్ధిదారులకు సామాజిక భద్రతా పెన్షన్లు అందించడం పేదల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన అన్నారు.

"పేదల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వానికి రాజకీయ నినాదం కాదు.. అది ప్రజా ప్రభుత్వ బాధ్యత" అని స్పష్టం చేశారు.

గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న అనేక సంక్షేమ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

రేషన్ కార్డులు, పెన్షన్లు మాత్రమే కాకుండా ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తూ తెలంగాణలో "ఇందిరమ్మ రాజ్యం – ప్రజా సంక్షేమ పాలన"ను బలోపేతం చేస్తున్నామని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.

పేదల ముఖాల్లో చిరునవ్వు తీసుకురావడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, అర్హత ఉన్న ఒక్క కుటుంబం కూడా సంక్షేమ పథకాల నుంచి దూరం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

"స్వాతంత్ర్య దినోత్సవం రోజున లక్షలాది పేద కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులు, కొత్త లబ్ధిదారులకు పెన్షన్లు అందించడం ప్రజా ప్రభుత్వ సంక్షేమ పాలనకు నిదర్శనం. ఇది తెలంగాణ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ కానుక." అని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# త్యాగధనుల ఆశయ సాధనే మన ముందున్న కర్తవ్యం

- **సామాజిక రుగ్మతలను రూపుమాపేందుకు ప్రజల్లో చైతన్యం అవసరం**
- **మహబూబ్‌నగర్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి జూపల్లి కృష్ణారావు**

**మహబూబ్‌నగర్, వెలుతురు ఆగస్టు 15:**

అమరుల త్యాగాలు, వారి ఆశయాలకు అనుగుణంగా ముందడుగు వేసినప్పుడే వారికి ఘన నివాళి అర్పించినట్లవుతుందని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. మువ్వన్నెల జెండాను ఎగురవేసి ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పరేడ్‌లో పాల్గొని గౌరవ వందనం స్వీకరించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది తమ ప్రాణాలను త్యాగం చేశారని గుర్తుచేశారు. మహాత్మాగాంధీ, నేతాజీ సుభాష్‌చంద్రబోస్, భగత్‌సింగ్ వంటి ఎందరో మహనీయులు దేశం కోసం పోరాడారని అన్నారు. డా. బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి దేశానికి దిశానిర్దేశం చేశారని పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కూడా ఎందరో బలిదానాలు చేశారని, సబ్బండ వర్గాలు ఉద్యమించాయని గుర్తుచేశారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

**సామాజిక రుగ్మతలపై ప్రభాత భేరి**

స్వాతంత్ర్యం సిద్ధించి 80 సంవత్సరాలు పూర్తవుతున్నా సమాజంలో ఇంకా కొన్ని సాంఘిక దురాచారాలు, సామాజిక రుగ్మతలు వేళ్లూనుకుని ఉండటం బాధాకరమని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. నేటి యువతలో కొందరు మత్తు పదార్థాలకు బానిసై బంగారు భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని ఆందోళన వెలిబుచ్చారు. సమాజంలో నేరాలు, ఘోరాలు, దారుణాలు ఆందోళన కలిగిస్తున్నాయని చెప్పారు. స్వాతంత్ర్య భారతం, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం వంటి ఎన్నో కలలను సాకారం చేసుకున్నామని, అయితే ఇంకా సాధించాల్సింది ఎంతో ఉందని అన్నారు. సామాజిక రుగ్మతలను రూపుమాపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు 'ప్రభాత భేరి' కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు మంత్రి ప్రకటించారు.

**అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం**

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం..

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధిని జోడెద్దులుగా ముందుకు తీసుకెళ్తోందని మంత్రి జూపల్లి వివరించారు. పాలమూరు జిల్లా సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం అనేక ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టిందని, అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందేలా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. అంతకుముందు నిర్వహించిన శకటాల ప్రదర్శన, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, కలెక్టర్ ఖుష్బూ గుప్తా, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దేవాదుల ప్రాజెక్టు పూర్తికి అత్యంత ప్రాధాన్యం

**(మొదటి పేజీ తరువాయి)**

దేవాదుల ప్రాజెక్టులో ఇప్పటికే చేసిన భారీ పెట్టుబడులు రైతులకు వాస్తవ సాగునీటి ప్రయోజనాలుగా మారేలా మిగిలిన పనులను పూర్తి చేయడంతోపాటు అడ్డంకులను తొలగించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు.

"సూర్యాపేట ప్రజలకు నేను మాట ఇస్తున్నాను. ఈ ప్రభుత్వ పదవీకాలంలోనే దేవాదుల ఫేజ్–VIను పూర్తి చేసి కార్యరూపంలోకి తీసుకొస్తాం. దేవాదుల ద్వారా గోదావరి జలాలను తుంగతుర్తి నియోజకవర్గానికి తీసుకొచ్చి రైతులకు సాగునీరు అందిస్తాం" అని ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.

వర్షపాతం, స్థానిక జలవనరులు, సీజనల్ నీటి లభ్యతపై ఎక్కువగా ఆధారపడే తుంగతుర్తి ప్రాంతానికి దేవాదుల ద్వారా గోదావరి జలాలు చేరితే సాగునీటి రంగంలో గణనీయమైన మార్పు వస్తుందని మంత్రి పేర్కొన్నారు. ఇప్పటికే ఉన్న ఆయకట్టుకు స్థిరీకరణ కలగడంతోపాటు ప్రస్తుతం సాగునీటి సదుపాయం తక్కువగా ఉన్న ప్రాంతాలకు కూడా నీరందించే అవకాశం ఏర్పడుతుందన్నారు.

దేవాదుల జలాలను సూర్యాపేట జిల్లా సాగునీటి వ్యవస్థతో అనుసంధానం చేయడం ద్వారా జిల్లా మొత్తానికి జలభద్రత మరింత బలోపేతమవుతుందని చెప్పారు. వర్షాభావ పరిస్థితుల్లో వ్యవసాయంపై పడే ప్రభావాన్ని తగ్గించడంతోపాటు అందుబాటులో ఉన్న జలవనరులను సమర్థంగా వినియోగించుకునే అవకాశం కలుగుతుందన్నారు. కృష్ణా బేసిన్ వ్యవస్థలు, స్థానిక ప్రాజెక్టుల ద్వారా లభించే సాగునీటికి గోదావరి జలాలు అదనపు బలంగా నిలుస్తాయని వివరించారు.

సూర్యాపేట జిల్లాలో ప్రస్తుతం సుమారు 5.82 లక్షల ఎకరాల ఆయకట్టు ఉందని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ విస్తారమైన వ్యవసాయ ఆధారిత ప్రాంతాన్ని పరిరక్షించి మరింత బలోపేతం చేసేందుకు తక్షణ నీటి నిర్వహణ చర్యలతోపాటు దీర్ఘకాలిక సాగునీటి మౌలిక వసతుల అభివృద్ధిని ప్రభుత్వం చేపడుతోందన్నారు.

ప్రస్తుత వర్షపాతం, జలాశయాల్లో నీటి నిల్వలను దృష్టిలో పెట్టుకొని తాగునీటికి మొదటి ప్రాధాన్యం ఇస్తామని, మిగిలిన నీటిని అత్యంత ప్రణాళికాబద్ధంగా వినియోగిస్తామని చెప్పారు. నాగార్జునసాగర్, ఎస్సారెస్పీ స్టేజ్–II, మూసీ తదితర వ్యవస్థల్లో నీటి లభ్యతను నిరంతరం సమీక్షిస్తున్నామని తెలిపారు.

**రూ.2,392 కోట్లతో సూర్యాపేట సాగునీటికి కొత్త ఊపు**

దేవాదుల ఫేజ్–VIతోపాటు సూర్యాపేట జిల్లాలో సుమారు రూ.2,392 కోట్ల వ్యయంతో మూడు ప్రధాన సాగునీటి ప్రాజెక్టులను ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని మంత్రి వెల్లడించారు. వీటి ద్వారా దాదాపు 77 వేల ఎకరాలకు సాగునీటి ప్రయోజనం చేకూరే అవకాశం ఉందన్నారు.

రూ.1,649 కోట్లతో చేపట్టే మహాత్మాగాంధీ ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా సుమారు 53 వేల ఎకరాలు, రూ.292 కోట్ల జవహర్ జంపాడు బ్రాంచ్ కెనాల్ ద్వారా మరో 10 వేల ఎకరాలు, రూ.451 కోట్ల రాజీవ్ గాంధీ ఎత్తిపోతల పథకం ద్వారా దాదాపు 14 వేల ఎకరాలకు సాగునీరు అందించనున్నట్లు తెలిపారు.

ఈ ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ తదితర ప్రక్రియలను వేగవంతం చేస్తున్నామని చెప్పారు. మోతె, రెడ్లగుంట, రాజీవ్ శాంతినగర్ ఆర్–9 ఎత్తిపోతల పథకాల పనులను కూడా ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందన్నారు.

నాగార్జునసాగర్ ఎడమ కాలువతోపాటు అనుబంధ కాలువల ఆధునీకరణకు ప్రభుత్వం రూ.396 కోట్లు, మూసీ ప్రాజెక్టు కాలువల ఆధునీకరణకు రూ.70 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. ఈ పనులన్నీ పూర్తయితే సూర్యాపేట జిల్లా సాగునీటి మౌలిక వసతులు మరింత బలోపేతమై వ్యవసాయ ఆర్థిక వ్యవస్థకు దీర్ఘకాలిక భరోసా లభిస్తుందని పేర్కొన్నారు.

**రైతు సంక్షేమం–ఆహార భద్రత రెండు కళ్లుగా...**

ఒకవైపు పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆహార భద్రత కల్పిస్తూనే, మరోవైపు పంట పండించే రైతుకు గిట్టుబాటు, ధాన్యం కొనుగోలుకు భరోసా కల్పించే విశిష్ట విధానాన్ని తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తోందని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.సూర్యాపేట జిల్లాలో 3.82 లక్షలకు పైగా ఆహార భద్రత కార్డుదారులకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నాణ్యమైన బియ్యం అందిస్తున్నామని చెప్పారు. స్మార్ట్ రేషన్ కార్డుల ప్రవేశంతో ప్రజా పంపిణీ వ్యవస్థ మరింత సులభతరం, పారదర్శకం, సమర్థవంతంగా మారుతుందన్నారు.2025–26 యాసంగి సీజన్‌లో జిల్లాలో 314 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 66,635 మంది రైతుల నుంచి సుమారు రూ.900 కోట్ల విలువైన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ కింద రూ.118 కోట్లకు పైగా రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేసినట్లు తెలిపారు.

2026–27 వానాకాలం సీజన్‌లో రైతు భరోసా కింద సూర్యాపేట జిల్లాలోని 2.90 లక్షలకు పైగా రైతుల ఖాతాల్లో రూ.364 కోట్లకు పైగా జమ చేసినట్లు వెల్లడించారు. రైతు బీమా కింద మరణించిన 689 మంది రైతుల కుటుంబాలకు సుమారు రూ.34 కోట్ల ఆర్థిక సహాయం అందించామని చెప్పారు.

వర్షపాతం, నీటి లభ్యతను పరిగణనలోకి తీసుకొని వరి సాగుకు అనుకూలత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో పప్పుధాన్యాలు, మొక్కజొన్న, నూనెగింజలు, మిర్చి, ఉద్యాన పంటలు, ఆయిల్‌పామ్, కూరగాయల సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు.

**సంక్షేమ ఫలాలు ప్రతి కుటుంబానికీ...**

సూర్యాపేట జిల్లాలో మహిళలు ఇప్పటివరకు సుమారు 5.68 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాలు చేయగా, తద్వారా వారికి రూ.343 కోట్లకు పైగా ఆర్థిక ప్రయోజనం కలిగిందని మంత్రి తెలిపారు. సబ్సిడీ గ్యాస్ పథకం కింద 5.52 లక్షలకు పైగా ఎల్పీజీ సిలిండర్లు సరఫరా చేయగా, 1.91 లక్షలకు పైగా కుటుంబాలు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ప్రయోజనం పొందుతున్నాయని వివరించారు.

ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద జిల్లాకు 12,868 ఇళ్లు కేటాయించగా, 7,928 ఇళ్లు మంజూరయ్యాయని, 6 వేలకుపైగా ఇళ్లు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని తెలిపారు. హుజూర్‌నగర్‌లో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న 2,160 ఇళ్ల ప్రాజెక్టును పూర్తి చేశామని, అవసరమైన మౌలిక వసతుల కల్పన పనులు కొనసాగుతున్నాయని చెప్పారు.

"ఇల్లు అంటే కేవలం నాలుగు గోడలతో కూడిన ఆశ్రయం కాదు. అది ఒక కుటుంబానికి భద్రతను, గౌరవాన్ని, భవిష్యత్తుపై భరోసాను ఇచ్చే చిరునామా" అని ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

ఈ ప్రాంత ప్రజలతో తనకు ఉన్న సుదీర్ఘ అనుబంధాన్ని గుర్తుచేసుకున్న మంత్రి, తనను ఆరుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా ఎన్నుకొని ఆదరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

"అభివృద్ధి విషయంలో రాజకీయాలకు తావుండదని సూర్యాపేట జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో, నిరంతరం పనిచేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఐఏఎస్, జిల్లా ఎస్పీ కె. నరసింహ, ఐపీఎస్‌తోపాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**సంగారెడ్డి వెలుతురు ఆగస్టు 15:**

రేషన్ కార్డు కేవలం ఒక కాగితం కాదు.. ఇది మీ ఆకలి తీర్చే ఆత్మగౌరవం .పేదలకు నిత్యావసరాలను పంపిణీ చేసేందుకు రేషన్ షాపులను తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది.ఇందిరమ్మ రాజ్యంలో ఏ ఒక్క పేదవాడు ఆకలితో అలమటించకూడదన్నదే ప్రజా ప్రభుత్వ ఆలోచన

ఇవాళ సన్న బియ్యం గురించి ఒకరు.. ఇందిరమ్మ ఇండ్ల గురించి ఇంకొకరు ఆరోగ్యశ్రీ గురించి మరొకరు మాట్లాడుతున్నారు

బీజేపీ, బీఆరెస్ రెండూ వేర్వేరు కాదు.. అవి నాణానికి బొమ్మ బొరుసు లాంటివి .బీజేపీ, బీఆరెస్ నాయకులను అడుగుతున్నా.. ఏనాడైనా సన్నబియ్యం ఇచ్చి పేదల కడుపు నింపాలని మీరు ఆలోచించారా?

సన్నబియ్యం ప్రతీ పేద ఇంటికి చేరుస్తున్న ఘనత మా ప్రభుత్వానిది

కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదని ఆనాడు మాట్లాడారు..

ఈ 32 నెలల్లో ఏ ఒక్క క్షణమైనా కరెంటు పోయిందా?

ప్రతీ పల్లెలో రైతులకు 24 గంటల ఉచిత కరెంటు అందిస్తున్నది నిజం కాదా?

ఆనాడు వరి వేసుకుంటే ఉరే అని మాట్లాడారు.. కానీ సన్న ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్న వాస్తవం మీ కళ్ల ముందున్నది

రైతు భరోసా 2 వేలు పెంచి ఏడాదికి రూ.12 వేలు అందిస్తున్నాం

36 వేల కోట్లు రైతు భరోసా పథకం ద్వారా రైతుల ఖాతాల్లో జమ చేశాం ఈ వేదికగా కెసీఆర్ కు సవాల్ విసురుతున్నా..రండి శాసన సభలో చర్చిద్దాం.. రైతులకు మేం చేసిన మేలు ఏంటో.. మీరు అన్యాయం ఏంటో చర్చిద్దాం రండి చర్చిద్దాం .దేశంలో ఎక్కడా లేని విధంగా 21 వేల కోట్లు ఖర్చు చేసి రూ. 2 లక్షల వరకు రైతు రుణమాఫీ చేశాం .తెలంగాణలో రుణం లేని రైతులు ఉన్నారన్న కేంద్ర ప్రభుత్వ నివేదికలు బీజేపీ నాయకులకు కనిపించడంలేదా?

32 నెలల్లో రైతులు పండించిన ధాన్యానికి రూ.90 వేల కోట్లు రైతుల ఖాతాలకు బదిలీ చేశాం .ఇది మా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం కాదా?

రైతులను రాజులుగా గౌరవించే సంస్కృతి మా ప్రభుత్వంలో ఉంది

రెండున్నరేళ్లలో 1 లక్ష 70 వేల కోట్లు రైతులకోసం ఖర్చు చేశామని గర్వంగా చెబుతున్నా

డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామన్న వాళ్లు ఏ ఒక్కరికైనా ఇచ్చారా?

కానీ మీ తమ్ముడిగా నేను రెండేళ్లలో 7 లక్షల ఇండ్లు మంజూరు చేశా

ప్రతీ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతోంది

ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు తెలంగాణ రాష్ట్రంలో లేదు.. ఉండదు

ఒంటరి మహిళలందరికీ పెన్షన్లు ఇచ్చి ఆదుకునే బాధ్యత మాది

చేనేత, గీత కార్మికులకు పెన్షన్లు అందిస్తాం

అర్హులందరూ దరఖాస్తు చేసుకోండి... పెన్షన్లు అందించే బాధ్యత మాది. రెండున్నరేళ్లలో 72 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశాం.. మరో పది వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చాం .నిరుద్యోగ యువకులు మాయ మాటలు చెప్పే వాళ్ల ఉచ్చులో పడొద్దు. ప్రతీ ఆరు నెలలకు ఎప్పటికప్పుడు ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసే బాధ్యత మాది .మాటిస్తే మట్టిలో కలిసే వరకు నిలబడే నాయకత్వం కాంగ్రెస్ నాయకత్వం .మీకు ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత మాది .దుర్మార్గులు రాజకీయం కోసం.. అధికారం కోసం కుట్రలు చేస్తున్నారు .వారి మాయలో పడకండి.. పరీక్షలకు ప్రిపేర్ అవ్వండి .మీ హక్కులను కాదనం.. అవకాశాలను తొలగించం.. విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపిస్తూ ముందుకు వెళుతున్నాం

2034 వరకు మీ ఆశీర్వాదం ఉండాలి

ప్రభుత్వంపై కొంతమంది అఘోరా పూజలు, చేతబడులు చేస్తున్నారు

ఎవరైనా ప్రజలపై చేతబడులు చేస్తారా?

నిజాలు చెబితే మా మహేష్ గౌడ్ కు నోటీసులు ఇస్తున్నారు..

అడుగు పెడితే సోషల్ మీడియాలో పెట్టే వాళ్లు తమిళనాడులో గుడులకు వెళ్లిన విషయం ఎందుకు రహస్యంగా ఉంచారు?

వాళ్లు ఎన్ని క్షుద్ర పూజలు చేసినా దేవుడి ఆశీర్వాదం మనపై ఉంది

అందుకే ఎన్నో కరువులోనూ ఎల్లంపల్లి నిండింది

దేవుడి ఆశీర్వాదంతో పాటు మీ ఆశీర్వాదం కూడా ఉండాలని కోరుతున్నా

సంగారెడ్డిలో జగ్గారెడ్డి పోటీ చేయాలో వద్దో అనేది ఆయన చేతిలో కూడా లేదు..

# మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్‌కు ముఖ్య నాయకుల ఘన సన్మానం

- కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి
- AMC చైర్మన్ గంట సంజీవరెడ్డి

**కేసముద్రం వెలుతురు ఆగస్టు 15:**



కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షుడిగా చిలువేరు సమ్మయ్య గౌడ్ నియమితులైన సందర్భంగా ఆయనకు పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఏఎంసీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ సమ్మయ్య గౌడ్‌కు ఉన్న ప్రజాసేవ అనుభవాన్ని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఉపయోగించుకోవాలని అన్నారు. సీనియర్ నాయకుల సూచనలు, అనుభవాలను తీసుకుంటూ కార్యకర్తలను కలుపుకొని ముందుకు సాగాలని, తనకు అప్పగించిన మండల అధ్యక్ష బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.

### సమ్మయ్య గౌడ్ నాయకత్వంలో పార్టీని మరింత బలోపేతం చేయాలి: ముఖ్య నాయకులు

ముఖ్యనాయకులు మాట్లాడుతూ సమ్మయ్య గౌడ్ నాయకత్వంలో పార్టీ శ్రేణులంతా ఐక్యంగా పనిచేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఆయనకు ఉన్న ప్రజాసేవ అనుభవాన్ని పార్టీకి మరింతగా ఉపయోగించుకొని, మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ సంక్షేమ పథకాలను అర్హులకు చేరవేసేలా పార్టీ అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ సునీత వెంకన్న నాయక్, వైస్ చైర్మన్ అల్లం రామ నాగేశ్వరరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సునీత–దుర్గేష్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ బండారు వెంకన్న, మాజీ సర్పంచ్ బండారి దయాకర్, రైస్ మిల్లర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హోలం కృష్ణుడు, వసంతరావు, పోలపాక నాగరాజు, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు రావుల మురళి, రఫీ, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో ఘనంగా స్వాతంత్ర వేడుకలు

**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు, 15:**



స్వాతంత్ర దినోత్సవ వేడుకలను సోమాజిగూడలోని హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆవరణలో శనివారం నాడు ఘనంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎస్. విజయకుమార్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఈ సందర్భంగా ఆవిష్కరించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రమేష్ వరికుప్పల, ఉపాధ్యక్షులు ఏ. రాజేష్ ,జాయింట్ సెక్రెటరీలు చిలుకూరి హరిప్రసాద్, వర్ధెల్లి బాబురావు, కోశాధికారి రమేష్ వైట్ల, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు ఎన్. శ్రీనివాస్ రెడ్డి, ముత్యాల సత్తిబాబు, వనం నాగరాజు, శిగ శంకర్ గౌడ్, ఎన్. ఉమాదేవి , రచన ముడింబి, అమిత్ బట్టు,సీనియర్ జర్నలిస్టులు, చిన్నపత్రికల సంఘం నేతలు యూసుఫ్ బాబు, అగస్టీన్, గొల్ల రమేష్ ,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు. స్వతంత్ర సాధన కోసం పోరాటం చేసిన త్యాగధనుల సేవలను ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ పాలకమండలి గుర్తు చేసింది. జాతీయ నేతల స్ఫూర్తిని నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు విజయకుమార్ రెడ్డి, రమేష్ వరికుప్పల అన్నారు. ఫెడరేషన్ ఆఫ్ ప్రెస్ క్లబ్ ఇండియా తొలిసారిగా హైదరాబాదులో మీడియా స్వేచ్ఛ– జర్నలిస్టుల రక్షణపై ఈనెల 22, 23వ తేదీల్లో భారీ కాన్ క్లేవ్ నిర్వహించనున్నట్టు విజయకుమార్ రెడ్డి ఈ సందర్భంగా వెల్లడించారు. దేశంలోని ప్రెస్ క్లబ్ ల నేతలు ప్రముఖ సీనియర్ జర్నలిస్టులు ఈ రెండు రోజుల జాతీయ సదస్సులో పాల్గొంటారని విజయ కుమార్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ రెండు రోజుల జాతీయ సదస్సును విజయవంతం చేయడానికి సన్నాహాలు ప్రారంభించినట్లు వివరించారు.

# మంచిర్యాలలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





- ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హార్కర వేణుగోపాల్ రావు

**మంచిర్యాల వెలుతురు ఆగస్టు 15:**





భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ హార్కర వేణుగోపాల్ రావు గారు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

### పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు

జాతీయ పతాకావిష్కరణకు ముందు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గౌరవ వందనాన్ని ముఖ్య అతిథి శ్రీ హార్కర వేణుగోపాల్ రావు గారు స్వీకరించారు.

### ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల వివరాలు

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు, పేదలు, రైతులు, మహిళలు, యువత మరియు అన్ని వర్గాల ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలను ఆయన తెలియజేశారు.

స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు. వారి త్యాగాల స్ఫూర్తితో దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

### కల్చరల్ ప్రోగ్రాం తిలకించారు

వేడుకలలో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి, విద్యార్థుల అద్భుత ప్రదర్శనలను అభినందించారు.

### ప్రశంసా పత్రాలు అందజేశారు

వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, అధికారులు మరియు సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు.

స్టాల్స్ సందర్శించారు.వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాల్స్‌ను సందర్శించి, ప్రభుత్వ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలపై వివరాలు తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, మేయర్, జిల్లా కలెక్టర్, డీసీపీ, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమితాభ ఆదరణ ఫౌండేషన్ లో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి అశోక్ ముస్తాపూరే

**ఎల్బీనగర్ వెలుతురు ఆగస్టు 15:**




ఎల్బీనగర్‌లోని అమితాభ ఆదరణ ఫౌండేషన్‌లో 80వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో, ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి అశోక్ ముస్తాపూరే జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జెండా వందనం చేశారు.ఈ సందర్భంగా అశోక్ ముస్తాపూరే మాట్లాడుతూ... దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచే దేశభక్తిని పెంపొందించుకుని, ఉత్తమ పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు.

సమాజంలో నిరుపేద, అనాథ పిల్లలకు ఆశ్రయం కల్పిస్తూ వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న ఆదరణ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆదరణ ఫౌండేషన్ చైర్మన్ జాడి మాధవరావు, పూజ, గౌరవ్, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు మరియు విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు.

# సంగారెడ్డిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం విజయవంతం

- రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పి. ప్రసన్నకుమార్ శర్మ

**సంగారెడ్డి వెలుతురు ఆగస్టు 15:**



సంగారెడ్డిలో శనివారం రోజున గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారి పర్యటన సందర్భంగా నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా జరిగింది అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. ప్రసన్నకుమార్ శర్మ తెలిపారు.ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతోందని ఆయన అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టడం అభినందనీయమని పేర్కొన్నారు.

సంగారెడ్డిలో జరిగిన ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారు, రాష్ట్ర సివిల్ సప్లైస్ మరియు ఇరిగేషన్ శాఖల మంత్రి శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, వైద్యారోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ గారు, మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ జగ్గారెడ్డి గారు తదితర ముఖ్య నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారని పి. ప్రసన్నకుమార్ శర్మ తెలిపారు.

ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సేవలను మరింత పారదర్శకంగా, సులభంగా అందించేందుకు స్మార్ట్ రేషన్ కార్డులు ఉపయోగపడతాయని ఆయన అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఆహార భద్రతతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాల ప్రయోజనాలు అందేలా ఈ కార్యక్రమం దోహదపడుతుందని పేర్కొన్నారు.

సంగారెడ్డిలో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి పర్యటనకు ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని, భారీ సంఖ్యలో ప్రజలు కార్యక్రమానికి హాజరై ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు తమ మద్దతు తెలిపారని శర్మ అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారిని కలిసి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలపై అభినందనలు తెలియజేసినట్లు పి. ప్రసన్నకుమార్ శర్మ తెలిపారు. అదే విధంగా వేదికపై ఉన్న రాష్ట్ర మంత్రులు, పీసీసీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులను కలిసి కార్యక్రమం విజయవంతమైన సందర్భంగా అభినందనలు తెలియజేసినట్లు చెప్పారు.

సంగారెడ్డి జిల్లాలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కృషి చేసిన ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు మరియు కార్యక్రమానికి హాజరైన ప్రజలందరికీ పి. ప్రసన్నకుమార్ శర్మ కృతజ్ఞతలు తెలిపారు.

తెలంగాణ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం మరిన్ని ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తుందని ఆయన అన్నారు.





**భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర శాసనసభ ప్రాంగణంలో జాతీయ జెండాను ఎగురవేసిన శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు. పాల్గొన్న శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, కౌన్సిల్ సెక్రటరీ డా. వి నరసింహాచార్యులు, అసెంబ్లీ సెక్రటరీ రేండ్ల తిరుపతి, అధికారులు మరియు సిబ్బంది.ముందుగా రాజ్యాంగ నిర్మాత డా. బి ఆర్ అంబేద్కర్, జాతిపిత మహాత్మాగాంధీ, తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలమాలలు వేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారు, శాసనమండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు, ప్రముఖులు.**

హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 15:





# మంచిర్యాలలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

- **కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హార్కర వేణుగోపాల్ రావు**

**మంచిర్యాల వెలుతురు ఆగస్టు 15:**

మంచిర్యాల జిల్లా కేంద్రంలో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ హార్కర వేణుగోపాల్ రావు గారు పాల్గొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని సంగారెడ్డి జిల్లా నుంచి వర్చువల్‌గా ప్రారంభించిన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు.ఈ కార్యక్రమంలో ఎంపీ శ్రీ గడ్డం వంశీకృష్ణ గారు, ఎమ్మెల్యేలు శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు గారు, శ్రీ గడ్డం వినోద్ గారు, మినిమమ్ వేజ్ బోర్డు చైర్మన్ శ్రీ జనక్ ప్రసాద్ గారు, జిల్లా కలెక్టర్ శ్రీ కుమార్ దీపక్ గారు, డీసీపీ శ్రీ ఎగ్గిడి భాస్కర్ గారు తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం.






# ఖిలా వరంగల్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




- **ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ**

**వరంగల్ వెలుతురు ఆగస్టు 15:**

ఖిలా వరంగల్ ఖుషీ మహల్ ప్రాంగణంలో 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరు కాగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డీసీపీ అంకిత్ కుమార్,డి ఎఫ్ ఓ నిఖిత, ప్రజా ప్రతినిధులు,జిల్లా అధికారులు, ప్రజలు, స్కూల్ పిల్లలు హాజరయ్యారు.తొలుత మంత్రి గారు పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ గేయాలాపన అనంతరం జాతిపిత మహాత్మా గాంధీ, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతం, తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు.అనంతరం పోలీసు పరేడ్‌ను మంత్రి పరిశీలించారు.మంత్రి గారు జిల్లాలో అమలవుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, సాధించిన ప్రగతిపై జిల్లా ప్రగతి నివేదికను మంత్రి గారు సందేశము ప్రజలకు వివరించారు.తదుపరి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను మంత్రి కొండా సురేఖ తిలకించారు.అనంతరం స్వాతంత్ర్య సమర యోధులను పర్యావరణ , అటవీ మరియు దేవాదాయశాఖ మంత్రి వర్యులు, జిల్లా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గార్లు పూల మాలలు, శాలువాల తో సన్మానించారు.

ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల డబుల్ బెడ్ రూంలు అడగగా అడిగిన వెంటనే మంత్రివర్యులు హామీ ఇవ్వడమైనది. అందుకు ప్రాంగణం అంతా కరతాళ ధ్వనులతో మారుమ్రోగాయి..

ఉత్తమ అధికారులు,ఉద్యోగస్తులకు మంత్రి గారి చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందించడమైనది<అనంతరం వివిధ శాఖల చే ఏర్పాటు చేసిన స్టాల్స్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ రెవెన్యూ జి సంధ్యారాణి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్, తదితరులు మంత్రి గారితో పాటు సందర్శించడమైనది.

కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, పోలీసులు, స్వాతంత్ర్య సమరయోధులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# సిద్ధిపేటలో జాతీయ పతాకావిష్కరణ చేసిన మంత్రి పొన్నం

- **అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి పెరేడ్ పర్యవేక్షించిన మంత్రి పొన్నం ప్రభాకర్**
- **ప్రజా పాలన ప్రభుత్వంలో అందిస్తున్న స్వచ్ఛమైన పాలనా జిల్లా సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి పొన్నం ప్రభాకర్ గారి ప్రసంగం**

**సిద్ధిపేట జిల్లా వెలుతురు ఆగస్టు 15:**

80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విచ్చేసిన ప్రజాప్రతినిధులకు, జిల్లా అధికారులకు, అనధికారులకు, విద్యార్థులకు, పాత్రికేయులకు, పుర ప్రముఖులకు, స్వాతంత్ర్య సమరయోధులకు, వారి కుటుంబ సభ్యులకు మరియు జిల్లా ప్రజలందరికీ నా హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

దేశం కోసం ప్రాణాలను అర్పించిన వీరుల త్యాగమే మన స్వేచ్ఛకు పునాది, మహాత్మాగాంధీ, సుభాష్ చంద్రబోస్, సర్దార్ వల్లభాయ్ పటేల్ లాంటి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ ప్రగతికి మన వంతు కృషి చేద్దాం.

ప్రజాపాలన, పారదర్శక పాలనలో స్వేచ్ఛా, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది.

ఈ సందర్భంలో మన జిల్లాలో జరుగుతున్న వివిధ కార్యక్రమాల వివరాలను మీ ముందుంచుతున్నాను.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేసి, వారు సద్వినియోగం చేసుకునేలా గ్రామ స్థాయి వరకు విస్తృత అవగాహన కల్పించడంకొరకు99 రోజుల కార్యాచరణ ప్రణాళికను నిర్వహించడం జరిగింది.

వ్యవసాయ శాఖ జిల్లాలో అత్యధికంగా సాగు అయ్యే పంట వరి. సాధారణంగా జిల్లాలో సుమారు 1,93,500 ఎకరాల్లో వరి సాగు జరుగుతుంది.

కానీ ఎల్-నినో ప్రభావంతో వర్ష భావ పరిస్థితులు ఏర్పడి ప్రాజెక్టులు పూర్తి స్థాయిలో నిండని విషయాన్ని దృష్టిలో ఉంచుకుని, వరి పంటకు బదులుగా తక్కువ నీటి వినియోగం, తక్కువ కాలంలో పూర్తయ్యే ఆరుతడి పంటలను సాగు చేయాలని రైతులకు విజ్ఞప్తి చేస్తున్నాము.

రైతుభరోసా: రైతు భరోసా పథకంలో ప్రతి ఎకరాకు రూ.6000/- చొప్పున 3 లక్షల 25 వేల మంది రైతులకు మొత్తం రూ.1476 కోట్లు జమ చేయడం జరిగింది.

రైతుబీమా: ఇప్పటివరకు జిల్లాలో 3,104 మంది రైతు కుటుంబాలకు మొత్తం రూ. 155 కోట్లు రైతు బీమా చెల్లించాము.

ఎల్ నినో ప్రభావంతో భూగర్భ జలాలు తగ్గుతున్నందున జిల్లా ప్రజలు నీటిని పొదుపుగా వాడాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

## నీటి పారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ

జిల్లాలో మధ్య మానేరు నుండి మల్లన్న సాగర్ జలాశయం వరకు అదనపు టి.ఎం.సి పనులు నాలుగు ప్యాకేజ్లు గా విభజించి రూ 14,402 కోట్ల తో చేపట్టడం జరిగింది. అట్టి పనులు పురోగతిలో ఉన్నాయి.

గౌరవెల్లి జలాశయం 8.230 టి.ఎం.సి.ల సామర్థ్యంతో 1,06,000 ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో నిర్మించబడగా, ప్రధాన కాలువల పనులు 56% పూర్తయ్యాయి. గౌరవెల్లి నుండి గండిపల్లి వరకు 1 టి.ఎం.సి. సామర్థ్యంతో చేపట్టిన ఎత్తిపోతల పనులు పురోగతిలో ఉన్నాయి. ఇటీవల గౌరవెల్లి ప్రాజెక్టుకు గతంలో ఇచ్చిన పర్యావరణ అనుమతులను కొనసాగిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు హర్షించదగినది.

## ఉద్యాన శాఖ

జిల్లాలో ఇప్పటి వరకు 15,820 ఎకరాలలో 4785 మంది రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్నారు.

2026-27 సంవత్సరానికి లక్ష్యం 4,000 ఎకరాలకు గాను ఇప్పటి వరకు 1,550 ఎకరాలలో ఆయిల్ పామ్ మొక్కలు నాటడం జరిగింది.

300 కోట్ల రూపాయలతో నర్మేట లో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభించుకోవడం జరిగింది..

పట్టు పరిశ్రమ శాఖ

రైతులకు అత్యధిక ఆదాయాన్ని సమకూర్చేది పట్టు పరిశ్రమ. పట్టు ఉత్పత్తిలో తెలంగాణ రాష్ట్రంలో సిద్దిపేట జిల్లా ప్రథమ స్థానంలో ఉంది. 2025-26 సంవత్సరంలో 10 మంది పట్టు రైతులకు పట్టు పురుగుల పెంపకపు గదుల నిర్మాణానికి సబ్సిడీ కింద రూ.3 లక్షల 77 వేలు చెల్లించడం జరిగింది.

మత్స్య శాఖ 2025-26 సంవత్సరంలో ఇప్పటివరకు సిద్దిపేట జిల్లాలోని శ్రీ కొమురవెల్లి మల్లన్నసాగర్ రిజర్వాయర్‌లో 696, రంగనాయకసాగర్‌లో 93, కొండపోచమ్మ సాగర్‌లో 186, అన్నపూర్ణసాగర్‌లో 14 చొప్పున మొత్తం 989 చేపల వేట లైసెన్సులు జారీ చేయబడ్డాయి.

పంచాయతీ శాఖ

జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం పై ప్రజలకు అవగాహన కల్పించబడింది.

అలాగే కిరాణా దుకాణాలు, హోటళ్ల యజమానులు ప్లాస్టిక్‌కు బదులుగా స్టీల్ గ్లాసులు, ప్లేట్లు మరియు ఇతర పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను వినియోగించేలా చర్యలు చేపట్టడం జరిగింది.

హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో స్టీల్ బ్యాంకులు పంపిణీ చేయడం జరిగింది. ప్రజలు స్వచ్ఛందంగా ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించారు.

## గ్రామీణాభివృద్ధి సంస్థ

రాష్ట్ర ప్రభుత్వం ఎల్ నినో పరిస్థితుల దృష్ట్యా "జలసిరి" పేరుతో ప్రత్యేక కార్యక్రమం చేపట్టి ఇంటింటికి ఇంకుడు గుంత, పంట పంటకూ పంట కుంట (ఫారం పాండ్), ఊరు ఊరుకి ఊట కుంటల పనులు పెద్ద ఎత్తున చేపట్టుటకు ప్రత్యేక చర్యలు తీసుకుని, గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి, పనులు చేపట్టుటకు ప్రజలకు మరియు రైతులకు అవగాహన కల్పించడం జరిగింది.

ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు వీబీ-జీ రాంజీ ద్వారా 90 పని దినాలకు సంబంధించిన చెల్లింపులు చేయడం జరుగుతుంది.

"చేయూత" పింఛన్ పథకం: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత" పింఛన్ పథకంలో భాగంగా, ఈ రోజు నుండి కొత్తగా 2.50 లక్షల మందికి పింఛన్లు అందించనున్నాము.

ఇందిరా మహిళా శక్తి – ఆర్టీసీ బస్సుల పంపిణీ: జిల్లాలో 23 మండల సమాఖ్యలకు మరియు జిల్లా సమాఖ్య కు 30 లక్షల చొప్పున ప్రతి మండల సమాఖ్య కు ఒక్కో ఆర్టీసీ బస్సు చొప్పున మొత్తం 24 ఆర్టీసీ బస్సుల కొనుగోలుకు గాను మొత్తం 6 కోట్ల 90 లక్షల రూపాయలు మండల సమాఖ్య ఖాతాలలో ప్రభుత్వం ద్వారా జమ చేయడమైనది.

అన్ని మండల సమాఖ్యలకు మరియు జిల్లా సమాఖ్యకు నెలవారి ఆదాయం కింద సుమారు రూ.70,000/- లు TGSRTC ద్వారా జమ చేయబడుచున్నాయి.

వడ్డీ లేని రుణాలు:స్వయం సహాయక సంఘాలకు మరింత ప్రోత్సాహం కోసం వడ్డీ లేని రుణం July, 2026 నుండి రూ.5.00 లక్షల నుండి రూ.10.00 లక్షలకు పెంచడం జరిగింది.

## పౌర సరఫరాల శాఖ

తెలంగాణ ప్రభుత్వ ఆదేశాలతో జిల్లాలో 2025 ఏప్రిల్ నెల నుండి రేషన్ కార్డు దారులకు ప్రతి నెల 6,652 మెట్రిక్ టన్నుల ఉచిత సన్న బియ్యం పంపిణీ జరుగుతుంది.

ఈరోజు నుండి రాష్ట్ర వ్యాప్తంగా స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ నీ ముఖ్యమంత్రి గారు సంగారెడ్డి సభలో ప్రారంభిస్తారు..

రాష్ట్ర వ్యాప్తంగా 2025 జనవరి నుండి ఇప్పటి వరకు లబ్ధిదారులకు 62 లక్షల కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగింది..

జనవరి 2025 నుండి ఇప్పటివరకు 48,838 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయబడ్డాయి.

రబీ 2025-26 సీజన్‌లో జిల్లాలో 5,18,036 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం 1,17,683 మంది రైతుల నుండి కొనుగోలు చేయబడి, రైతులకు రూ.1,228 కోట్ల కనీస మద్దతు ధర చెల్లించబడింది. గత రబీ సీజన్‌తో పోలిస్తే 1,36,619 మెట్రిక్ టన్నుల (38.81%) అధికంగా వరి కొనుగోలు చేయబడింది.

రహదారులు మరియు భవనముల శాఖ

ప్రణాళిక పనులు: జిల్లాలో రూ.670.23 కోట్లతో 158.45 కి.మీ.ల మేర 13 రోడ్ల పనులు, రూ.6.15 కోట్లతో ఒక వంతెన నిర్మాణ పనులు చేపట్టాము.

రూ.8.60 కోట్లతో హుస్నాబాద్ లో రవాణాశాఖ కార్యాలయము మరియు డ్రైవింగ్ ట్రాక్ నిర్మాణ దశలో ఉంది.

పరిశ్రమల శాఖ

జిల్లాలో ఇప్పటివరకు 646 సూక్ష్మ, చిన్న మరియు సేవా రంగ పరిశ్రమలు రూ.290.80 కోట్ల పెట్టుబడితో స్థాపించబడి, 19,688 మందికి ఉపాధి కల్పించాయి.

వైద్య మరియు ఆరోగ్య శాఖ

ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని విస్తరించి, ఆరోగ్యబీమా కవరేజీని రూ.5లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి అదనంగా 163 కొత్త వ్యాధులను చేర్చి మొత్తం1,835 వ్యాధులకు పథకం వర్తించేలా చేసింది.

వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ

బి.సి. అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.38 లక్షల డైట్ చార్జీలు, సెప్టెంబర్ 2026 వరకు రూ.17 లక్షల రూపాయల కాస్మెటిక్ చార్జీలు విడుదల చేయడం జరిగింది.

జిల్లాలోని 1,590 మంది కల్లు గీత వృత్తిదారులకు కాటమయ్య రక్షక కవచాల వినియోగంపై శిక్షణ ఇచ్చి, 1,590 రక్షక కవచాలను పంపిణీ చేశాము.

బిసి మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు పెంచడానికి 100 శాతం సబ్సిడీతో ఇంటింటికి ఇందిరమ్మ కుట్టు మిషన్లు పంపిణీ పథకాన్ని ఇటీవల ప్రారంభించుకోవడం జరిగింది.

షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ

2025-26 సంవత్సరంలో జిల్లాలో 6 బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో 176 మంది విద్యార్థులు ఉన్నారు. డే స్కాలర్ విద్యార్థికి రూ.28,000/- , రెసిడెన్షియల్ విద్యార్థికి రూ.42,000 చొప్పున మొత్తం రూ.1 కోటి 90 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది.

2025-26 సంవత్సరంలో కులాంతర వివాహం చేసుకున్న 155 జంటలు నమోదు కాగా, అందులో 66 జంటలకు ఆర్థిక సహాయం విడుదల చేయడం జరిగింది.

విద్యార్థులకు ఫీజు రీయెంబర్స్మెంట్ బకాయిలు లేకుండా సంవత్సరానికి 2300 కోట్లు ముందే విద్యార్థుల ఖాతాలో జమ చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రకటించారు..

మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ

జిల్లాలోని 1,150 అంగన్వాడీ కేంద్రాలలో ఆరోగ్య లక్ష్మి కార్యక్రమం ద్వారా 5,817 మంది గర్భిణులు మరియు 4,058 మంది బాలింతలకు ప్రతిరోజూ ఒకపూట సంపూర్ణ భోజనం అందించడంతో పాటు చిన్నారులకు ప్రీప్రైమరి విద్య మరియు పౌష్టికాహారం అందించడం జరుగుతుంది.

2025-2026 లో 115 మందికి దివ్యాంగ ఉపకరణాలు పంపిణీ చేయబడ్డాయి. 34 మంది దివ్యాంగులకు పూర్తి సబ్సిడీతో రూ.19 లక్షల రుణాలు మంజూరు చేయబడ్డాయి.

చేనేత మరియు జౌళి శాఖ

ప్రజా ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమం కొరకు ప్రవేశ పెట్టిన "చేనేత అభయహస్తం పథకం" లో భాగంగా అమలు చేస్తున్న నేతన్న పొదుపు పథకం ద్వారా జిల్లాలోని 551 మంది చేనేత కార్మికులు మరియు అనుబంధ కార్మికులు ఇప్పటివరకు రూ. 55.68 లక్షలు తమ వంతుగా RD-1 ఖాతాలలో జమ చేయ గా రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ.26.64 లక్షలను RD-2 ఖాతాలలో జమ చేయడం జరిగింది.

సిద్దిపేట పురపాలక సంఘం

సిద్దిపేటలో రూ.6 కోట్ల 29 లక్షల రూపాయల నిధులతో పట్టణంలోని నర్సాపూర్, ఎర్ర చెరువు వద్ద భూగర్భ మురుగునీటి కాలువల నిర్మాణం, రూ.2 కోట్ల 50 లక్షల నిధులతో జంక్షన్ డెవలప్‌మెంట్, లేక్ రిజువెనేషన్ మరియు పార్కుల అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది.

జల్ హి అమృత్ పథకంలో భాగంగారూ.2 కోట్ల 75 లక్షల నిధులలో నర్సాపూర్ STP వద్ద మరియు చింతల్ చెరువు STP వద్ద సోలార్ సిస్టం ఏర్పాటు చేయనైనది.

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ పురపాలక సంఘం

పట్టణ సుందరీకరణలో భాగంగా రూ.1 కోటి రూపాయలతో అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ జంక్షన్ల అభివృద్ధి పనులు పూర్తయ్యాయి.

15వ ఆర్థిక సంఘం నిధులు 2024-25 కింద గజ్వేల్‌లోని R&R కాలనీలో రూ.143.00 లక్షలతో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (UPHC) నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయి.

హుస్నాబాద్ పురపాలక సంఘం

పట్టణంలోరూ.18 కోట్లతో ఎల్లమ్మ చెరువు కట్టను మినీ ట్యాంక్ బండ్‌గా సుందరీకరించేందుకు పనులు చేపట్టడం జరిగింది.

పట్టణ అభివృద్ధి కోసం మంజూరైన రూ.10.00 కోట్లు నిధులతో సెంట్రల్ మీడియన్ మరియు అవెన్యూ ప్లాంటేషన్, మల్లె చెట్టు చౌరస్తా నుండి ఎల్లమ్మ చెరువు వరకు రోడ్డు విస్తరణతో పాటు సెంట్రల్ డివైడర్ మరియు లైటింగ్ ఏర్పాటు, పల్లె చెరువు సుందరీకరణ, వెల్‌కమ్ ఆర్చ్‌లు మరియు జంక్షన్ల అభివృద్ధి వంటి పనులు చేపట్టడం జరుగుతోంది.

పట్టణాభివృద్ధి గ్రాంటు రూ.4 కోట్ల తో షాపింగ్ కాంప్లెక్స్‌లు, రూ.2 కోట్లతో మినీ స్టేడియం వద్ద పార్క్, రూ.1 కోటి తో డబుల్ బెడ్ రూమ్ కాలనీలో కనీస వసతులు, రూ.4 కోట్ల 70 లక్షలతో స్టార్మ్ వాటర్ డ్రైన్లు, రూ.3కోట్ల 30 లక్షలతో సి.సి. రోడ్లు మరియు సి.సి. డ్రైన్ల నిర్మాణ పనులకు నిధులు మంజూరై టెండర్ల ప్రక్రియ చేపట్టడం జరిగింది.

దుబ్బాక పురపాలక సంఘం

దుబ్బాక పురపాలక సంఘమునకు నగరాభివృద్ధి నిధుల ద్వారా రూ.15 కోట్లు మంజూరు కాగా 2BHK కాలనీ వద్ద వీధి దీపాల ఏర్పాటు, మురుగు కాలువల నిర్మాణం, పాఠశాల అభివృద్ధి, చిల్డ్రన్ పార్క్ అభివృద్ధి వంటి పనులు చేపట్టడం జరుగుతుంది.

చేర్యాల పురపాలక సంఘం

పట్టణంలో వివిధ వార్డుల్లో రూ.10 కోట్ల వ్యయంతో సి.సి. రోడ్ల నిర్మాణ పనులు మరియు రూ.3 కోట్ల వ్యయంతో సి.సి. డ్రైన్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయి.

రూ.1 కోటి 50 లక్షల వ్యయంతో నిర్మించనున్న మున్సిపల్ కమర్షియల్ కాంప్లెక్స్ టెండర్ ప్రక్రియ పూర్తయి, పనులు ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నాయి.

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, మెప్మా

జిల్లాలో మెప్మా ద్వారా జిల్లాలోని 5 మునిసిపాలిటీలలో అర్హత గల మహిళా సంఘాలకు 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.126.84 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాల లక్ష్యం నిర్దేశించగా, ఇప్పటి వరకు రూ.26.95 కోట్ల రుణాలు మంజూరు చేసి అందించడం జరిగింది.

కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం మహిళలకు ప్రత్యేక పథకాలను అమలు చేస్తుంది..

ప్రొహిబిషన్ &ఎక్సైజ్ శాఖ

వనమహోత్సవం కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా 2026 సంవత్సరంలో 17,700 ఈత మరియు ఖజురా మొక్కలు నాటి, గౌడ సంఘాలకు, T.F.T లైసెన్స్ దారులకు మొక్కల రక్షణ, పెంపకం బాధ్యతలను అప్పగించడం జరిగింది.

జిల్లాలో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు విద్యా సంస్థలు, గ్రామాలలో మొత్తం 110 అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్లు మొదటి దశలో నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయగా జిల్లాలో ఇప్పటివరకు 11,839 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, 10,754 ఇండ్లు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఇప్పటివరకు రూ.255.20 కోట్ల నిధులు చెల్లించడం జరిగింది.

ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి రెండవ దశలో 2000 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగింది.

# బుల్కాపూర్... జీవోలో అక్రమ నిర్మాణాలు !!

- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న మున్సిపల్ అధికారులు
- నూతనంగా రెండు క్రికెట్ గ్రౌండ్ల నిర్మాణం.
- ఫిరంగి నాలాను ఆనుకుని నిర్మాణాలు..
- మున్సిపల్ అనుమతులపై అనుమానాలు
- అధికారుల అనుమతులు లేకుండానే పనులు జరిగాయా?
- సమగ్ర విచారణకు స్థానికుల డిమాండ్


ఫిరంగి నాలాను ఆనుకొని నిర్మిస్తున్న క్రికెట్ గ్రౌండ్



**శంకర్‌పల్లి, వెలుతురు ఆగస్టు 15 :**

జీవో 111 పరిధిలోని బుల్కాపూర్ ప్రాంతంలో రెండు క్రికెట్ గ్రౌండ్ల నిర్మాణం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఫిరంగి నాలాను ఆనుకుని ఈ నిర్మాణాలు చేపడుతున్నప్పటికీ, నిర్మాణానికి సంబంధించి శంకర్‌పల్లి మున్సిపాలిటీ నుంచి అవసరమైన అనుమతులు తీసుకున్నారా? లేదా? అనే ప్రశ్నలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి. శంకర్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని బుల్కాపూర్ 111 జీవో పరిధిలో ఉంది. ఇక్కడ నుంచే ఫిరంగి నాలా ప్రారంభం అవుతుండడంతో దాని పరిసర ప్రాంతాలపై గతంలో రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు సర్వే సైతం నిర్వహించారు.

**నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలా?**

ఫిరంగి నాలా పరిసరాల్లో నిర్మాణాలు చేపట్టే సమయంలో సంబంధిత ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అనుమతులు, భూమి వినియోగ నిబంధనలు, నాలా పరిరక్షణకు సంబంధించిన నిబంధనలు పాటించారా అనే అంశంపై స్పష్టత అవసరం. ముఖ్యంగా రెండు భారీ స్థాయి క్రికెట్ గ్రౌండ్ల కోసం భూమిని ఏ విధంగా అభివృద్ధి చేశారు? మట్టి తరలింపు, లెవలింగ్, డ్రైనేజీ, ఫెన్సింగ్ తదితర పనులకు ఎవరి అనుమతులు తీసుకున్నారు? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**మున్సిపల్ అనుమతులు ఉన్నాయా?**

ఈ నిర్మాణాలకు సంబంధించి శంకర్‌పల్లి మున్సిపాలిటీ నుంచి ఎటువంటి అనుమతి తీసుకోలేదని బుల్కాపూర్ వాసులు ఆరోపించారు. అయితే ఈ అం శంపై అధికారికంగా సంబంధిత శాఖలు రికార్డులను పరిశీలించి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉంది. నిర్మాణాలకు అనుమతులు లేకపోతే వాటిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అనుమతులు ఉన్నట్లయితే వాటి వివరాలను ప్రజలకు ఎందుకు వెల్లడించలేదు? అన్న ప్రశ్నలకు మున్సిపల్ అధికారులు సమాధానం చెప్పాల్సి ఉంది.

**నాలా భద్రతపై ఆందోళన**

బుల్కాపూర్ నాలా సహజ నీటి ప్రవాహ వ్యవస్థలో భాగంగా ఉండటంతో, దాని పరిసరాల్లో చేపట్టే భూ అభివృద్ధి , పనులు భవిష్యత్తులో వరదనీటి ప్రవాహంపై ప్రభావం చూపుతాయా అనే అంశాన్ని కూడా పరిశీలించాల్సిన అవసరం ఉంది.

**కలెక్టర్ జోక్యం చేసుకోవాలి**

బుల్కాపూర్‌లో నిర్మిస్తున్న రెండు క్రికెట్ గ్రౌండ్లపై కలెక్టర్ సమగ్ర విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ముఖ్యంగా నిర్మాణానికి మున్సిపల్ అనుమతి, భూమి వినియోగానికి సంబంధించిన అనుమతులు, ఫిరంగి నాలా నుంచి ప్రకారం దూరం పాటించారా, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అనుమతులు ఉన్నాయా, జీవో 111 పరిధిలో వర్తించే నిబంధనలను పాటించారా అనే విషయాలపై అధికారులు ఆరా తీయాలని కోరారు.

# పదో తరగతి విద్యార్థులకు వెంకట్ రెడ్డి ఆర్థిక సహాయం

- 15 మంది విద్యార్థులకు రూ.1.50 లక్షల చేయూత

**శంకర్ పల్లి, వెలుతురు ఆగస్టు 15 :**



పొద్దుటూరు గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గత విద్యా సంవత్సరంలో పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించిన 15 మంది విద్యార్థులకు పై చదువుల కోసం శంకర్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, పొద్దుటూరు గ్రామ మాజీ ఎంపీటీసీ బోలారం వెంకట్ రెడ్డి ఆర్థిక సహాయం అందించారు. ఒక్కో విద్యార్థికి రూ.10 వేల చొప్పున మొత్తం రూ.1.50 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించారు. విద్యార్థులు తమ చదువులను కొనసాగించేందుకు ఈ సహాయం ఉపయోగపడుతుందని వెంకట్ రెడ్డి తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నారు. గ్రామంలోని విద్యార్థులు ఉన్నత చదువులు చదివి మంచి భవిష్యత్తును ఏర్పరుచుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులను చదువుపై ప్రోత్సహించేందుకు వెంకట్ రెడ్డి చేస్తున్న సహాయాన్ని గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండ లక్ష్మీ నర్సింహ, ఉపసర్పంచ్ కవేలి గోవర్ధన్ రెడ్డి, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, పాఠశాల ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# పాపిరెడ్డినగర్‌లో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**కూకట్ పల్లి ఆగస్టు 15 వెలుతురు:**



కూకట్ పల్లి జోన్ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ సర్కిల్ వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ లో శనివారం మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించు కిని బస్తి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని బస్తి అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్వతంత్ర సమరయూదుల త్యాగాలను స్మరించుకుంటు జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం స్థానిక ఆర్.ఆర్.విద్యాభవన్ పాఠశాల విద్యార్థుల తో కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బస్తి ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, కోశాధికారి నర్సింహులు ముదిరాజ్ బస్తి నేతలు అనంత రాములు, ధర్మారావు , హనుమంత్ రెడ్డి , జిబి కన్నారావు , మోహన్ రెడ్డి , సాంబశివుడు, డి రామ్ రెడ్డి , చంద్రశే ఖర్ రెడ్డ, ఏ ప్రభాకర్ , పి శంకర్ రెడ్డి, ద రాపోలు తిరుపతిరెడ్డి, వనం ఆంజనేయులు, చంద్రయ్య , ముత్యం వెంకట్ రెడ్డి , తాటి కిరణ్, బాల్ రెడ్డి, పాండు గౌడ్ , రాము గౌడ్,. వెంకట్ రెడ్డి ,అరుణ , లక్ష్మి, లత , సులోచన పాల్గొన్నారు.

# సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలి: డా. సత్యం శ్రీరంగం

**కూకట్ పల్లి ఆగస్టు 15 వెలుతురు:**

స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ మరింత ఉజ్వలమైన భవిష్యత్తు వైపు దేశం ముందుకు సాగాలని పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పిలుపునిచ్చారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఖైత్లాపూర్, బాలాజీనగర్, కేపీహెచ్‌బీ, పర్వత్‌నగర్, అల్లాపూర్ డివిజన్‌లోని గణేష్‌నగర్, బాలానగర్ డివిజన్‌లోని ఫిరోజ్‌గూడ, బేగంపేట్ తదితర ప్రాంతాల్లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు డా. సత్యం శ్రీరంగం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయా ప్రాంతాల్లో స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఎంతో మంది మహనీయులు చేసిన త్యాగాలు, పోరాటాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవడంతో పాటు దేశ అభివృద్ధిలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రగతికి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలులో పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. రాబోయే కాలంలో తెలంగాణ ప్రజల సర్వతోముఖ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా స్పష్టమైన లక్ష్యాలు, దీర్ఘకాలిక ప్రణాళికలతో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు కలికోట శంకర్, రాజేష్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కృష్ణ రాజ్‌పుత్, సుంకన్న, గణేష్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ శేఖర్ గజానంద్, ఏ-బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, కాంగ్రెస్ నాయకులు రాముగౌడ్, రాకేష్, అశోక్, సుకన్యతో



పాటు కంటెస్టెడ్ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి, బేగంపేట్ రమేష్, శ్రీశైలం, కేశవ్, శంకర్ గౌడ్, ప్రశాంత్, రఫీక్, సతీష్, నరసింహ యాదవ్, భారతమ్మ, జలంధర్, శ్యామ్, అంజిరామ్, వర్మ, సురేందర్‌రెడ్డి, ప్రమోద్, ప్రసాద్ గౌడ్, బండి జనార్ధన్, శేషారావు, టోచర్, జాన్ దేవదానం, పర్వేజ్, భరత్ వంశీ, నర్సింగరావు, జైపాల్, యమున రాధ, మోహిత్, పాల్గొన్నారు.

# దేశభక్తితో మార్మోగిన సప్తగిరి కాలనీ..
## రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

**కూకట్ పల్లి ఆగస్టు 15 వెలుతురు:**

ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలోని సప్తగిరి కాలనీలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఓసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాలాపనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎందరో మహనీయులు, స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలు, సాగించిన పోరాటాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి భారతీయుడు ఎల్లప్పుడూ స్మరించుకోవాలని సూచించారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, యువత దేశభక్తి, క్రమశిక్షణతో ముందుకు సాగుతూ దేశాభివృద్ధిలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా కాలనీ పెద్దలు, మహిళలు, యువకులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ జెండాకు వందనం చేశారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేసుకుని ఒకరికొకరు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటుతూ వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.




# తెలుగు భాషా సంరక్షణ సంఘం రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శిగా నామాల రవీంద్రసూరి

**కూకట్ పల్లి ఆగస్టు 15 వెలుతురు:**

సూర్యాపేట జిల్లా చిల్పకుంట్లకు చెందిన ప్రముఖ కవి, సినీ దర్శకులు నామాల రవీంద్రసూరి తెలంగాణ తెలుగు భాషా సంరక్షణ సంఘం రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కరీంనగర్ లో జరిగిన సంఘ రాష్ట్ర సమావేశంలో సభ్యులు ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రజల్లో చైతన్యం నింపే ఉద్దేశంతో నామాల రవీంద్రసూరి రచించిన 'రణాన్నినాదం నా తెలంగాణ' పుస్తకం విశేష ఆదరణ పొందింది. ఉద్యమానికి అనుగుణమైన సమయంలో వెలువడిన ఈ పుస్తకాన్ని ప్రొఫెసర్ కోదండరామ్ ఆవిష్కరించడం విశేషం. "కరెక్ట్ టైంలో కరెక్ట్ బుక్" అంటూ పలువురి ప్రశంసలు అందుకున్న ఈ రచన రవీంద్రసూరి సాహితీ ప్రస్థానంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించింది. నిత్యం సాహిత్యంతో మమేకమై ఉండే రవీంద్రసూరి 2019లో 'అనాహత' పేరుతో కవితా సంపుటిని వెలువరించారు. ఆయన సాహితీ సేవలకు గుర్తింపుగా జాతీయ, రాష్ట్ర స్థాయిలో పలు సాహితీ, సాంస్కృతిక సంస్థల నుంచి అనేక పురస్కారాలు అందుకున్నారు. సాహిత్యంతో పాటు సినీ రంగంలోనూ తనదైన ముద్ర వేస్తున్న రవీంద్రసూరి తెలుగు సినీ పరిశ్రమలో సంభా షణల రచయితగా ప్రవేశించి దాదాపు పది సినిమా లకు కథ, సంభాషణలు అందించారు. పలు టెలివిజన్ సీరియల్స్‌కు కూడా సంభాషణలు రాశారు. తెలంగాణ భాష, యాస, సంస్కృతిపై ప్రత్యేకమైన అభిమానం కలిగిన ఆయన అదే ఆసక్తితో యూట్యూబ్ వేదికగా వెయ్యికి పైగా షార్ట్ ఫిలిమ్స్‌కు రచనలు అందించారు. అంతేకా కుండా 'చెంబు చిన సత్యం' చిత్రానికి దర్శకత్వం వహించి దర్శకుడిగానూ తన ప్రతిభను చాటుకు న్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన సంఘం అధ్యక్షులు దాస్యం సేనాధిపతి, ప్రధాన కార్యదర్శి కెప్టెన్ డా. బుర్ర మధుసూదన్ రెడ్డిలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.






# వికసిత్ భారత్ లక్ష్య సాధనలో యువత కీలక పాత్ర పోషించాలి: సీహెచ్. హనుమంతరావు

**కూకట్ పల్లి ఆగస్టు 15 వెలుతురు:**

కూకట్‌పల్లి భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ సీనియర్ నాయకులు సీహెచ్. హనుమంతరావు ముఖ్యఅతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాయినేని సూర్యప్రకాష్‌రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాలాపనతో జెండా వందనం నిర్వహించారు. ఈ సందర్భంగా సీహెచ్. యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ విద్య, నైపుణ్యాలను పెంపొందించుకుని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. హనుమంతరావు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్దేశించిన 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని సాధించడంలో రేపటి పౌరులైన నేటి విద్యార్థులు, యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ విద్య, నైపుణ్యాలను పెంపొందించుకుని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని దేశం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హనుమంతరావును రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు హర్షణపల్లి సూర్యారావు శాలువాతో ఘనంగా సన్మానించి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా ఇన్‌చార్జి మాధవరం కాంతారావు, రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయ కులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను

# త్యాగధనుల స్ఫూర్తితో దేశ సేవకు పునరంకితం కావాలి

**కూకట్ పల్లి ఆగస్టు 15 వెలుతురు:**




శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వివేకానంద నగర్ డివిజన్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. డివిజన్ పార్టీ కార్యాలయంతో పాటు మాధవరం నగర్ కాలనీ, శ్రీచక్ర రోస్ కిడ్స్ స్కూల్ సమీపంలో, పలు కాలనీలలో నిర్వహించిన వేడుకల్లో మాజీ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహనీయుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవడం తమ బాధ్యత అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే నేడు దేశ ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నారని పేర్కొన్నారు. దేశ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని రోజాదేవి పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత దేశ నిర్మాణంలో చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని కాలనీల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో సీనియర్ నాయకులు గొట్టుముక్కల పెద్ద భాస్కరరావు, మాచర్ల భద్రయ్య, వేముల ఆంజనేయులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, మహిళలు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ జెండాకు వందనం చేశారు.

# భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికే ఆదర్శం: కుమార్ యాదవ్

**కూకట్ పల్లి, ఆగస్టు 15 వెలుతురు:**

భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికే ఆదర్శమని బీజేపీ యువమోర్చా మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని భూదేవి హిల్స్ కాలనీలో బీజేపీ నాయకులు తిరుపతి గౌడ్, శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన జెండా పండుగ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కుమార్ యాదవ్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో మహనీయులు తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా త్యాగం చేసి దేశభక్తిని చాటారని అన్నారు. బ్రిటిష్ పాలనలో భారతీయులు ఎన్నో కష్టాలు, అణచివేతలు ఎదుర్కొన్నారని, స్వాతంత్ర్యం కోసం అనేక పోరాటాలు నిర్వహించారని గుర్తుచేశారు. ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, బలిదానాల ఫలితంగానే భారతమాతకు బ్రిటిష్ పాలన నుంచి విముక్తి లభించిందన్నారు. ఆ మహనీయుల త్యాగాలను ప్రతి భారతీయుడు స్మరించుకోవడంతో పాటు, దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. భారత స్వాతంత్ర్య సమరంలో చోటుచేసుకున్న త్యాగాలు, పోరాట స్ఫూర్తి ప్రపంచ చరిత్రలో ప్రత్యేకమైనవని, అందుకే భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందని కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, దేశభక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు.



# పొద్దటూర్ గ్రామంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- జాతీయ జెండాను ఆవిష్కరించిన సర్పంచ్ బండ లక్ష్మీ నర్సింహ
- పాలక వర్గ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు విద్యార్థుల సమక్షంలో మిన్నంటిన దేశభక్తి ఉత్సాహం.

**శంకర్ పల్లి, వెలుతురు ఆగస్టు 15 :**



మండల పరిధిలోని పొద్దటూర్ గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం అత్యంత వైభవంగా, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఆవరణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పొద్దటూర్ గ్రామ సర్పంచ్ శ్రీమతి బండ లక్ష్మీ నర్సింహ ముఖ్య అతిథిగా విచ్చేసి, జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం ఆమె జెండా వందనం చేసి, గ్రామ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను ఈ సందర్భంగా ఆమె స్మరించుకున్నారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో హాజరైన విద్యార్థులు జాతీయ గీతాన్ని ఆలపించారు. యువకులు, విద్యార్థుల భారత్ మాతా కీ జై నినాదాలతో గ్రామ పంచాయతీ ప్రాంగణం మార్మో గింది. గ్రామంలోని యువత, స్వచ్ఛంద శ్రేణులు ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొని దేశభక్తిని చాటుకు న్నారు. ఈ వేడుకల్లో గ్రామ ఉప సర్పంచ్ కవేలి గోవర్ధన్ రెడ్డి, గ్రామ పంచాయితీ పాలక వర్గ సభ్యులు, మాజీ ఎంపీటీసీ బోలారం వెంకట్ రెడ్డి , మరియు మాజీ సర్పంచ్ కె. శ్రీనివాస్ ప్రత్యేకంగా పాల్గొన్నారు. వారితో పాటు గ్రామానికి చెందిన ప్రముఖులు ఏనుగు నర్సిం హారెడ్డి గారు, ఇతర గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరై వేడుకలను విజయవంతం చేశారు.

## చౌటుప్పల్ మున్సిపాలిటీలో రేషన్ కార్డులపై ప్రధాని ఫోటో లేకపోవడంపై నిరసన

**చౌటుప్పల్ వెలుతురు ఆగస్టు 15:**

రేషన్ కార్డులపై ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి ఫోటో లేకపోవడాన్ని నిరసిస్తూ చౌటుప్పల్లో బిజెపి నాయకులు కార్యకర్తలు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న ఉచిత రేషన్ సహా పలు సంక్షేమ పథకాలలో కేంద్ర ప్రభుత్వ పాత్రను ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు రేషన్ కార్డులపై ప్రధానమంత్రి ఫోటో లేకపోవడం పట్ల వారు అభ్యంతరం వ్యక్తం చేశారు .తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి పేరుతో విడుదలైన పేపర్ ప్రకటనల పత్రులను నాయకులు కార్యకర్తలు ధ్వంసం చేస్తూ తగులబెట్టారు తమ నిరసనను వ్యక్తం చేశారు కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన వాస్తవాలను ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని వారు డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలను



ప్రజలకు చేరువ చేయడంలో రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలని నాయకులు సూచించారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూడల బిక్షం గౌడ్ పట్టణ అధ్యక్షులు కడారి కల్పనా ఐలయ్య యాదవ్ సీనియర్ నాయకులు రమణ గోని శంకరయ్య ముత్యాల భూపాల్ రెడ్డి కంచర్ల గోవర్ధన్ రెడ్డి బాతరాజు సత్యం ఊడుగు వెంకటేశం గౌడ్ కాసుల వెంకటేశం దిండు భాస్కర్ ఉప్పు ఆంజనేయులు బడుగు కృష్ణ వరగంటి భాను ప్రకాష్ వంగాల రమా కాంత్ ఉష్కాగుల నాగరాజు పర్నె అంజిరెడ్డి చింత కింది సంపత్ బాతరాజు ప్రవీణ్ కానుగు శేఖర్ దండం సత్తిరెడ్డి చెన్నగొని శివప్రసాద్ బత్తిని దాస్ కాసోజు గోపి కడారి శ్రీను కోయిలగూడెం రవిచంద్ర పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభకు దాతల ప్రశంస

- పదో తరగతిలో జిల్లా రెండో ర్యాంకు.. మండలంలో ప్రథమ ర్యాంకు సాధించిన యశశ్రీకి నగదు ప్రోత్సాహకం

**గుండాల ఆగస్టు 15( వెలుతురు):**

80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వెల్మజాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి దాతలు ఘనంగా సన్మానించి నగదు ప్రోత్సాహకాన్ని అందించారు. 2025–26 విద్యా సంవత్సరంలో పదో తరగతి ఫలితాల్లో జిల్లా స్థాయిలో రెండో ర్యాంకు, గుండాల మండలంలో ప్రథమ ర్యాంకు సాధించిన సంగి యశశ్రీ, రవి కుమార్తెను గ్రామ దాతలు అభినందించారు. గ్రామ సర్పంచ్ కురుమిళ్ల కవితా శ్రీనివాస్ రూ.2,000, పడకంటి శ్రీనివాస్ రూ.1,000 నగదు బహుమతిని అందజేశారు. వికలాంగుల హెల్పింగ్ సొసైటీ ఫౌండర్, అధ్యక్షుడు సింగారం రమేష్



రూ.1,000 నగదు ప్రోత్సాహకాన్ని అందించారు. ఆగస్టు 15న నిర్వహించిన క్రీడా పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు సంగి సతీష్ బహుమతులను అందజేశారు. విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ బొడ్డుపల్లి రేణుక, ఉపసర్పంచ్ కచ్చిగళ్ల మహేందర్ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు గ్రామ దాతలు ముందుకు రావడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

## జిల్లా ఉత్తమ అవార్డు గ్రహీతగా నూతనకల్ ఎంపీడీవో

**నూతనకల్ ఆగస్టు 15(వెలుతురు):**

నూతనకల్ మండలంలో మండల అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలలోకి ఎప్పటికప్పుడు తీసుకెళ్తున్న ఎంపీడీవో సునీత,వారి సేవకు గుర్తింపుగా జిల్లా ఉత్తమ ఎంపీడీవో అవార్డుకు ఎంపిక అయ్యారు.80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ చేతుల మీదుగా ఈ అవార్డును శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అందుకున్నారు.ఈ సందర్భంగా మండల ప్రజలు, అధికారులు,సర్పంచ్లు, హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలుపుతున్నారు.



## 21 నెలల చిన్నారిని ఢీకొని మృతి చెందిన స్కూల్ బస్సు

**రామన్నపేట వెలుతురు ఆగస్టు 15:**



తేదీ 15.08.2026 న ఉదయం సుమారు 07:30 గంటలకు రామన్నపేట మండలం తుమ్మల గూడెం గ్రామంలో ఈర్ల పల్లి మురళి తన పెద్ద కుమార్తె ఈర్లపల్లి శ్రేష్ఠజ్ఞ మాన్సిని బస్సు ఎక్కించేందుకు తీసుకరాగా. అదే సమయంలో ఫిర్యాదు దారుని 21 నెలల చిన్న కుమార్తె ఈర్లపల్లి అభిజ్ఞతార బస్సు సమీపానికి వచ్చింది. ఆ సమయంలో బస్సు డ్రైవర్ వాహనాన్ని అజాగ్రత్తగా మరియు నిర్లక్ష్యంగా నడిపి చిన్నారిని ఢీకొట్టాడు. అనంతరం బస్సు చిన్నారిపై నుంచి వెళ్లడంతో ఆమెకు తీవ్ర గాయాలు సంభవించి అక్కడికక్కడే మృతి చెందింది. ఘటనపై ఫిర్యాదు మేరకు రామన్నపేట పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడమైనది.

## 80వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

**రామన్నపేట వెలుతురు ఆగస్టు 15:**



మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి ఆఫీస్ వద్ద అంబేద్కర్ కి అవమానం. అంబేద్కర్ చిత్రపటానికి మాల వేయకుండా ఒక్క గాంధీ ఫోటోకు మాత్రమే మాల వేసి అవమానించడం బాధాకరం అదేవిధంగా గ్రంథాల యం వద్ద చినిగిన జెండా ఎగరవేసి జెండాను అవమానించిన వైనం ఇదే నా మన దేశానికి మీరు ఇస్తున్న గౌరవం ఇదేనా. దీనిపై చర్యలు తీసుకోవాలని తెలు గుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఎండి పజల్ బేగ్ డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**రామన్నపేట వెలుతురు ఆగస్టు 15:**

80 వ స్వాతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా రామన్నపేట కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు వేషధారణలో భాగంగా కోమ్మాయిగూడెం గ్రామానికి చెందిన మోటే హన్సి భారత్ మాత వేషధారణ మరియు మోటే సహస్ర ఝాన్సీ రుద్రమదేవి వేషధారణ తో అలంకరణీంచడం జరిగింది.





## స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

**మోత్కూర్, ఆగష్టు 15,వెలుతురు :**

మోత్కూర్ మండలం బుజిలాపురం గ్రామం ZPHS బుజిలాపురం పాఠశాలలో 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు M.E.O, గెజిటెడ్ హెడ్ మాస్టర్ T. సత్యనారాయణ గారి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. దీనికి ప్రత్యేక అతిథులుగా విచ్చేసిన శ్రీమతి & శ్రీ కస్తూరి పార్వతమ్మ తనయుడు కస్తూరి శివప్రసాద్ గార్లు కీ॥శే॥ కస్తూరి శంభయ్య గారి జ్ఞాపకార్థం కస్తూరి ఫౌండేషన్ తరపున గత సంవత్సరం 2025–2026 బుజిలాపురం పాఠశాలలో 10వ తరగతిలో పాఠశాల ప్రథమ మరియు ద్వితీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులు G. చందన మరియు K. సందీప్ గార్లకి ప్రథమ బహుమతి ప్రైజ్ మనీ గా 10,116/–, ద్వితీయ బహుమతి ప్రైజ్ మనీ గా 5,116/– అదేవిధంగా బుజిలాపురం గ్రామ విశ్రాంత ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం శర్మ గారు ప్రథమ, ద్వితీయ ర్యాంకర్లకు చెరో 1,000/– చొప్పున ప్రైజ్ మనీ అందజేశారు.కార్యక్రమానికి బుజిలాపురం గ్రామ కౌన్సిలర్ మొగుళ్ళ అనురాధ, AAPC



చైర్మన్ CH. విజయలక్ష్మి,మాజీ సర్పంచ్ చేతరాశి అంజయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు A.ఉమేష్ చంద్ర ప్రాథమిక పాఠశాల , ఉన్నత పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## అనాజిపురం చౌరస్తా వద్ద ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ





**మోత్కూర్, ఆగష్టు 15,వెలుతురు :**

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ మోత్కూర్ మండల శాఖ ఆధ్వర్యంలో అనాజిపురం చౌరస్తా వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మోత్కూర్ మండల పార్టీ అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ కడియం రామచంద్రయ్య గారు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించి, దేశభక్తి, జాతీయ సమైక్యత, భారతీయ సంస్కృతి ,దేశ సేవ పట్ల తమ నిబద్ధతను చాటుకున్నారు.భారతీయ జనతా పార్టీ దేశభక్తి, జాతీయత, క్రమశిక్షణ, సేవా భావం మరియు సాంస్కృతిక విలువలను ప్రజల్లో మరింత బలోపేతం చేయాలనే స్ఫూర్తితో ముందుకు సాగుతున్నాయని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చింతల నర్సిరెడ్డి, ఉపాధ్యక్షులు గుంటి సతీష్, నార్సింగ్ మహేష్, ఇట్టబోయిన ఆంజనేయులు, కడమంచి సైదులు, నాయిని ఉపేందర్, చింతల శ్రీకాంత్ రెడ్డి తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్తటూరు గ్రామంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



- ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మేడి రాజు

**రామన్నపేట వెలుతురు ఆగస్టు 15:**

మండలంలోని ఉత్తట్టూరు గ్రామంలో ఎస్సీ కమిటీ హాల్ దగ్గర 80వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఎగుర వేసిన ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు మేడి రాజు అనంతరం పాఠశాలలో జరిగిన సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మేడి నరసింహ, మేడి శ్రీనివాస్ , కోళ్ల పుల్లయ్య గ్రామ పంచాయతీ పాలకవర్గం పంచాయతీ సెక్రెటరీ పుర ప్రముఖులు యూత్ యువకులు ఆశ వర్కర్స్, అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## సంబురంగా జెండా పండుగ

**వెలుతురు నారాయణఖేడ్ ఆగస్టు 15 :**

మెదక్ జిల్లా :- నారాయణఖేడ్ నియోజకవర్గంలోని శంకరంపేట మండలంలోని శ్రీ సాయి చైతన్య హై స్కూల్లో జెండా పండుగను శనివారం సంబరంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా స్కూల్ కరస్పాండెంట్ గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ స్టూడెంట్స్ తమ చిన్న వయసు నుండే దేశభక్తిని పెంచుకోవాలని, దేశం నాకేమిచ్చిందనే దానికంటే దేశానికి నేనేమి ఇచ్చానని విధంగా ప్రతి పౌరుడు ఆలోచించాలన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు స్టూడెంట్స్ దేశభక్తి గీతాలు, ఆహుతులను ఆహుతులను అల్లరించాయి. ఎందరో స్వాతంత్ర సమరయోధుల జీవిత త్యాగఫలమే నేటి స్వేచ్ఛ వాతావరణం అని చెప్పారు. స్వాతంత్ర సమరయోధుల వేషధారణలో స్టూడెంట్స్ చూడముచ్చటగా కనిపించారు. కార్యక్రమంలో స్కూల్ టీచర్లు,స్టూడెంట్స్ పాల్గొన్నారు.



## ఇంద్రపాలనగరం గ్రామంలో 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**రామన్నపేట వెలుతురు ఆగస్టు 15:**



గ్రామం ఇంద్రపాలనగరం 80 వ భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతి ఆవరణలో సర్పంచ్ గర్ధాస్ విక్రమ్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి, పంచాయతీ కార్యదర్శి విసం నరేందర్, వార్డ్ సభ్యులు వరికుప్పల స్వామి , కంబాలపల్లి సత్తయ్య, రాదారపు మహేష్, సింగణబోయిన బాలరాజు, నల్ల ఎల్లేష్ ,వడ్లకొండ లక్ష్మి మల్లేశం, చిన్నలచ్చి శంకరమ్మ, ఎర్వ నాగలక్ష్మి, కప్పల మంగమ్మ, రేపాక పారిజాత, పుట్టల లక్ష్మమ్మ, పంచాయతీ సిబ్బంది అమినొద్దిన్, నర్సింహా, గ్రామపెద్దలు, సీనియర్ నాయకులు, ప్రధానోపాధ్యాయులు శేఖర్, పీడీ మని, విద్యార్థులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ నగదు ప్రోత్సాహక కార్యక్రమం

**నూతనకల్ ఆగస్టు 15(వెలుతురు )**

80 స్వతంత్ర దినోత్సవం సందర్భంగా శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ తన మిషన్ టెన్త్ క్లాస్ లో భాగంగా మండల పరిధిలో గవర్నమెంట్ స్కూల్లో చదివిన విద్యార్థుల్లో టాపర్ అయినా సందనబోయిన వర్షితకి ₹10,000 రూపాయల చెక్కును శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ మేనేజర్ బందెల భరత్ కుమార్ గారు అందజేశారు ఈ కార్యక్రమంలో యూనిట్ మేనేజర్ రాజబోయిన భరత్ కుమార్,డెవలప్మెంట్ ఆఫీసర్



బింగి సుధాకర్,సేల్స్ ఆఫీసర్లు అనంతుల శ్రీనివాస్ కూసు బాలకృష్ణ, మురళి, ఉస్మాన్ మరియు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు

## మోత్కూర్ 108 ఉద్యోగులకు ఉత్తమ ప్రతిభ అవార్డులు

**మోత్కూర్, ఆగష్టు 15,వెలుతురు :**

80 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలలో శాసనసభ మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి చేతుల మీదుగా మోత్కూర్ 108 ఉద్యోగులు మెడికల్ టెక్నీషియన్ తొంట భాస్కర్ , పైలెట్ లాదినేని ఉత్తమ ప్రతిభ అవార్డులు అందుకున్నారు. అంబులెన్స్ సేవలో ఉత్తమ ప్రతిభ బరిచినందుకు అవార్డు అందుకున్నట్లు తెలిపారు.



## చౌటుప్పల్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య వేడుకలు

- భారతీయ జనతా పార్టీ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా జాతీయ పతాకావిష్కరణ
- జెండా ఆవిష్కరించిన బీజేపీ మున్సిపల్ అధ్యక్షురాలుకడారి కల్పన ఐలయ్య యాదవ్

**చౌటుప్పల్ వెలుతురు ఆగస్టు 15:**

80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని చౌటుప్పల్ పట్టణంలోని భారతీయ జనతా పార్టీ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు కడారి కల్పన ఐలయ్య యాదవ్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎందరో త్యాగధనుల పోరాటాలు, ప్రాణత్యాగాల ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందని, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహానుభావులను ప్రతి ఒక్కరూ స్మరిం చుకోవాలని ఆకాంక్షించారు. దేశభక్తిని పెం





పొందించుకుంటూ దేశాభివృద్ధికి ఐకమత్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూడల బిక్షం గౌడ్, జిల్లా నాయకులు రమణ గోని శంకరయ్య, సీనియర్ నాయకులు ముత్యాల భూపాల్ రెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, కాసుల వెంకటేశం, ఉడుగు వెంకటేశం గౌడ్, వనం ధనంజయ, వంగాల రమాకాంత్, గుండెబోయిన వేణు, పర్నె అంజిరెడ్డి, బాతరాజు సంజీవ, వరగంటి భానుప్రకాష్, పిల్ల శంకరయ్య, బడుగు కృష్ణ, ఊదరి లింగస్వామి, బూత్ అధ్యక్షులు బాతరాజు ప్రవీణ్, దండం సత్తిరెడ్డి, చింతకింది సంపత్, పోలపల్లి భాస్కర్, కడారి శ్రీను, కోయిల గూడెం రవిచంద్ర, భారత రాజు శివ శంకర్ తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గుండాలలో ఘనంగా స్వాతంత్ర్య సంబరాలు

**గుండాల, ఆగస్టు 15 (వెలుతురు):**

భారత స్వాతంత్ర్య 80వ దినోత్సవ వేడుకలు గుండాల మండలంలో శనివారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, రాజకీయ పార్టీల కార్యాలయాలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఆవిష్కరించి దేశభక్తిని చాటుకున్నారు. మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఎమ్మార్వో హరికృష్ణ, ప్రెస్‌క్లబ్ వద్ద అధ్యక్షులు సిరిపురం దశరథ, ఛత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ వద్ద అధ్యక్షులు రొయ్యల ఉపేందర్, ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు గంధం చంద్రకళ, కస్తూర్బా బాలికల పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్సై వి. సైదులు, విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఏఈ అంబాల నర్సింహ్మ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మండలంలోని వివిధ గ్రామపంచాయతీల వద్ద గ్రామ సర్పంచులు జాతీయ జెండాలను ఎగురవేశారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద ఎం.డి. ఖలీల్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండల పార్టీ అధ్యక్షులు ఇమ్మడి దశరథ, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొడపర్తి భాస్కర్, బీజేపీ కార్యాలయం వద్ద అధ్యక్షులు పింగళి విజయ్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి స్వాతంత్ర్య సమర యోధులు, మహనీయులకు ఘనంగా నివాళులు అర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం మహనీ యులు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పలువురు పిలుపునిచ్చారు. మండలంలోని పలు ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో వివిధ పార్టీల నాయకులు, ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్ ద్యాప కృష్ణ రెడ్డి ,ఏలూరి రామ్ రెడ్డి, సర్పంచ్ దేవనబోయిన ఐలయ్య,ఉప సర్పంచ్ ఆవుల సాయి ప్రసాద్, పొడిచేటి వెంకన్న , దేవరాయ రమేష్, మందాడి రామకృష్ణారెడ్డి, గిరికత్తుల శీను, నాగెల్లి రమేష్,పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.



## ప్రతిభకు గుర్తింపు, ఉత్తమ తహసిల్దార్ అవార్డు గ్రహీత పి శ్రీనివాసరావు

**నూతనకల్ ఆగస్టు15 (వెలుతురు):**



నూతనకల్, మద్దిరాల మండలాలలో నిజాం నిరంకుశ పాలనలో జమీందారీ జాగిర్దారి పెత్తందారుల ఆధీనంలో ఉన్న సీలింగ్ భూములకు రక్షణ కల్పించి కబ్జాలో ఉన్న రైతులకు భూముల పట్టాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది.ఈ సీలింగు భూములను జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద రీ సర్వే ప్రక్రియ ద్వారా సర్వే చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించగా జిల్లా కలెక్టర్ గారి పూర్తి సహకారంతో 15 గ్రామాలలో రీ సర్వే భూముల ప్రక్రియను వేగవంతంగా విజయవంతంగా పూర్తి చేసినందుకు గాను నూతనకల్ తహసిల్దార్ పి శ్రీనివాసరావు కు దక్కిన గౌరవం,80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా శనివారం సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఉత్తమ తహసిల్దార్ అవార్డును కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ చేతుల మీదుగా అందుకున్నారు.వారి సేవా,ప్రతిభకు తగిన గుర్తింపు దక్కిన దని మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని అందరూ అధికారులను సమన్వయం చేసుకుంటూ మండలానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిన ఆయనకు మండల ప్రజలు అధికారులు అభినందనలు తెలిపారు.

# తొలిసారి మేయర్ హోదాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కొలగాని శ్రీనివాస్

- మేయర్ క్యాంపు కార్యాలయం, నగరపాలక సంస్థలో జాతీయ పతాకావిష్కరణ
- పరేడ్ గ్రౌండ్ అధికారిక వేడుకల్లో పాల్గొన్న నగర ప్రథమ పౌరుడు
- వికసిత భారత్ @2047 లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి – మేయర్

**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 15:**

కరీంనగర్ నగర మేయర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా నగర ప్రథమ పౌరుడి హోదాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మేయర్ కొలగాని శ్రీనివాస్ పాల్గొన్నారు. శనివారం ఉదయం మేయర్ క్యాంపు కార్యాలయం మరియు కరీంనగర్ నగరపాలక సంస్థ (MCK) ప్రధాన కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఆయన, అనంతరం పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన అధికారిక స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.ఉదయం 7 గంటలకు మేయర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్క రించిన మేయర్ కొలగాని శ్రీనివాస్, జాతీయ గీతాలాపన అనంతరం స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకొని వారి త్యాగాలకు ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఉదయం 8:30 గంటలకు కరీంనగర్ నగ రపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో నగర ప్రథమ పౌరుడిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, సిబ్బందితో కలిసి స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ, "కరీంనగర్ నగర మేయర్‌గా తొలిసారిగా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరిం చడం నాకు ఎంతో గర్వకారణం. స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను అర్పించిన మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కరీంనగర్ నగర సమగ్ర అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తాం" అని తెలిపారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని ఆయన పేర్కొన్నారు. స్వాతంత్ర్యం సాధించి 100 సంవత్స రాలు పూర్తయ్యే 2047 నాటికి భారత దేశాన్ని 'వికసిత భార త్'గా తీర్చి దిద్దాలన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సంకల్పంలో ప్రతి భారతీయుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు."వి కసిత భారత్ @2047 లక్ష్యం కేవలం ప్రభు త్వాల లక్ష్యం మాత్రమే కాదు; ప్రతి పౌరుడి సంకల్పం కావాలి.



దేశ అభివృద్ధిలో నగరాలు కీలక పాత్ర పోషిస్తాయి. పరిశుభ్రత, మౌలిక వసతులు, ఆధునిక పట్టణాభివృద్ధి, ప్రజా సంక్షేమ రంగాల్లో కరీంనగర్‌ను ఆదర్శ నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాం" అని మేయర్ స్పష్టం చేశారు.దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, యువత దేశభక్తి, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత, సేవాభావంతో ముందు కు సాగాలని సూచించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తుంచుకుంటూ దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కోరారు.అనంతరం ఉదయం 9:30 గంటలకు కరీంనగర్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన అధికారిక స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మేయర్ కొలగాని శ్రీనివాస్ పాల్గొన్నారు. జాతీయ పతాకానికి గౌరవ వందనం చేసి, జిల్లా అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు, ప్రజలతో కలిసి వేడుకల్లో భాగస్వాములయ్యారు.మేయర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా స్వాతంత్ర్య దినోత్సవాన్ని నగర ప్రథమ పౌరుడి హోదాలో జరుపుకోవడం తనకు ప్రత్యేకమైన, చిరస్మరణీయమైన సంద ర్భంగా భావిస్తున్నట్లు మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ గారు, డిప్యూటీ మేయర్ వై సునీల్ రావు గారు, కార్పొరేటర్లు, కో ఆప్షన్ మెంబర్లు, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు

# వనమహోత్సవంలో మేయర్ కొలగాని శ్రీనివాస్ మొక్కలు నాటకం

**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 15:**

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 7వ డివిజన్ హౌసింగ్ బోర్డ్ కాలనీలోని మినీ ఇండోర్ స్టేడియం గ్రౌండ్‌లో నిర్వహించిన వన మహోత్సవ బ్లాక్ ప్లాంటేషన్ కార్యక్రమంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి పౌరుడు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. నగరాన్ని మరింత పచ్చదనంతో తీర్చిదిద్దే లక్ష్యంతో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో వృక్షారోపణ కార్యక్రమాలు చేపడుతు న్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 200 మొక్కలు నాటడం జరిగిందని నాటిన ప్రతి మొక్కను పరిరక్షించినప్పుడే వనమ హోత్సవం లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ సమతు ల్యతను కాపాడడంతో పాటు నగర ప్రజల్లో పచ్చదనం పట్ల అవగాహన పెంపొందించేందు కు ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం కొన సాగిస్తామని మేయర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ సువార్త



గారు, స్థానిక కార్పొరేటర్ ఆకుల నందిని ఉద య్ గారు, నగరపాలక సంస్థ అధికారులు, ప్రజాప్రతినిధులు, యువత, కాలనీ వాసులు , స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎం సభను అడ్డుకుంటారనే నెపంతో బీజేపీ నేతల అరెస్టులు

- హౌస్ అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలింపు...
- ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నారంటూ బీజేపీ నేతల ఆగ్రహం...

**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 15:**

సంగారెడ్డి జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో జహీరాబాద్‌కు చెందిన బీజేపీ, బీజేవైఎం నాయకులను పోలీసులు ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేసి జహీరాబాద్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సీఎం సభను అడ్డుకునే అవకాశం ఉందనే కారణంతో ముందస్తు అరెస్టులు చేయడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని బీజేపీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా,



నిరసన తెలిపే హక్కును అడ్డుకోవడం సరైన పద్ధతి కాదని వారు అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ముందస్తు అరెస్టులు, హౌస్ అరెస్టులతో ప్రజల గొంతును నొక్కలేరని బీజేపీ నాయకులు స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై భారతీయ జనతా పార్టీ ప్రజల తరఫున నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూల సంతోష్, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ గుప్తా, సుదీర్ బండారి, బొగ్గుల సంతోష్, అప్పం శ్రవణ్, నరేష్ పాటిల్, సోమ అనిల్, శ్రీకాంత్, సురేష్ పూరి, చందు రుషబ్ పాల్గొన్నారు.

# జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహణ

**వెలుతురు నారాయణఖేడ్ ఆగస్టు 15 :**

సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ పట్టణంలో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ రీజన్–17, నారాయణఖేడ్ ఆధ్వర్యంలో నేషనల్ కోఆర్డినేటర్–సర్వీస్ సంతోష్ కుమార్ రీజినల్ ప్రెసిడెంట్ జ్యోతిర్లింగం, సెక్రటరీ శ్వేత గారి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పుర స్కరించుకొని జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ సురేష్ కుమార్ షెట్కార్,శాసనసభ్యులు డా. పట్లోళ్ల సంజీవరెడ్డి, నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నగేష్ షెట్కార్ హాజరై జాతీయ పతాకానికి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది మహనీయులు చేసిన త్యాగాలను స్మరించుకోవాలని, యువత దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సమాజ సేవ, విద్య, ఆరోగ్యం,



యువత మరియు మహిళా సాధికారత వంటి కార్యక్రమాల ద్వారా సమాజానికి సేవ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. కార్యక్రమంలో నారా యణఖేడ్ పట్టణ నాయకులు, కార్యకర్తలు, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సభ్యులు, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ రీజినల్ ఫాస్ట్ సెక్రటరీ భాస్కర్,లీడర్షిప్ డైరెక్టర్ సుశాంత్ తదితరులు పాల్గొన్నారు. అందరి సమిష్టి సహకారంతో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. కార్యక్రమం అనంతరం దేశభక్తి, సేవాభావం మరియు సమాజ అభివృద్ధికి కృషి చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# విజేత హైస్కూల్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**వెలుతురు నారాయణఖేడ్, ఆగస్టు 15:**

సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ పట్టణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నారాయ ణఖేడ్ పట్టణంలోని విజేత హైస్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ ఎం. శ్రీనివాస్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడు తూ..దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు క్రమశిక్షణ, దేశభక్తి, నైతిక విలువలతో ముందుకు సాగాలని సూచించారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని వాటి సాధనకు కృషి చేయాలని అన్నారు. అనంతరం విద్యార్థులు దేశభక్తిని చాటేలా దేశభక్తి గీతాలు ఆలపించడంతో పాటు వివిధ






సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ముందస్తు అరెస్ట్‌లతో ప్రజా గొంతు నొక్కలేరు

- జ్యోతి పండాల్, టీఆర్పీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 15:**

సంగారెడ్డిలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్యోతి పండాల్‌ను పోలీసులు ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేసి, అనంతరం జహీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ.. ప్రజా



సమస్యలపై ప్రశ్నించకుండా, నిరసన వ్యక్తం చేయకుండా నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ముందస్తు అరెస్టులు, హౌస్ అరెస్టులతో ప్రజల గొంతును అణచలేరని, ప్రజా సమస్యలపై టీఆర్పీ నిరంతరం ప్రశ్నిస్తూనే ఉంటుందని జ్యోతి పండాల్ స్పష్టం చేశారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- జాతీయ జెండా ఆవిష్కరించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం

**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 15:**

కరీంనగర్ బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం రోజు పంద్రాగస్టు స్వాతంత్ర్య వేడుకలను కరీంనగర్ పార్లమెంట్ కార్యాల యం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ వేడుక ల్లో భాగంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, నాయకు లు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని దేశభక్తి గీతాలు, 'భారత్ మాతా కీ జై' నినాదాలు చేశారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం మాట్లాడుతూ.. ప్రజలందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ అభ్యున్నతి కోసం, భవిష్యత్తు తరాల ఉజ్వల భవిష్యత్తు కోసం ఐక్యంగా ఉండి ముందుకు కొనసాగాలని తెలిపారు. . 'వికసిత్ భారత్' లక్ష్యంగా దేశం ముందుకెళ్తోందని, ఈ ప్రయా ణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు, మాజీ డిప్యూటీ మేయర్ జి. రమేష్, మాజీ ఎమ్మెల్యే శోభక్క, మాజీ అధ్యక్షుడు బాస సత్యనారాయణ రావు , 50వ డివిజన్ కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్ రావు, మీడియా సెల్ కన్వీనర్ లోకేశ్, ఉప్పర పల్లి శ్రీనివాస్ , కార్పొరేటర్లు, బిజెపి రాష్ట్ర ,జిల్లా నాయకులు కార్యకర్తలు ,వివిధ మోర్చా బాధ్యులు, నగర జోన్ అధ్యక్షులు పాల్గొన్నారు.



**39వ డివిజన్లో జాతీయ జెండా ఎగర వేసిన కార్పొరేటర్ మాసం గణేష్**

39వ డివిజన్ గాంధీ చౌరస్తాలో జెండా ఆవి ష్కరించిన కార్పొరేటర్ మాసం గణేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. డివిజన్‌లో మొట్టమొ దటిసారిగా జెండా ఎగరవేయడం తనకు జీవితంలో మరపురాని అనుభూతినిచ్చిందని కార్పొరేటర్ మాసం గణేష్ తెలిపారు. దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాల ను స్మరించుకుంటూ, దేశ ఐక్యత మరియు సమగ్రత కోసం అందరూ ఐకమత్యంగా కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ వేడుకల్లో స్థానిక ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

**అశోక్ నగర్ లో స్వాతంత్ర వేడుకలు , బిఎల్ వో లకు సన్మానం..**

కరీంనగర్ పట్టణం అశోక్ నగర్ ప్రాంతంలో స్థానిక కార్పొరేటర్ గొట్టె ముక్కుల ఉమారాణి వెంకటరమణ ఆధ్వర్యంలో పంద్రాగస్టు వేడుకలు ఘనంగా జరిగాయి.ఇటీవల ఎస్ఐఆర్ విధులను అత్యంత సక్రమంగా నిర్వహించి, ఆ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసిన బూత్ లెవెల్ ఆఫీసర్లను ఈ వేదికపై ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డివిజన్





ప్రజలు మహిళలు పెద్దఎత్తున హాజరయ్యారు.

**బిజెపి నేత తోట సాగర్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు**

కరీంనగర్ పట్టణం 7 వ డివిజన్ హౌసింగ్ బోర్డు కాలనీ లో కాంటెస్టెడ్ కార్పొరేటర్ , స్థానిక బిజెపి నేత తోట సాగర్ కార్యాలయంలో 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు.అనంతరం హౌసింగ్ బోర్డు కాలనీ ఇండోర్ స్టేడియంలో చేపట్టిన వన మహోత్సవం ప్రోగ్రామ్స్ సందర్భంగా నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ మున్సిపల్ అడిషనల్ కమీషనర్ తో బీజేపీ నాయకులు తోట సాగర్ , కాలనీ పెద్దలు, బీజేపీ నాయకులు కలిసి మొక్కలు నాటారు.

# నేదునూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఘనంగా 80వ స్వాతంత్ర్య వేడుకలు

- విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేత!

**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 15:**

తిమ్మాపూర్ మండలం నేదునూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో (జడ్పీహెచ్ఎస్) 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన వేడుకల్లో పలు సేవా కార్యక్రమాలు, విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతుల అంద జేత ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రతిభావం తులైన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. గత సంవత్సరం 10వ తరగతి చదివి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు లక్ష్మీదే విపల్లె గ్రామ సర్పంచ్ నీలం చంద్రారెడ్డి తన తల్లి, స్వర్గీయ నీలం అన్నవ్వ జ్ఞాపకార్థం గతంలో ఇచ్చిన మాట ప్రకారం నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ప్రథమ బహుమతి: కన్నోజు అఖిల (రూ. 5,000), ద్వితీయ బహుమతి: మంద పూజిత (రూ. 3,000),తృతీయ బహుమతి: నోముల హాసిని (రూ. 2,000) విద్యార్థులుఈ నగదు బహుమతులు అందుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందిస్తూ.. పాఠశాల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పాఠశాల అవసరాల కోసం 'బడిగంట' (ఎలక్ట్రికల్ బెల్) కావాలని ప్రధానోపాధ్యాయులు కోరగానే స్పందించిన గొల్లపల్లి గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి, విశ్రాంత ఎయిర్‌లైన్స్ ఉద్యోగి మేడిపల్లి జనార్ధన్ రెడ్డి తరపున బూట్ల శ్రీనివాస్ ఆ పరికరాన్ని పాఠశాలకు అందజేశారు. సకాలం లో సహాయం అందించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణరావు వారికి ప్రత్యే క కృతజ్ఞతలు తెలిపారు.ఈ వేడుకల్లో నేదు




నూరు గ్రామ సర్పంచ్ కనకం లక్ష్మీ కొమురయ్య, నేదునూరు గ్రామ ఉపసర్పంచ్ పొందుర్తి రాజవ్వ, లక్ష్మీదేవిపల్లె గ్రామ ఉపసర్పంచ్ నీలం జగపతి రెడ్డి, వార్డు సభ్యులు, పాఠశాల చైర్మన్ మంగ, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్, ఆయమ్మ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. అలాగే గొల్లపల్లి, లక్ష్మీదే విపల్లె, నేదునూర్ గ్రామాలకు చెందిన ప్రజలు, యువకులు పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు.

# జహీరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

- జాతీయ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే మాణిక్‌రావు...

**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 15:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు జాతీయ జెండాను ఆవిష్కరించి జెండాకు వందనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. స్వాతంత్ర్య సమ రయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించు కోవాలని పిలుపునిచ్చారు. వారి ఆశయాలకు అనుగుణంగా దేశాభి వృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, సమాజంలో ఐక్యత, సోదరభావం, దేశభక్తి మరింత పెంపొందించుకోవాలని సూచించారు.



జహీరాబాద్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ గుండప్ప, మాజీ ఆత్మ చైర్మన్ విజయ్‌కుమార్, అల్లాడి నర్సింలు, మాజీ మున్సిపల్ చైర్మన్లు తంజిం, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు తట్టు నారాయణ, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షుడు సంజీవ్‌రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షుడు యాకూబ్, మాజీ డీఆర్‌యూసీసీ సభ్యుడు షేక్ ఫరీద్, కౌన్సిలర్ అబ్దుల్లా, విజయరాజు, దీపక్, మహిపాల్ యాదవ్, విష్ణు, జాకీర్, జాహెద్ తదితర ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉప్పర్‌పల్లి బీజేపీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- 79 ఏళ్లు పూర్తి చేసుకుని 80వ వసంతంలోకి అడుగుపెడుతున్న వేళ
- ముచ్చన్నెల జెండా 140 కోట్ల భారతీయుల ఆత్మవిశ్వాసానికి ప్రతీక: బొక్క బాల్ రెడ్డి
- ప్రధాని మోదీ పిలుపు మేరకు 'వికసిత్ భారత్ 2047' లక్ష్య సాధనలో యువత భాగస్వాములు కావాలి






**రాజేంద్రనగర్ ఆగస్టు 15 వెలుతురు :** రాజేంద్రనగర్ నియోజకవర్గం, హైదర్‌గూడ డివిజన్ పరిధిలోని ఉప్పర్‌పల్లి బిజెపి పార్టీ కార్యాలయంలో ,డివిజన్‌లోని వివిధ బస్తీలలో శ్రీ బొక్క బాల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, ముచ్చన్నెల జెండాకు ఘనంగా వందనం సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీ బొక్క బాల్ రెడ్డి గారు మాట్లాడుతూ:భారతదేశం స్వాతంత్ర్యం సాధించి 79 సంవత్సరాలు పూర్తి చేసుకుని, నేటితో 80వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభసమయం ఇది. మన ముచ్చన్నెల జెండా 140 కోట్ల భారతీయుల ఆత్మవిశ్వాసానికి ప్రతీక. మన పూర్వీకులు, త్యాగధనులు మనకు అందించిన అమూల్యమైన గర్వ పతాకం ఇది. ఈరోజు ఆగస్టు 15న మన జాతీయ జెండాను గర్వంగా ఎగురవేసుకోవడం ప్రతీ ఒక్క భారతీయుడికి ఎంతో గర్వకారణం. ఈ సందర్భంగా న్యూఢిల్లీ ఎర్రకోటపై నుంచి గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు ఇచ్చిన పిలుపు మేరకు దేశ ప్రజలందరూ కలిసికట్టుగా నిలవాలి. ముఖ్యంగా యువత చెడు ఆలోచనలకు, అనవసర విషయాలకు దూరంగా ఉంటూ బాగా చదువుకోవాలి. కష్టపడి పైకి వచ్చి తల్లిదండ్రులకు, మన భారత దేశానికి మంచి పేరు తీసుకురావాలి. 2047 నాటికి మన దేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిపే 'వికసిత్ భారత్' లక్ష్య సాధనలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలి." అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

**కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు:**
సులేగా విట్టల్, కీర్తి శీను, పుస్తకాల నర్సింగ్, గోనె శ్రీకాంత్ రెడ్డి, ఉప్పులపాటి పవన్, పలుగు చెరువు నరేందర్, వనపర్తి భూపాల్, నర్సింగరావు, మోహన్ రెడ్డి, అశోక్ రెడ్డి, బుర్రాల ప్రవీణ్, కేశంపల్లి పెంటారెడ్డి, బొక్క పురుషోత్తం రెడ్డి, మేకల శ్రీధర్ రెడ్డి, రాజా మహేష్, పెద్ద బొక్క బాల్ రెడ్డి, రాజా రమేష్, లింగాల రాజేష్, మధ్యపగ తరుణ్, ఎర్రోళ్ల మనోజ్, లింగాల రాకేష్, సద్దుల మనోజ్, సన్న మనోజ్, రమేష్, సామ రాకేష్ రెడ్డి, బుర్రి రాజశేఖర్ తదితరులతో పాటు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర కాలనీ లో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

- జెండా ఆవిష్కరించిన కాలనీ అధ్యక్షులు చిందం నరసయ్య..

**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 15:** కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూరు శ్రీ వెంకటేశ్వర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు, శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయ ధర్మకర్తల సేవా సమితి అధ్యక్షులు చిందం నరసయ్య జాతీయ జెండాను ఆవిష్కరించి, త్రివర్ణ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం 80 ఏళ్ల స్వాతంత్ర ప్రస్థానాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుని వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన స్వాతంత్ర్య సమరయోధులు, మహనీయుల త్యాగాలను మరువలేమన్నారు. దేశ



ప్రగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, యువత దేశభక్తిని పెంపొందించుకోవాలని ఈ వేదికగా ఆయన పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో కాలనీ అసోసియేషన్ బాధ్యులు సల్ల రాజయ్య, సిరిపురం శ్రీనివాస్, సుధాకర్ రెడ్డి, రాజిరెడ్డి, ఐతం మహేష్, ముత్యాల శంకర్ శర్మ , నరాల ప్రవీణ్, మృత్యుంజయం , చిందం మనోహర్ , శోభ, బొంతల కళ్యాణ్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## తపోవన్ ద స్కూల్ బహదూర్ పల్లి లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు








**బహదూర్ పల్లి వెలుతురు ఆగస్టు 15:** తపోవన ద స్కూల్ బహదూర్ పల్లి యాజమాన్యం ఎం. సతీష్ కుమార్, ఆధ్వర్యంలో వాయుపుత్ర కాలనీ బహదూర్ పల్లి లో ఘనంగా స్వాతంత్రదినొచ్చావ సంబరాలు జరిగాయి ఈ కార్యక్రమంలో వాయుపుత్ర కాలనీ అధ్యక్షులు తులసి రామ్ ,ఎలుగారి శ్రీను సగ్గిది శ్రీనివాస్ రావు మరియు స్కూల్ కి సంబంధించిన సిబ్బంది,టీచర్లు నందిని, సబిత, సౌమ్య ,భవాని, మాధవి, మల్లిక, దీపిక ,మేఘన మరియు కాలనీ వాసులు యాజమాన్యానికి సంబంధించిన మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## లండన్ కిడ్స్ తులసి నగర్ స్కూల్లో ఘనంగా స్వాతంత్ర వేడుకలు

**తులసి నగర్ వెలుతురు ఆగస్టు 15:** లండన్ కిడ్స్ తులసి నగర్ స్కూల్ యాజమాన్యం ఎం. సతీష్ కుమార్, ఆధ్వర్యంలో ఆల్విన్ కాలనీ ఫేస్ 2, తులసి నగర్ 2 లండన్ కిడ్స్ స్కూల్లో ఘనంగా స్వత్రంతదినొచ్చావా సంబరాలు జరిగాయి ఈ కార్యక్రమంలో స్కూల్ కి సంబంధించిన సిబ్బంది మరియు టీచర్లు లక్ష్మిప్రసన్న, ఝాన్సీ రాణి, నందిని,సంతోషిని,



సుధారాణి , రాజేశ్వరి , మరియు యాజమాన్యానికి సంబంధించిన మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.






**బషీర్ బాగ్ వెలుతురు 15 ఆగస్టు :** హైద్రాబాద్ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ కార్యాలయం లో 80వ స్వాతంత్ర్య దినోత్సవం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కమిషన్ చైర్మన్ మరియు సభ్యులు సిబ్బంది తో కలిసి ఆవిష్కరిం



**బషీర్ బాగ్ వెలుతురు 15 ఆగస్టు : తెలంగాణ నాన్ గెజిటెడ్ కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం శ్రీరామ్ సిటీ అధ్యక్షతన జాతీయ జెండాను ఎగురవేసి , జాతీయ గీతాన్ని ఆలపించిన టిఎన్జీవోస్ అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు పాల్గొన్నారు.**

## స్వాతంత్ర పోరాట స్ఫూర్తిని కొనసాగించాలి

**బషీర్ బాగ్ వెలుతురు 15 ఆగస్టు :** బ్రిటిష్ పాలకుల ఆధిపత్యం నుండి భారత దేశ పౌరులకి స్వేచ్ఛ కోసం సాగిన స్వాతంత్ర పోరాట స్ఫూర్తితో దేశంలో ప్రజాస్వామ్యం పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు పోరాటం చేయాలనీ భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారీ అన్నారు.80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా సిపిఐ అబ్దుల్లాపూర్ మెట్ మండల సమితి ఆధ్వర్యంలో మండల కార్యదర్శి అజ్మీరా హరిసింగ్ నాయక్ అధ్యక్షతన జరిగిన స్వాతంత్ర దినోత్సవనికి రవీంద్ర చారీ మరియు యాదిరెడ్డి గార్లు ముఖ్య అతిధులుగా హాజరై ప్రశాంగించారు.భారత రాజ్యాంగం ప్రకారం నడుచుకోవాల్సిన ప్రభుత్వాలు రాజ్యాంగాన్ని ఖుని చేస్తూ సొంత ఎజెండాని అమలు చేసుకుంటున్నాయని అన్నారు. స్వాతంత్ర పోరాట అమరుల ఆశయాలను సాకారం కాలేదని వారి ఆశయ సాధన కొరకు పోరాడాలని పిలుపునిచ్చారు.



## ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**మంచాల వెలుతురు ఆగస్టు15:** మంచాల మండలం: ఆరుట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పీహెచ్ సీ లో రావెప్ విద్యార్థుల ఆధ్వ ర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈసందర్భంగా జాతీ య జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు ఈకార్యక్రమంలో ఆరుట్ల గ్రామ స ర్పంచ్ గ్రామ కార్యదర్శి ఉపసర్పంచ్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి చెందిన వైద్యాధికారులు నర్సు లు ఆశాకార్యకర్తలు , ఇతర సిబ్బంది పాల్గొన్నారు రావెప్ విద్యార్థులు ఉత్సాహంగా కా ర్యక్రమంలో పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు అనంతరం విద్యార్థులు గ్రామపెద్దలు ఆరోగ్య సిబ్బంది కలిసి స్వాతం త్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు కార్యక్రమం దేశభక్తి ఐక్యత మరియు సామా జిక బాధ్యత సందేశంతో విజయవంతంగా ముగిసింది కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల సిబ్బం ది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## హిమాయత్ నగర్ డివిజన్‌లో ఘనంగా 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు..

- జాతీయ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే దానం నాగేందర్, మహాలక్ష్మి రామన్ గౌడ్

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 15:** భారతదేశ 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకల ను పురస్కరించుకుని హిమాయత్ నగర్ డివిజన్‌లోని పలు ప్రాంతాలలో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఖైరతాబాద్ శాసనసభ్యులు, మాజీ మంత్రివర్యులు దానం నాగేందర్ హిమాయత్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు దేశ ప్రజలందరికీ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జాతీయ జెండా ఆవిష్కరించిన ప్రధాన ప్రాంతాలు వై జంక్షన్, గాంధీ కుటీర్,స్ట్రీట్ నెంబర్ 15, బగ్గీ ఖానా, ఆర్కే అపార్ట్మెంట్స్ సూపర్ అపార్ట్మెంట్, జైస్వాల్ బాడ,చంద్రానగర్ ,స్ట్రీట్ నెంబర్ 3 తదితర ప్రాంతాలు జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్, అశోక్, ప్రియరాజే, పూర్ణచందర్,



మహేష్, జాకీ, బాలకిషన్, జోసెఫ్, నదీమ్, సర్ఫరాజ్, అనీష్, జైస్వాల్, సాయి, అభిషేక్, మోసిన్, శేఖర్, పాషా , జాహెద్ , ముజఫర్, వర్ష, బిందియా, సుజాత, స్వరూప, పూర్ణిమ, అనూష, అఫ్జల్, కిరణ్, ఉజ్వల్, జగదీష్, రాజేంద్ర గౌడ్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ భావాన్ని చాటుకున్నారు.

## జాపాల జెడ్పీ పాఠశాలలో వ్యాసరచన పోటీలు

- గెలుపొందిన వారికి బహుమతులు అందజేసిన ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ నేరెళ్ల శంకర్

**మంచాల వెలుతురు ఆగస్టు 15:** మంచాల మండలం జాపాల గ్రామంలో 80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రజా ప రిషత్ పాఠశాలలో మదర్ గుడ్ హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీ లు నిర్వహించారు పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసిన ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ నేరెళ్ల శంకర్ అనంతరం గెలుపొందిన విద్యార్థులను సన్మానించారు ఈ సందర్భం గా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ శంకర్ మాట్లాడుతూ పిల్లలకు ఆరోగ్య సూచనలు ఇవ్వడం జరిగిం ది సెల్ ఫోన్ కు దూరంగా ఉండాలని ఫోన్ ఎక్కువగా



వాడటం వలన రేడియేషన్తో ఆరోగ్యసమ స్యలు వచ్చే అవకాశం ఉంది కంటి చూపుపోయే అవకాశం ఉంటుంది అని కొన్ని సూచనలు చెప్పారు మన మండలంలో ఉన్నటువంటి ప్రభుత్వ పా ఠశాలలోచదువే విద్యార్థులకు వారికివి ద్యాపరంగా కానివ్వండి అభివృద్ధి పరంగా గాని మా మదర్ గుడ్ హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారికి సహకరిస్తామని అన్నారు ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ పరిషత్ పాఠశాల.ప్రధానోపా ధ్యాయుడు ఉపాధ్యాయులు మదర్ గుడ్ హెల్త్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ సింగారం సుధాకర్ గ్రామ సర్పంచ్ గ్రామ పెద్దలు గ్రామంలోని యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై సీఎం మౌనం ఎందుకు?

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడుగుల పక్షమే అంటూ వారికి అన్యాయం చేస్తున్నారు.
- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 15:** ఈ విద్యా సంవత్సరం ఎవరు అడగకముందే ఫీజు రియంబర్స్మెంట్ ఇస్తామని చెప్తున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత పెండింగ్ బకాయిల విషయంలో ఎందుకు మౌనం వహిస్తున్నారో సమాధానం చెప్పాలని బిసి జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ అన్నారు. పెండింగ్ ఫీజు బకాయిలు విడుదల చేయకుంటే కాలేజీ యాజ మాన్య విద్యార్థులకు సర్టిఫికెట్లు



ఇవ్వడం లేదని దీనితో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గతంలో చదివిన విద్యార్థులకు ఫీజు బకాయిలు ఇవ్వకుంటే ఆ విద్యార్థుల పరిస్థితి ఏంటి అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొండి పట్టు వీడి ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలన్నింటినీ విడుదల చేయాల్సిందేనని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు గొడుగు మహేష్ యాదవ్ కొప్పుల చందు ఉన్నారు.

## తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

బషీర్ బాగ్ వెలుతురు 15 ఆగస్టు : నాంపల్లి లోని తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల భవనంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం (TGOS) రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు జాతీయ జెండాను ఆవిష్కరించి ఉద్యోగులు, ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జనరల్ సెక్రటరీ బి. శ్యామ్ పాటు పలువురు సంఘ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ప్రభుత్వం తో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు. ఉద్యోగులకు సంబంధించిన 6 డీఏలు, పీఆర్సీ–2, హెల్త్ కార్డులు, పెండింగ్ బకాయిల చెల్లింపులు, సీపీఎస్ సమస్యలు తదితర అంశాలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని చెప్పారు. ఉద్యోగులకు రావాల్సిన న్యాయమైన ప్రయోజనాల విషయంలో సానుకూల నిర్ణయాలు వస్తాయని, డిసెంబర్‌లోపు సమస్యల పరిష్కారానికి చర్యలు ముందుకు సాగుతాయనే ఆశాభావం వ్యక్తం చేశారు. "మన కార్యాలయాల్లో నిజాయితీ, మన సమాజంలో సమానత్వం, మన దేశంలో ఐక్యత — ఇవే నిజమైన స్వాతంత్ర్యానికి అసలైన అర్థం" అని అన్నారు. కార్యక్రమంలో కేంద్ర సంఘం కోశాధికారి సహదేవ్ గారు, నగర శాఖ అధ్యక్ష కార్య గండూరు వెంకటేశ్వర్లు,నిరంజన్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కృష్ణ యాదవ్, ఖాదర్, లక్ష్మణ్ , వెంకయ్య, కత్తి జనార్ధన్ డాక్టర్స్ ఫోరం అధ్యక్షుడు, శిరీష, సుజాత, షోకత్ అలీ, శ్రీనిష్, రవి,



పంతులు హరిక్రిష్ణ మరియు ఇతర సంఘ నాయకులు పాల్గొని స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ఐక్యత, సమగ్రత, ప్రజాసేవ కోసం ఉద్యోగులు మరింత అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం జైహింద్, జైభారత్ నినాదాలతో కార్యక్రమాన్ని ముగించారు.

# మంచాల మండలంలో వివిధ గ్రామాల్లో 80వ స్వతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు

**మంచాల వెలుతురు ఆగస్టు 15:**

మంచాల మండలం 80వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా సందర్భంగా మండల కేంద్రంలో వివిధ గ్రామాల్లో జాతీయ జెండా ఎగురవేసి స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు మంచాల వ్యవసాయ సహకారసంఘం కార్యాలయం లో చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు ఎడ్మన రేందర్ రెడ్డి. మంచాల మండలం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ వెంకటప్రసాద్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వసంతలక్ష్మి ఎంఈఓ కార్యాల యంలో ఎంఈఓ రాందాస్ మంచాల మహిళా సమా ఖ్య కార్యాలయంలో ఏపీ వో శేఖర్ గౌడ్ మంచాల పోలీస్ స్టేషన్ లో సీఐ మధు మంచాల గ్రామపంచాయతీ కార్యాల యంలో గ్రామసర్పంచ్ ఏర్పుల మానస వినయ్ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ ఆరుట్లగ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మానిపాటి శోభకుమార్ ఉపస ర్పంచ్ నూకం రాజుముది రాజ్ కార్యదర్శిచిలుకల వెంక టేష్ ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు సిద్దగోనీ గిరిధర్ గౌడ్ తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు జలవర్ష రాములు ఆరుట్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూకం బాలరాజ్ ముదిరాజ్ కార్యదర్శి చిందం శ్రీశైలం కురుమ సంఘం కార్యాలయంలో అధ్యక్షుడు రావుల భాష చిందం యాద య్య,ముదిరాజ్ సంఘం కార్యాల యంలో కావలి శ్రీనివాస్ ముదిరాజ్ జాతీయ జెండాలు ఎగు రవేసి స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు అనం తరం తెలంగాణ పబ్లిక్ పాఠశాల ఆదర్శ పాఠశాల లో విద్యార్థులు సంస్కృత కార్యక్రమాలు డ్యాన్సు నిర్వ హించారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు యువకులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.


మంచాల వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంపై జాతీయ జెండా ఎగురవేస్తున్న చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి


మంచాల తహసీల్దార్ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఎగురవేసిన తహసిల్దార్ వేంకటప్రసాద్


మంచాల ఎంఈఓ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఎగురవేసిన ఎంఈఓ రాందాస్


మంచాల ఎంపీడీవో కార్యాలయం వద్ద జాతీయ జెండా ఎగురవేసిన ఎంపీడీవో వసంతలక్ష్మి


ఆరుట్ల గ్రామపంచాయతీ కార్యాలయం పై జాతీయ జెండా ఎగురవేసిన గ్రామసర్పంచ్ మాని పాటి శోభాకుమార్ ఉపసర్పంచ్ నూకంరాజు ముదిరాజ్ కార్యదర్శి చిలుకల వెంకటేష్


తెలంగాణ పబ్లిక్ పాఠశాలలో నృత్యం చేస్తున్న విద్యార్థులు


ఆరుట్ల తెలంగాణ ఆదర్శ పాఠశాలలో నృత్యం చేస్తున్న విద్యార్థులు


ఆరుట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న గ్రామశాఖ అధ్యక్షుడు నూకం బాలరాజు ముదిరాజ్ కార్యదర్శి చిందం శ్రీశైలం

# మహిళల ఆర్థిక సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం అండ

- **రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

**నల్లగొండ వెలుతురు ఆగస్టు 15:**

శనివారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని గంధం వారి గూడెంలో 3 కోట్ల 50 లక్షల రూపాయల వ్యయంతో నీలగిరి జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన నీలగిరి మహిళా శక్తి పెట్రోల్ పంపును ప్రారంభించారు. అంతేకాక సూపర్ మార్కెట్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ మహిళలకు వడ్డీ లేని రుణాలతో పాటు, బ్యాంకు లింకేజీ రుణాలు, ధాన్యము కొనుగోలు కేంద్రాల నిర్వహణ, బస్సుల నిర్వహణ, సోలార్ యూనిట్ ల ఏర్పాటు, ఇన్సూరెన్స్ వంటి ఎన్నో పథకాలను ప్రభుత్వం అమలు చేస్తున్నదన్నారు. మహిళలు చిన్న చిన్న వ్యాపారాలతో పాటు, పెద్ద వ్యాపారాలైన రైస్ మిల్లులు,గోదాములు, ప్రాసెసింగ్ యూనిట్ల నిర్వహణ, పెట్రోల్ పంపుల ను నిర్వహించుకొని ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడి సాధికారత సాధించాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి మహిళ లకు పెద్ద ఎత్తున తోడ్పాటు అందిస్తున్నట్లు చెప్పారు. నల్గొండ జిల్లా కేంద్రంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నీలగిరి మహిళా శక్తి పెట్రోల్ పంపు ను రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా రూపొందించడం జరిగిందని తెలిపారు. పెట్రోల్ పంపు పక్కనే సూపర్ మార్కెట్ కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సూపర్ మార్కెట్ తో పాటు, కాఫీ షాప్, రెస్టారెంట్ వంటివి నడుపుకోవచ్చని, పక్కనే 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల,40 కోట్ల రూపాయలతో నర్సింగ్ కళాశాల, మెడికల్ కళాశాల ఉన్నందున వేల మంది విద్యార్థులు ఇక్కడ చదువుతారని, నీలగిరి మహిళా సమాఖ్య సూపర్ మార్కెట్ ,అలాగే మహిళా శక్తి పెట్రోల్ పంపు తెలంగాణలోనే నంబర్ వన్ గా ఉండాలన్న ఉద్దేశంతో ఇక్కడ మహిళా సంఘాలకు పెట్రోల్ పంపు కేటాయించినట్లు మంత్రి వెల్లడించారు. పేదవారందరికీ విద్య అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం 20 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నదని, అలాగే పబ్లిక్ పాఠశాలలు కూడా ఏర్పాటు చేస్తున్నదని, ఇవి పెట్రోల్ పంపు, సూపర్ మార్కెట్ పక్కనే రావడం సంతోషమని అన్నారు. డిసెంబర్ 9న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు. మహిళల ఆర్థిక అభివృద్ధిలో భాగంగా జిల్లాలో 1142 కోట్ల రూపాయల బ్యాంకు రుణాలను ఇచ్చామని, మహిళలకు ఇన్సూరెన్స్ అమలు చేస్తున్నామన్నారు. మహిళలు కొత్త సంఘాలుగా ఏర్పాటై ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు వృత్తి,వ్యాపారాలు నిర్వహించుకోవాలని తెలిపారు. సమాజంలో పేద వారందరూ బాగుండాలన్న ఉద్దేశంతో ముఖ్యంగా రైతులు, మహిళలు, విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపడమే తమ లక్ష్యం అని తెలిపారు. 2028 నాటికి ఎస్ఎల్బీసీ సొరంగం పనులను పూర్తిచేసి నల్గొండ జిల్లా మొత్తం సస్యశ్యామలం చేస్తామని మంత్రి తెలిపారు. ఏ ఎం ఆర్ పి లైనింగ్ పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. నల్గొండ నియోజకవర్గంలోని మూడు మండలాలలో మహిళా సంఘాల చేత రైస్ మిల్లుల ఏర్పాటుకు ఇదివరకే చర్యలు తీసుకున్నామని, ఒక్కొక్కటి 5 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గోదాములు నిర్మిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. నీలగిరి మహిళా శక్తి పెట్రోల్ పంపు ను స్వయం సహాయక మహిళా సంఘాలు అద్భుతంగా నిర్వహించాలని, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ద్వారా ఏర్పాటైన ఈ పెట్రోల్ పంపులు నియమ నిబంధనలు తప్పకుండా పాటించాలని, ఎప్పటికీ సేల్స్ ఎక్కువగా ఉండే లా చూసుకోవాలని కోరారు. నల్గొండ పార్లమెంట్ సభ్యు లు కుందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ నల్గొండలో ఏర్పాటుచేసిన నీలగిరి మహిళా శక్తి పెట్రోలు పంపు రాష్ట్రంలోనే 3 వదన్నారు. పక్కనే రెండు కోట్ల రూపాn యలతో సూపర్ మార్కెట్ నిర్మిస్తున్నామన్నారు .మహిళా సంఘాలను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని తమ ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న లక్ష్యంతో ముం దుకు వెళుతున్నదని తెలిపారు. రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాలలో దశలవారీగా ఇలాంటి పెట్రోల్ పంపులతో పాటు, ఇతర వ్యాపారాలకు సహాయం అందించనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి ,కుటుంబ సాధికారతకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని, మూడున్నర కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసిన నీలగిరి మహిళా శక్తి పెట్రోల్ పంపు భవిష్యత్తులో మంచి లాభాలు అర్జిస్తుందని, దీనిని ఉపయోగించుకుని మహిళలు ముందుకు రావాలని అన్నారు. నల్గొండ కార్పొరే షన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు పెట్రోల్ పంపు నిర్వహణతో మరో అడుగు ముందుకు వేశారని అన్నారు. మహిళలను కోటీశ్వరులుగా చేయడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యంలో చేస్తున్నట్లు తెలిపారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ డీజీఎం, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, మాట్లాడారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి, 9వ వార్డు కార్పొరేటర్ బనావత్ నాయక్, పాల్గొన్నారు.



# ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- **జాతీయ జెండా ఆవిష్కరించిన కటకం లోకేష్...**

**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 15:**

కరీంనగర్ పట్టణంలోని బుట్టి రాజారామ్ కాలనీలో 80వ స్వాతం త్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన బీజేపీ మీడియా కన్వీనర్ కటకం లోకేష్ జాతీయ జెండాను ఆవిష్కరించి, ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయులు, పోరాట యోధుల త్యాగాలు ఎప్పటికీ చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉందని, నూతన ఆవిష్కరణలు, విద్య ఉపాధి రంగాల్లో రాణిస్తూ దేశాభివృద్ధిలో క్రియాశీలక భాగస్వాములు కావాలని, వికసిత్ భారత్ లక్ష్యాన్ని అనుగుణంగా ముం దు కొనసాగాలని పిలుపునిచ్చారు. స్వా తంత్ర్యం తెచ్చి పెట్టిన స్వేచ్ఛను కాపా డుకుంటూ, దేశ ఐక్యత, సమగ్రతను పెంపొందించడానికి ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని కోరారు.



# ప్రశాంతి విద్యానికేతన్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 15:**

వనస్థలిపురంలోని ప్రశాంతి విద్యానికేతన్ హైస్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ కోడిదెల చంద్రారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన సైనికులను స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమం, స్వాతంత్ర్య సమరయోధుల పోరాటాలు, దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు వారు చేసిన త్యాగాలను ప్రసంగాల రూపంలో వివరించారు. విద్యార్థుల ప్రసంగాలు, దేశభక్తి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం వివిధ కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కోడిదెల చంద్రారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు సెల్‌ఫోన్లకు దూరంగా ఉంటూ చదువుపై దృష్టి సారించాలని సూచించారు. పోటీ పరీక్షలు, ఇతర పరీక్షల్లో సమయ స్ఫూర్తితో వ్యవహరించి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. దేశభక్తి, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన పౌరులుగా విద్యార్థులు ఎదగాలని ఆయన అన్నారు. ఈ వేడుకల్లో హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కే. పార్వతి, ప్రైమరీ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు ఆర్. శంకర్‌రెడ్డి, సబితారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ధరావత్ చత్రు నాయక్‌కు ఉత్తమ ఆరోగ్య మిత్ర అవార్డు

- **అందజేసిన సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవర్**

**సూర్యాపేట, వెలుతురు ఆగస్ట్ 15:**

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సూర్యాపేట జిల్లా ఎస్పీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ విభాగంలో ఆరోగ్య మిత్రగా విధులు నిర్వహిస్తున్న ధరావత్ చత్రు నాయక్‌కు ఉత్తమ ఆరోగ్య మిత్ర అవార్డు లభించింది. జిల్లా కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవర్ చేతుల మీదుగా చత్రు నాయక్ అవార్డుతో పాటు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఆరోగ్యశ్రీ సేవలను సమర్థవంతంగా అందిస్తూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో చూపిన కృషికి గుర్తింపుగా ఈ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా చత్రు నాయక్ మాట్లాడుతూ ఉత్తమ ఆరోగ్య మిత్ర అవార్డు అందుకోవడం తనకు ఎంతో గౌరవంగా, ఆనందంగా ఉందన్నారు. తన సీనియర్లు, సహోద్యోగులు, మొత్తం టీమ్ అందించిన నిరంతర సహకారం, నమ్మకానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ గుర్తింపు ప్రజలకు మరింత మెరుగ్గా సేవ చేయడానికి, ప్రతిరోజూ తన వంతు ఉత్తమంగా పనిచేయడానికి మరింత ప్రేరణనిస్తుందని పేర్కొన్నారు.



# త్యాగాల పునాదులపైనే స్వాతంత్ర్యం

- **గుంజెటి గ్రామ సర్పంచ్ దేశెట్టి పాటిల్**

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 15:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండలం గుంజెటి గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ దేశెట్టి పాటిల్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దేశెట్టి పాటిల్ మాట్లాడుతూ.. ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. 1757లో ఈస్ట్ ఇండియా కంపెనీ రాకతో బ్రిటిష్ పాలన ప్రారంభమైందని, స్వాతంత్ర్య సమరయోధుల సుదీర్ఘ పోరాటం, త్యాగాల ఫలితంగా 1947లో దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని, గుంజెటి గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారంతో ముందుకు సాగుతామని తెలిపారు. గ్రామ, మండల, నియోజకవర్గ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఉపసర్పంచ్ అలిగే జీవన్, వార్డు సభ్యులు బొమ్మ మానేన్న, బండి నర్సింలు, శివన్న, ప్రభాకర్ పాటిల్, గ్రామస్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# బొంగ్లూర్ లో జిల్లాస్థాయి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం

- **ఎక్కడలేని రీతిలో ప్రజాప్రభుత్వం వచ్చాక రేషన్ కార్డులు సన్నబియ్యం ఐటీ పరిశ్రమల శాఖ మం త్రి శ్రీధర్ బాబు**
- **పారదర్శకతకు పెద్దపీట వేస్తూ పగడ్బందీగా పౌర సేవలు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

**ఇబ్రహీంపట్నం వెలుతురు ఆగస్టు 15:**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బొంగులూరులో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన మంత్రి ఎ మ్మెల్యేలుసాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ప్రజాపంపిణీ వ్యవస్థను మరింత పటిష్ఠపర్చే చర్యలు భాగంగానే స్మార్ట్ రేషన్ కార్డులను తీసుకువచ్చినట్లు రంగారెడ్డి జిల్లాఇన్ ఛార్జి మంత్రి, ఐటీ పురపాలకశాఖామాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు జవాబుదారీతనంతో కూడిన పౌరసేవలందించేందుకు తెచ్చిన ఈస్మార్ట్ కార్డుల ద్వారా ఆహారభద్రత మరింత పకడ్బందీగా అ మలుకానుందని చెప్పారు ప్రజాపంపిణీ వ్యవస్థలో సంస్కరణల్లో భాగంగా రాష్ట్రప్రభుత్వం తీసుకువ చ్చినస్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లాస్థాయిలో బొంగ్లూర్ గేటువద్ద ఓ ఫంక్ష న్ హాల్ లో నిర్వహించారు ఈకార్యక్రమానికి మంత్రి శ్రీధర్ బాబు ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డితో పాటు జిల్లాకు చెంది న ఎమ్మెల్యేలు ప్రకాశ్ గౌడ్ అరికెపూడి గాంధీ ఈర్ల పల్లి శంకరయ్య కలెక్టర్ నారాయణరెడ్డి జేసీచంద్రారెడ్డి జిల్లా పౌరసరఫరాల అధికారి వనజాత హాజర య్యారు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన లబ్ధిదారులకు ఈసందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా స్మార్ట్ కార్డుల పంపిణీ జరిగింది(శాస్త్రీయంగాసాంకేతికపరిజ్ఞానంతో పౌరసేవలుః మంత్రి శ్రీధర్ బాబు) గత పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో రేషన్ కార్డులివ్వక పోవటం తో అస్తవ్యస్థ పరిస్థితులు నెలకొన్నాయని మంత్రి శ్రీధర్ బాబు అన్నారుఇంటికొచ్చిన కొత్తకోడలు పుట్టిన పుట్టిన పిల్లల పేర్లు పదేళ్లపాటు రేషన్ కార్డుల్లో ఎక్కించని దుస్థితులు ఈ పరిస్థితులకు టుంబాల్లో గొడవలకు కూడా దారితీసినట్లు శ్రీధర్ బాబు చెప్పారు ప్రజాప్రభుత్వం వచ్చాక సీఎం రేవంత్ రెడ్డి మంత్రి ఉత్తమ్ నేతృత్వంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ ఉచితంగా సన్నబియ్యం అందించటమేకాకుండా ఇప్పుడు స్మార్ట్ కార్డుల ద్వారా ఆహారభద్రతకు మరింత పకడ్బందీగా చ ర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు వలసల కారణంగా అత్యధిక జనాభాతో పాటు జన సాంద్రతగల రంగారెడ్డి జిల్లాలో ఈ కార్డుల ద్వారా అర్హులైన వారికి ఎంతో మేలు చేకూరుతుందన్నారు ఇప్పటికే ఆరుగ్యారంటీల్లో భాగంగా ఉచిత కరెంటురూ500లకే గ్యాస్ మహిళలకుఉచి త ప్రయాణంతో పాటు అనేక కార్యక్రమాలు అమలుచేస్తున్నామని ఏం చేయటంలేదనేవారి కి ఇవన్నీ కనిపించటంలేదా అని మంత్రి ప్రశ్నించారు ఇబ్రహీంపట్నం నియోజకవ ర్గానికి ఎమ్మెల్యే మల్ రెడ్డి కొట్లాడి 15వేలవరకు కొత్త రేషన్ కార్డులు ఇప్పించారని మొత్తం 90,276 కార్డుల ద్వారా 2.96లక్షల మంది లబ్ధిపొందుతారని మంత్రి చెప్పారు త్వరలోనే రేషన్ డీలర్ల నియా మకాలు సైతం చేపట్టనున్నట్లు వెల్లడించారు(కాంగ్రెస్ తోనే పేదల సంక్షేమంః మల్ రెడ్డి రంగారెడ్డి) అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభు త్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత వేగంగా పా రదర్శకం గా అందేలా సాంకేతిక పరిజ్ఞానంతో ప్రత్యేకచర్యలు తీసుకుంటున్నామని ఇబ్రహీంప ట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చెప్పారు పారదర్శకతకు పెద్దపీటవేస్తూ అర్హత ఉన్నప్రతి ఒ క్కరికీ ఎలాం టి ఇబ్బందులు లేకుండా సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోం దన్నారు స్మార్ట్ కార్డు పేద మధ్యతరగతి కుటుంబాలకు అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయో జనాలు పొందేందుకు కీలకమైన గుర్తింపు పత్రంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు ప్రభు త్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల ప్రయోజనా లు చివరి లబ్ధిదారుడి వరకు చేరి నప్పుడే వాటి అసలు ఉద్దేశం నెర వేరుతుందని మల్ రెడ్డి అన్నారుగత పదేళ్ల బీఆ ర్ఎ స్ హయాంలో ఒక్కరేషన్ కార్డు ఇచ్చిన దాఖలాలు లేవన్న ఆయన పేదలసంక్షేమం కాంగ్రెస్ తో మాత్రమే సాధ్యమని చెప్పారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు



# రంజోల్ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 15:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం రంజోల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ నాను సింగ్ రాథోడ్ పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ జహీరాబాద్ పట్టణ అధ్యక్షుడు నరేష్ గౌడ్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఉదయం 9 గంటలకు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, ప్రసంగాలు, నాటికలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ప్రతిభను అతిథులు అభినందించారు.SSC-2026లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పాఠశాల టాపర్లకు నరేష్ గౌడ్ నగదు బహుమతులు, జ్ఞాపికలు అందజేసి అభినందించారు. విద్యార్థులు అతిథులకు ఘన స్వాగతం పలికి, నరేష్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.పాఠశాల సిబ్బంది ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఖాజా నిజాముద్దీన్ కన్వీనర్‌గా వ్యవహరించారు. ఉపాధ్యాయులు నర్సింహులు, సలాహుద్దీన్, షబ్బీర్ అలీ, శ్రీశైలం, రవిప్రకాష్, భాస్కర్, సూర్య, నిర్మల, తస్కీన్, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి దేశ భవిష్యత్తును మరింత గొప్పగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులు పిలుపునిచ్చారు.

# హైదరాబాద్ డిఎంహెచ్ఓ లో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 15:**

80 వ స్వాతంత్ర దినోత్సవంను పురస్కరించుకొని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి, కార్యాలయం హరిహర కళ భవన్ , సికింద్రాబాద్ లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. డా. పుట్ల శ్రీనివాస్, DMHO హైదరాబాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అందరికీ స్వాతంత్య దినోత్సవ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలకు అనుగుణంగా ఆరోగ్యవంతమైన, అభివృద్ధి చెందిన సమాజ నిర్మాణానికి మనమందరము అంకిత భావంతో పనిచేయాలని కోరారు,"ఆరోగ్యవంతమైన ప్రజలు-అభివృద్ధి చెందిన భారత దేశం , తెలంగాణ రాష్ట్రం, మన హైదరాబాద్ జిల్లా"అనే లక్ష్యంతో ప్రతి ఒక్కరికి నాణ్యమైన, సమానమైన ఆరోగ్య సేవలు అందించేందుకు హైదరాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నిరంతము కృషి చేస్తుందని ఈ



సందర్భంగా తెలియజేశారు. ప్రోగ్రామ్ ఆఫీసర్స్ నుండి , ఆశా కార్యకర్త వరకు అందరము నిరంతరము కష్టపడి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని కోరారు. అన్ని ఆరోగ్య కార్యక్రమాల ప్రగతి సూచిక లక్ష్యాలను సత్వరమే





శ్రీ జక్కుల రాములు , జిల్లా మాస్ ఎడ్యుకేషన్ మీడియా అధికారి,ఉత్తమ సేవలందించి నందుకు డా. పుట్ల శ్రీనివాస్ DMHO చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకోవడం జరిగింది



డా. శ్రీధర్ జిల్లా వ్యాధి నిరోధక టీకాలు అధికారి, ఉత్తమ సేవలందించినందుకు గాను డా. పుట్ల శ్రీనివాస్ చేతుల మీదగా ప్రశంసా పత్రం అందుకోవడం జరిగింది.

పూర్తిచేయాలని సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా హైదరాబాద్ జిల్లాలోని ప్రోగ్రాం ఆఫీసర్ నుండి ఆశా కార్యకర్త వరకు ఉత్తమ సేవలందించిన అధికారులకు సిబ్బందికి ప్రశంసా పత్రాలను డా. పుట్ల శ్రీనివాస్, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి అందించారు. ఈ కార్యక్రమంలో డా. చల్లా దేవి జిల్లా టీబి అధికారి, డా. అనిత ఆదనపు జిల్లా వైద్యాధికారి,డా.



ఉత్తమ సేవలందించినందుకు గాను డా. పుట్ల శ్రీనివాస్ DMHO చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకోవడం జరిగింది

శ్రీధర్ జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారీ, ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డా. సాయిబాబా, డా. ఆశ్రిత రెడ్డి, సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్స్, జక్కుల రాములు, జిల్లా మీడియా అధికారి , లక్ష్మీ ప్రియాంక ఏవో, ఆంజనేయులు ఇన్చార్జి మలేరియా అధికారి, కార్యాలయ అధికారులు, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**సైబరాబాద్ వెలుతురు ఆగస్టు 15:**

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ హాజరయ్యారు. ముందుగా సీపీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీస్ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర గీతం "జయ జయహే తెలంగాణ" ఆలపించారు.ఈ సంధర్భం గా సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం సాధించి 80 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం ప్రతి భారతీయుడికి గర్వకారణమని సీపీ అన్నారు. అనేక దేశాలు స్వాతంత్ర్యం పొందినప్పటికీ రాజ్యాంగ వ్యవస్థ, ప్రజాస్వామ్య విలువలు, చట్టాల అమలులో సమస్యల కారణంగా స్థిరత్వాన్ని సాధించలేకపోయాయని, భారతదేశం మాత్రం బలమైన ప్రజాస్వామ్య, రాజ్యాంగ వ్యవస్థతో 80 ఏళ్లుగా స్థిరంగా ముందుకు సాగుతోందని తెలిపారు. దేశం సాధించిన ప్రగతికి ప్రతి భారతీయుడు గర్వపడాలని అన్నారు.ప్రపంచవ్యాప్తంగా వస్తున్న ఆర్థిక, భౌగోళిక, వాణిజ్య, సాంకేతిక మార్పులు, అంతర్జాతీయ సవాళ్లను భారత్ సమర్థంగా ఎదుర్కొంటూ స్వయం సమృద్ధి దిశగా వేగంగా అభివృద్ధి చెందుతోందని సీపీ తెలిపారు. హైదరాబాద్, తెలంగాణ శాస్త్ర, సాంకేతిక, ఫార్మా రంగాల్లో ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందుతున్నాయని తెలిపారు. 2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా ప్రపంచంలో ఉన్నత స్థానంలో నిలవాలన్నది మన లక్ష్యమని, ఈ లక్ష్యాన్ని సాధించేందుకు దేశ ఆర్థిక వ్యవస్థ, పరిశ్రమలు, సాంకేతిక రంగం, ఉపాధి అవకాశాలు మరింత అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజలకు, పరిశ్రమలకు సురక్షితమైన వాతావరణం కల్పించడం ద్వారా అభివృద్ధికి పోలీస్ శాఖ తన వంతు సహకారం అందిస్తుందని, ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం కల సాకారం అవుతుందని సీపీ అన్నారు. హైదరాబాద్‌లో పరిశ్రమలు, ఐటీ సంస్థలు, ఇతర పెట్టుబడులు



పెరగాలంటే శాంతిభద్రతలు కీలకమని, ఈ విషయంలో పోలీసుల పాత్ర ఎంతో ముఖ్యమైనదని సీపీ అన్నారు. ప్రజా కేంద్రిత పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు, పరిశ్రమలకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించేందుకు సైబరాబాద్ పోలీసులు నిరంతరం పనిచేస్తున్నారని తెలిపారు. శాంతిభద్రతలను సమర్థంగా నిర్వహించడం ద్వారా హైదరాబాద్ అభివృద్ధికి, మరిన్ని పెట్టుబడులు రావడానికి పోలీసులు తమ వంతు సహకారం అందిస్తున్నారని చెప్పారు. విధి నిర్వహణలో అత్యుత్తమ సేవలు అందించిన నలుగురు పోలీసు సిబ్బందికి ఉత్తమ సేవా పతకాలు, మరో 15 మంది పోలీసు సిబ్బందికి సేవా పతకాలను సీపీ అందజేశారు. పతకాలు అందుకున్న వారిని అభినందించి, ఇదే అంకిత భావంతో ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. అనంతరం పోలీస్ సిబ్బంది కుటుంబాలకు చెందిన చిన్నారులకు బహుమతులు అందజేసి, వారితో కలిసి సీపీ డా. ఎం. రమేష్ ఫొటోలు దిగారు. చిన్నారులతో ముచ్చటించి వారికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్, సైబరాబాద్ జాయింట్ సీపీ(ట్రాఫిక్) సన్ ప్రీత్ సింగ్, అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, కూకట్పల్లి డీసీపీ రితిరాజ్, కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి, శేరిలింగంపల్లి డీసీపీ సి. హెచ్. శ్రీనివాస్, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ వై.వి.ఎస్. సుధీంద్ర, ఎస్‌ఓటీ (SOT) డీసీపీ శోభన్ కుమార్, సైబరాబాద్ సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్ ఏడీసీపీలు, ఏసీపీలు, పోలీస్ ఉన్నతాధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మహాదేవపురం డివిజన్‌లో CMC నిధులతో CC రోడ్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

కుత్బుల్లాపూర్ వెలుతురు ఆగస్టు 15: శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని మహాదేవపురం డివిజన్‌లోని RK టౌన్‌షిప్ మరియు శిల్పా ఫైన్ వ్యాలీ కాలనీలలో ప్రజలు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న రోడ్ల సమస్యల పరిష్కారానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హన్మంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో నిధుల నుంచి రూ. 1.40 కోట్లు మంజూరయ్యాయి. ఈ నిధులతో చేపట్టనున్న CC రోడ్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఘ గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా హ



న్మంతన్న మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, మహదేవ్‌పూర్ డివిజన్‌లోని ప్రతి కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సిద్ధనోళ్ళ సంజీవ్ రెడ్డి, మైసిగారి శ్రీనివాస్, , కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలేటి శ్రీనివాస్, కాలనీ ప్రతినిధులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### స్వాతంత్ర్య సమరయోధుల

# త్యాగాల ఫలితమే నేటి స్వేచ్ఛ

- ప్రజా జీవితంలో ఉన్న ప్రతి ఒక్కరూ పేదలకు అండగా నిలిచి వాళ్ళ కన్నీళ్లు తుడిచి వాళ్ళ ముఖంలో సంతోషం చూసినప్పుడే స్వాతంత్ర ఫలితాలు అందరికీ అందినట్లు
- కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**మునుగోడు వెలుతురు ఆగస్టు 15:**

80 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మునుగోడు క్యాంపు కార్యాలయంలో స్వాతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి.. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు ముఖ్య నాయకులు ఈ జెండా పండుగ కార్యక్రమానికి హాజరయ్యారు. గౌరవ మునుగోడు శాసన సభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి



పూలమాలలు వేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జెండా ఎగిరేసి జనగణమన గీతాలపన చేశారు.. గౌరవ ఎమ్మెల్యే గారితో పాటు ప్రతి ఒక్కరు జెండాకు సెల్యూట్ చేసి గీతాలాపన చేశారు... ఈ సందర్భంగా నాటి స్వాతంత్ర సమరయోధుల త్యాగాల ఫలితమే ఈరోజు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ అని, స్వాతంత్ర సమరయోధుల ఆశయాల కోసం ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు... ప్రజా జీవితంలో ఉన్న ప్రతి ఒక్కరూ పేదలకు అండగా నిలిచి, కన్నీళ్లు తుడిచి వాళ్ళ ముఖంలో సంతోషం చూసినప్పుడే స్వాతంత్ర ఫలితాలు అందరికీ అందినట్లు అని అన్నారు..

### చారిత్రక నేపథ్యం ఉన్నా..

## నేటికీ మండల కేంద్రానికి నోచుకోని 'మొగిలిగిద్ద'

- శ్రీ చండీ ముదిరాజ్ మచ్చకార సంఘం, కోట్ల పుష్పలత ముదిరాజ్

**మొగిలిగిద్ద వెలుతురు ఆగస్టు 15:**

దేశానికి స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా, ఎంతో ఘనమైన చరిత్ర కలిగిన మొగిలిగిద్ద గ్రామం ఇప్పటికీ మండల కేంద్రంగా మారకపోవడం గమనార్హం. ఈ గ్రామంలో ఏకంగా 150 సంవత్సరాల చరిత్ర కలిగిన ఉన్నత పాఠశాల (హైస్కూల్), పోస్ట్ ఆఫీస్, ఆసుపత్రి, పోలీస్ స్టేషన్ వంటి ప్రభుత్వ వ్యవస్థలు ఎప్పటి నుంచో సేవలందిస్తున్నాయి. ఇక్కడి పాఠశాలలో విద్యనభ్యసించిన ఎందరో మేధావులు, నిపుణులు దేశవిదేశాలలో ఉన్నత శిఖరా లను అధిరోహించి స్థిరపడ్డారు. చుట్టుపక్కల ఉన్న మారుమూల చిన్న చిన్న గ్రామాలు సైతం కాలక్రమేణా మండలాలుగా రూపాంతరం చెందాయి. కానీ అన్ని వసతులు, అర్హతలు ఉన్న మొగిలిగిద్ద మాత్రం ఇంకా గ్రామ స్థాయిలోనే మిగిలిపోయింది. గ్రామాన్ని



మండలంగా ప్రకటించాలని కోరుతూ ఇక్కడి ప్రజలు, ప్రజా సంఘాలు గతంలో ఎన్నోసార్లు పోరాటాలు, ధర్నాలు నిర్వహించినప్పటికీ, ప్రభుత్వాల నుండి స్పష్టమైన హామీలు గానీ, సహకారం గానీ లభించలేదు. ఇప్పటికైనా గ్రామ ప్రజలు, యువకులు గతాన్ని విశ్లేషించుకుని, తమ ప్రాంత అభివృద్ధి కోసం ఏకతాటిపై నిలవాలి.మొగిలిగిద్దను మండల కేంద్రంగా సాధించుకునే లక్ష్యంతో పునరుత్సాహంతో ముందుకు సాగి విజయం సాధించాలని స్థానికులు కోరుకుంటున్నారు.



## ఎస్.ఓ.టి. ఆర్.సి.పురం సబ్ యూనిట్ నూతన కార్యాలయ భవనం ప్రారంభం

- సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ చేతుల మీదుగా ప్రారంభం

సైబరాబాద్ వెలుతురు ఆగస్టు 15: నూతనంగా ఏర్పాటైన ఎస్.ఓ.టి. ఆర్.సి.పురం సబ్ యూనిట్ నూతన కార్యాలయ భవనాన్ని శనివారం రోజున సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, ఐపీఎస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ కార్యాలయాన్ని పరిశీలించి, సిబ్బందికి అందుబాటులో ఉన్న వసతులు, కార్యాలయ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను సమీక్షించారు. నేర నియంత్రణ, అక్రమ కార్యకలాపాలపై నిఘా, కీలక కేసుల దర్యాప్తులో ఎస్.ఓ.టి. విభాగం మరింత సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేరాల నియంత్రణ, ప్రజల భద్రతను మరింత పటిష్ఠం చేయడంలో భాగంగా ఎస్.ఓ.టి. విభాగాన్ని మరింత బలోపేతం చేస్తున్నట్లు సీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టి. డీసీపీ పి. శోభన్ కుమార్, అడిషనల్ డీసీపీ టి. గోవర్ధన్, శేరిలింగంపల్లి డీసీపీ సి.హెచ్. శ్రీనివాస్, సైబరాబాద్ పరిధిలోని వివిధ జోన్లకు చెందిన ఎస్.ఓ.టి., సీసీఎస్ ఇన్‌స్పెక్టర్లు మరియు ఎస్.ఓ.టి. సిబ్బంది పాల్గొన్నారు.

## తార్నాక శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**వెలుతురు హైదరాబాద్ ఆగస్ట్ 15 :**



80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని తార్నాక శ్రీ చైతన్య పాఠశాలలో వేడుకలు ఘనంగా నిర్వహిం చారు మొదటగా తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించి తరువాత వందేమాతరం, జాతీయ గీతాని ఆలపించి పాఠశాల ప్రిన్సిపల్ ప్రశాంతి జాతీయ జెండాను ఎగరవేశారు ,తర్వాత విద్యార్థులు ఉపాధ్యాయులు స్వాతంత్ర దినోత్సవం గురించి వారి వారి మాటల్లో ఉపన్యసించారు తరువాత జరిగిన కార్యక్రమంలో 100 అడుగుల జాతీయ జెండాను ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నారాయణగూడ జోన్ ఏజీఎం మొగల్పూర్ మహమ్మద్ అలీ పాల్గొని నేటి బాలలే రేపటి పౌరులు అని భారతదేశాన్ని అన్ని విధాలుగా భాగంగా మేరా భారత్ శ్రేష్ట భారత్ అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ వెంకటేష్ కోఆర్డినేటర్ పుల్లారావు రాజేంద్ర ప్రసాద్ సుధా షాలేబ్ డీన్ సృజన్ సి ఇంచార్జ్ జ్యోత్స్న ప్రైమరీ ఇన్చార్జ్ రేచల్ ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ సారిక ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులు పూర్వ విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాల సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కూకట్ పల్లి ఆగస్టు 15 వెలుతురు:**

వివేకానంద నగర్ డివిజన్ లోని రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి, కార్యదర్శి ఆర్. రామచంద్రరావు ఆధ్వర్యంలో నిర్వహించిన జెండా వందన కార్యక్రమానికి కూకట్ పల్లి పోలీస్ ఇన్‌స్పెక్టర్ డి. స్వామిగౌడ్, ఇన్‌స్పెక్టర్ శేఖర్‌రెడ్డి, సబ్‌ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, వాసుదేవ్, కోటిరెడ్డి, బ్యాంక్ చైర్మన్ రామారావు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీస్ ఇన్‌స్పెక్టర్ డి. స్వామిగౌడ్, పురంధర్ రెడ్డి, రామచంద్రరావు జాతీయ జెండాను ఆవిష్కరించి జెండాకు వందనం చేశారు. అనంతరం ఇన్‌స్పెక్టర్ స్వామిగౌడ్ మాట్లాడుతూ రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహనీయుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవడం తమ బాధ్యత అన్నారు. అనంతరం పురంధర్ రెడ్డి మాట్లాడుతూ రామకృష్ణ కాలనీలో ఏ కార్యక్రమం నిర్వహించినా కాలనీవాసులు



అందరూ ఐక్యంగా, కలిసిమెలిసి పాల్గొని విజయవంతం చేయడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, మిత్రులు, పోలీసు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు శ్రీధర్, లక్ష్మీనారాయణ, సూర్యనారాయణ, జి. ప్రసాద్, చంగల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పురుషోత్తం, కిషోర్, శ్రీనివాసరావు, సుధాకర్ రావు, జి. నర్సింగరావు, గ్రానైట్ సూర్యనారాయణ తోపాటు యూత్ కమిటీ సభ్యులు, కార్మికులు, మున్సిపల్ సిబ్బంది, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### త్యాగధనుల స్ఫూర్తితో జెండా పండుగ..

# డ్రగ్స్ రహిత సమాజం కోసం పోలీసుల పిలుపు

**కూకట్ పల్లి ఆగస్టు 15 వెలుతురు:**

ఆల్విన్ కాలనీ ఉమ్మడి డివిజన్ పరిధిలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సురేష్‌తో కలిసి కాంగ్రెస్ సీనియర్ నాయకులు, జిల్లా గణేష్ నేత జెండా వందన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంత రం పలు ప్రాంతాల్లో నిర్వహించిన జెండా పండుగ కార్యక్రమాల్లో వారు పాదయాత్రగా పాల్గొని ప్రజల్లో దేశభక్తి స్ఫూర్తిని నింపారు. ఈ సందర్భంగా సీఐ సురేష్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం లభించిన సందర్భంగా నిర్వహించే జెండా వందన కార్యక్రమాల్లో ప్రజలంతా పాల్గొనడం ఆనందంగా ఉందన్నా రు. యువత చెడు వ్యసనాలకు, మాదకద్రవ్యాల కు బానిసలు కాకుండా అప్రమత్తంగా ఉండా లని సూచించారు. డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం పోలీసు వ్యవస్థ కృషి చేస్తోందని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఆపద, అత్యవస ర పరిస్థితి ఎదురైనా పోలీసులు అందుబా టులో ఉంటారని, ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా పోలీసులను సంప్రదించాలని సూచించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సర్దార్ భగత్‌సింగ్ నూతన విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం గర్వం గా ఉందన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ దేశాన్ని ప్రేమించాలని, జాతీయ పండుగల్లో



పాల్గొని తమ దేశభక్తిని చాటుకో వడం అభినందనీయమన్నారు. సీఐ సురేష్ తో కలిసి సార్తాజీ కాలనీ, హనుమాన్ నగర్, జయశంకర్ కాలనీ తదితర ప్రాంతాల్లో నిర్వహించిన జెండా వందన కార్యక్రమాల్లో నాయ కులు, కాలనీ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొ న్నారు. పలు ప్రాంతాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించి దేశభక్తి నినాదాలతో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

# రాష్ట్ర ప్రజలందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

(మొదటి పేజీ తరువాయి)

పేదవాడికి ఆకలి నుంచి విముక్తి... రైతుకు అప్పుల నుంచి విముక్తి... మహిళకు ఆర్థిక స్వేచ్ఛ... యువతకు ఉపాధి... బలహీన వర్గాలకు సమాన అవకాశాలు కల్పించినప్పుడే స్వాతంత్ర్యానికి నిజమైన అర్థం.

మహాత్మాగాంధీ, స్వాతంత్ర్య సమరయోధులు చూపిన మార్గం... స్వాతంత్ర్యం తర్వాత వ్యవసాయం, పరిశ్రమలు, విద్య, వైద్యం, విజ్ఞానం, సాంకేతిక రంగాలకు వేసిన పునాదుల స్ఫూర్తితో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన.

సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం ప్రధాన లక్ష్యాలుగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టి 32 నెలలు పూర్తయింది.

దెబ్బతిన్న వ్యవస్థలను గాడిలో పెట్టిన మా ప్రభుత్వం సంక్షేమాన్ని విస్తరించింది. అభివృద్ధికి కొత్త దిశను నిర్దేశించింది.

తెలంగాణ భవిష్యత్తుకు అవసరమైన విధానాలు, చట్టాలు, భారీ ప్రాజెక్టులు, ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలకు బలమైన పునాదులు వేసింది.

రాష్ట్రాన్ని విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపించే కార్యక్రమాలు తలపెట్టింది.

తెలంగాణ పునర్నిర్మాణానికి కొత్త బాటలు వేసింది. అన్ని రంగాల అభివృద్ధి... అన్ని వర్గాల సంక్షేమం... భవిష్యత్తు తెలంగాణను ప్రపంచానికి పరిచయం చేసే సరికొత్త ప్రజాపాలన ముద్ర.

### తెలంగాణ ఆర్థిక ప్రగతి

32 నెలల ప్రజాపాలన ఫలితాలు రాష్ట్ర ఆర్థిక ప్రగతిలో స్పష్టంగా కనిపిస్తున్నాయి.

2025–26లో తెలంగాణ తలసరి ఆదాయం రూ.4,18,931. దేశ తలసరి ఆదాయంతో పోలిస్తే తెలంగాణ తలసరి ఆదాయం దాదాపు 91 శాతం అధికం.

రైతు బాగుంటేనే మనం బాగుంటామని ప్రభుత్వం భావిస్తోంది.. రైతులకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాం..

రూ.2 లక్షల వరకు పంట రుణాల మాఫీ. 25 లక్షల కుటుంబాలకు రుణభారం నుంచి విముక్తి.

మన రైతులు దేశానికే ఆదర్శంగా నిలిచారు. వరి సాగు విస్తీర్ణం, ఉత్పత్తిలో పంజాబ్‌ను అధిగమించి దేశంలో నంబర్–1గా నిలిచారు.

యాసంగిలో 81.12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి కొత్త రికార్డు సృష్టించాం..

రైతు భరోసా కింద రూ.36 వేల కోట్ల పెట్టుబడి సాయం. 9 రోజుల్లో 9 వేల కోట్లు.

సన్నవడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇచ్చి అండగా నిలబడ్డాం..

32 నెలల్లో వ్యవసాయం, రైతు సంక్షేమానికి రూ.1.70 లక్షల కోట్లు.

కృష్ణా, గోదావరి జలాల్లో న్యాయమైన వాటాలో రాజీ పడేది లేదు..

### చివరి బొట్టు వరకు సాధిస్తాం..

తుమ్మిడి హట్టి నుంచి పాలమూరు వరకు పెండింగ్ ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తాం..

వ్యవసాయం దండుగ అనే పరిస్థితి నుంచి వ్యవసాయాన్ని పండుగ చేసి రైతుల కళ్లల్లో ఆనందాన్ని చూసేలా పనిచేస్తున్ఆనం..

### మహిళా సాధికారతలో తెలంగాణ దేశానికే చిరునామా.

కోటీ మంది మహిళలకు కోటీశ్వరులను చేయడమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నాం..

మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ పథకం. 335 కోట్ల జీరో టికెట్లు.

34 లక్షల మంది మహిళలు ప్రతి రోజు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం చేస్తున్నారు..

మహిళలకు దాదాపు రూ.11 వేల కోట్ల మేర ఆదా.

గృహజ్యోతి కింద 53 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు.

43 లక్షల కుటుంబాలకు రూ.500కే గ్యాస్ సిలిండర్.

1.68 లక్షల మందికి కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ ద్వారా 4,709 కోట్లు అందించాం..

మహిళా సంఘాలకు రూ.60,487 కోట్ల రుణాలు. రూ.1,900 కోట్ల వడ్డీ రాయితీ.

స్వయం సహాయ మహిళలు తయారు చేసిన ఉత్పత్తులు అమ్ముకోవడానికి శిల్పారామం వద్ద స్టాల్స్ ఏర్పాటు చేశాం..

యూనిఫాంలు, చీరల తయారీ నుంచి పెట్రోలు బంకులు, ఆర్టీసీ బస్సుల యాజమాన్యం వరకు మహిళా సంఘాల వ్యాపార విస్తరణ.

తెలంగాణ మహిళలు దేశంలోనే పారిశ్రామిక వేత్తలు గా మారాలన్నది మా ప్రభుత్వం ఆకాంక్ష..

అన్ని రంగాల్లో వ్యాపారవేత్తలుగా ఎదుగుతున్న మహిళలకు ప్రత్యేక అభినందనలు.

### ఆహార భద్రత – ఇందిరమ్మ ఇండ్లు

ఎన్నో యేళ్లు రేషన్ కార్డుల కోసం ఎదురు చూశారు..

మేం 15 లక్షలకుపైగా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశాం..

3.38 కోట్ల మందికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఆహార భద్రత.

రాష్ట్రవ్యాప్తంగా ఈ రోజు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభిస్తున్నాం.

కొత్త సాంకేతికతతో రేషన్ పంపిణీలో పారదర్శకతను, జవాబుదారీ తనాన్ని పెంచుతున్నాం.

రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ పథకం అమలు చేశాం. ఇది దేశానికి కొత్త నమూనా.

ఇదో విప్లవాత్మక పథకం..

ఇందిరమ్మ ఇళ్లు అంటే పేదల ఆత్మగౌరవ ఆనవాళ్లు ..

మాకు సొంత ఇళ్లు ఉందని చెప్పుకునే భరోసా ప్రజా ప్రభుత్వం కల్పిస్తోంది..

పేదల ఆత్మగౌరవం నిలబెట్టేలా ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నాం..

తొలి దశలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లు. ఒక్కో ఇంటికి రూ.5 లక్షల సహాయం అందిస్తున్నాం..

గిరిజనులు, చంచులు, వెనుకబడిన కుటుంబాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాం.

2.50 లక్షల ఇళ్లను రెండో విడతలో ఇస్తున్నాం..

హైదరాబాద్‌లో క్యూర్ పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇండ్ల టవర్లను నిర్మిస్తున్నాం.

రాష్ట్రంలో వృద్ధులు, వితంతులు, వికలాంగులు, చేనేత కార్మికులు 43 లక్షల మంది పింఛన్లు ఇస్తున్నాం..

కొత్తగా 2.25 లక్షల మందికి పింఛన్లు ఇవ్వబోతున్నాం..

అర్హులైన వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, ఫైలేరియా బాధితులు, తలసేమియా, సికిల్ సెల్, హిమోఫీలియా బాధితులకు కొత్త గా పింఛన్లు మంజూరు చేస్తాం..

వితంతువులు, ఒంటరి మహిళలందరికి పింఛన్లు ఇస్తాం..

సామాజిక న్యాయానికి ప్రజా ప్రభుత్వం దేశంలోనే ఆదర్శంగా నిలుస్తుంది..

సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే నిర్వహించాం..

దేశంలో ఎస్సీ ఉపకులాల వర్గీకరణ అమలు చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ..

బ్రిటిష్ హయాంలో కులగణన జరిగింది. తర్వాత 100 యేళ్లలో ఎవరూ కులగణన చేయలేదు..

తెలంగాణ ప్రభుత్వం విజయవంతంగా కులగణన చేసి కేంద్రానికి ఆదర్శంగా నిలబడింది..

దేశంలోనే ఈ విషయంలో తెలంగాణ గర్వంగా నిలబడింది..

కేంద్ర ప్రభుత్వం కూడా జనగణనలో కులగణన చేయాలని భావించడం వెనుక తెలంగాణ ఉంది..

బీసీలకు రాజకీయాలు, విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ల బిల్లుల ఆమోదించి కేంద్రానికి పంపించాం..

అన్ని వర్గాలకు న్యాయమైన అవకాశాలు కల్పించడానికి ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది..

12 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కనీస వేతనాల సవరణ. కోటి 11 లక్షల మంది కార్మికులకు ప్రయోజనం.

గిగ్ కార్మికులకు చట్టబద్ధ గుర్తింపు, సంక్షేమ బోర్డు, సామాజిక భద్రతకు ప్రత్యేక చట్టం.



వృద్ధ తల్లిదండ్రులు నిరాదరణకు గురవకుండా సంరక్షించే ప్రత్యేక చట్టం.

విద్య

- పాఠశాల విద్య నుంచి ఉన్నత విద్య వరకు సంస్కరణలు.
- కేంద్ర ప్రభుత్వం పర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్లో తెలంగాణ 28వ స్థానం నుంచి 18వ స్థానానికి పురోగతి.
- ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్. 105 స్కూళ్ల మంజూరు.
- ఇప్పటికే 84 స్కూల్స్ కు అనుమతులు ఇచ్చి పనులు ప్రారంభించుకున్నాం..
- ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దుతున్నాం..
- ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ–ప్రైమరీ తరగతులు. తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు.
- ప్రీ–ప్రైమరీ నుంచి ఇంటర్ వరకు 22 లక్షల మంది విద్యార్థులకు అల్పాహారం, పాలు, పోషకాహారం.
- ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో డైట్ ఛార్జీలు 40 శాతం, కాస్మొటిక్ ఛార్జీలు 212 శాతం పెంపు.
- బడుగు బలహీన మైనార్టీ దళిత పిల్లలు ఆత్మగౌరవంతో బతకడానికి ఈ ప్రయత్నం చేస్తున్నాం.
- 11 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట ఇవ్వడం ద్వారా వారికి అండగా నిలుస్తున్నాం..
- విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్మెంట్. యాజమాన్యాలతో సంబంధం లేకుండా ప్రతి విద్యా సంవత్సరం నేరుగా విద్యార్థుల ఖాతాల్లో జమ.
- ఉస్మానియా యూనివర్సిటీ తెలంగాణ ప్రజల గుండె చప్పుడు
- ఉస్మానియా విశ్వవిద్యాలయానికి రూ.1,000 కోట్ల కేటాయింపు.
- సర్టిఫికెట్ ఉంటే సరిపోతు.. దానితో పాటు సాంకేతిక నైపుణ్యం ఉంటేనే ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తున్నాయి..
- తొలి రెండేండ్లలోనే 72 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు పూర్తి చేశాం..

నోటిఫికేషన్ ఇచ్చి ఆగిపోవడం పరీక్షలు నిర్వహించి నియామక పత్రాలు ఇచ్చేంత వరకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేసింది..

టీజీపీఎస్సీ ని ప్రక్షాళన చేసి పారదర్శకంగా పునరుద్ధరించాం..

- టీజీపీఎస్సీ ద్వారా 456 పోస్టులు, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా 7,437 పోస్టుల నియామకానికి నోటిఫికేషన్లు ఇచ్చాం..
- పోటీ పరీక్షలు నిరుద్యోగులు సిద్ధం కావాలి.. ఇతర వ్యాపకాల్లోకి పోవద్దు..
- యువతతో విద్యతో పాటు నైపుణ్యం, ఉద్యోగం కల్పించడం కోసం స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం.

యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీలో 1,190 మంది శిక్షణ. 838 మందికి ప్రముఖ సంస్థల్లో ఉద్యోగాలు సాధించారు..

జాబ్ మేళాలో 5700 మంది ఉద్యోగాలు సాధించారు..

ఆడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా 65 ఐటీఐల ఆధునీకరించాం.

త్వరలో 57 పాలిటెక్నిక్ కాలేజీలను అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా చేస్తున్నాం.

విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యం కోసం ప్రత్యేక దృష్టి పెడుతున్నాం..

యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ, గచ్చిబౌలి స్పోర్ట్స్ డిస్ట్రిక్ట్ ను ఏర్పాటు చేశాం..

మట్టి మాణిక్యాలను వెలికి తీయడానికి సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహించాం..

త్వరలో ఖేలో ఇండియా 2026 ను నిర్వహించబోతున్నాం..

ఉద్యోగాలు సాధించిన యువత, తెలంగాణకు పతకాలు తెస్తున్న క్రీడాకారులు, కోచ్‌లకు ప్రత్యేక అభినందనలు.

వైద్యం మా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అంశం..

రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాం..

ప్రభుత్వ వైద్యరంగాన్ని బలోపేతం చేయడానికి మా ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది..

గోషామహల్‌లో రూ.2,700 కోట్లతో ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం.

వరంగల్లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, సనత్‌నగర్, అల్వాల్, ఎల్బీనగర్‌లో మూడు టిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను సిద్ధం చేస్తున్నాం..

త్వరలో సనత్ నగర్ టిమ్స్ ను ప్రారంభించుకోబోతున్నాం..

తొమ్మిది కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేశాం..మరో 8 మెడికల్ కాలేజీల నిర్మాణం చేస్తున్నాం..

నిమ్స్ లో 2,000 కిడ్నీ మార్పిడి సర్జరీలు నిర్వహించారు.. ఇందులో 1900 మంది రోగులకు ఆరోగ్య శ్రీ, సీఎంఆర్ ఎఫ్ ద్వారా సాయం అందించాం..

ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 5 లక్షల18 వేల మందికి రూ.2,526 కోట్ల సాయం.

తల్లిదండ్రులను పట్టిపీడిస్తున్న సమస్య డ్రగ్స్, అహార కల్తీ

కల్తీ ఆహారం వల్ల ఆరోగ్యం దెబ్బతినే పరిస్థితి ఏర్పడింది.

డ్రగ్స్ ముప్పు, ఆహార కల్తీని ఎదుర్కొనేందుకు కొత్తగా టీజీ సేఫ్ ఏర్పాటు చేశాం..

డ్రగ్స్, ఆహార కల్తీ ఏ మాత్రం జరిగినా ప్రభుత్వం చూస్తు ఊర్కోదు.. కఠినంగా వ్యవహరిస్తాం..

ఆహార కల్తీ నియంత్రణ, డ్రగ్స్ నియంత్రణను ఒకే వ్యవస్థ కిందకు తీసుకువచ్చి ప్రత్యేక లీగల్, ల్యాబొరేటరీ, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాలు.

విస్తృత తనిఖీలు, దాడులు నిర్వహిస్తారు..

తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం..

పట్టణాల్లో ట్రాఫిక్ రద్దీ క్రమబద్ధీకరించి.. హైవేలు, ఔటర్ రింగ్ రోడ్డుపై ప్రమాదాలు తగ్గించేందుకు కొత్తగా టీజీ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ అండ్ రోడ్ సేఫ్టీ బ్యూరో.

- ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం పక్కదారి పట్టకుండా, పన్నులు–రుసుముల ఎగవేతను అరికట్టేందుకు విజిలెన్స్, పౌరసరఫరాల శాఖల్లో ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాల ఏర్పాటు.
- సైబర్ నేరాల నియంత్రణకు ప్రత్యేక పోలీసింగ్. షీ టీమ్స్, భరోసా కేంద్రాలు, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్లు.
- భరోసా ప్రాజెక్టు ద్వారా బాలల అనుకూల న్యాయస్థానాల ఏర్పాటులో తెలంగాణ దేశంలో తొలి అడుగు.

శాంతిభద్రతలను కాపాడుతున్న పోలీసు అధికారులు, సిబ్బంది, వారి కుటుంబాలకు ప్రత్యేక కృతజ్ఞతలు.

ప్రజా ప్రభుత్వం బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ప్రతినెలా ఫస్ట్ తారీఖున ప్రభుత్వ ఉద్యోగాలకు జీతాలు ఇస్తున్నాం.. కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాల చెల్లింపు చేస్తున్నాం.. పేరుకుపోయిన రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల చెల్లించాం.. వంద రోజుల్లో రూ.6000 కోట్ల బకాయిల కింద చెల్లించాం..

## 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ సంఘం



**మేడ్చల్ జిల్లా వెలుతురు ఆగస్టు 15:**

80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా కూకట్పల్లి లోని తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ సంగం, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా భవన్ లో మహనీయుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి ,ఎందరో మహానుభావుల త్యాగఫలం..కోట్లాది భారతీయుల స్వాతంత్ర దేశం మన భారత దేశం అని తెలిపి జాతీయ జెండాను ఆవిష్కరించిన ఉద్యోగుల జెఎసి చైర్మన్ , తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ సంగం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు శ్రీ బి రవి ప్రకాష్ గారు, గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా అయినా మిఠాయిలు పంచి జిల్లా ఉద్యోగులందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో,భరత్ కుమార్ , జిల్లా కార్యదర్శి ,కలెక్టర్ యూనిట్ అధ్యక్షులు కోశాధికారి –

కార్తీక్ – అక్షయ్ కుమార్

కుత్బుల్లాపూర్ యూనిట్ ప్రెసిడెంట్

తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ప్రజలందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 15:**

కర్నాటకలో సిద్ధిరామయ్య హయాంలో వందల కోట్లతో తయారు చేసిన స్మార్ట్ కార్డులన్నీ నిరుపయోగమయ్యాయి

సిద్దిరామయ్యపోయి డీకే శివకుమార్ సీఎంగా వచ్చారు

రేషన్ బియ్యం ఉచితంగా ఇచ్చేది మోదీ ప్రభుత్వమే కదా

తెలంగాణలో 57 లక్షల కార్డుదారులకు దాదాపు 2 కోట్ల మంది ఉచితంగా బియ్యం మోదీ ఇస్తోంది

మరి మోదీ ఫోటో ఎందుకు పెట్టడం లేదు

కేంద్రం ఇచ్చే బియ్యం మీకు అవసరం లేదా?

సొమ్ము ఒకడిది... సోకు ఇంకొకరిదా?

దమ్ముంటే మోదీ ఇస్తున్న బియ్యం అవసరం లేదని కేంద్రానికి లేఖ రాసే దమ్ముందా?

బీఆర్ఎస్ పాలనలోనూ ఇదే పరిస్థితి

పంచాయతీల అభివృద్ధికి కేంద్రం నిధులిస్తే... బీఆర్ఎస్ డ్రామాలాడింది

పీఎంఏవై ఇండ్లు ఇస్తే మేమే ఇచ్చామని గప్పాలు కొడుతున్నారు

కేంద్రం ఏమీ ఇవ్వడం లేదని ఎదురుదాడి చేస్తున్నారు

బీఆర్ఎస్ మాదిరిగానే కాంగ్రెస్ పాలన కొనసాగుతోంది

22ఏ నిషేధిత జాబితా పేరుతో మహాదోపిడీ కొనసాగుతోంది

ఏనుగులు మింగేటోడు పోయి పీనుగలు మింగేటోడు వచ్చాడు

తెలంగాణలో మొత్తం 2 కోట్ల 77 లక్షల ఎకరాలుంటే ఏకంగా 95 లక్షల ఎకరాల భూములను నిషేధిత జాబితాలో పెడతారా

ప్రభుత్వం అమ్మిన భూములను, హెచ్ ఎండీఏ వేలం వేసిన భూములను, ప్రజలు కష్టపడి డబ్బులు చెల్లించి కొనుక్కున్న భూములను, పరిశ్రమలకు అమ్మిన భూములను కూడా 22ఏలో పెడతారా?

ఆ జాబితా నుండి మా భూములను తొలగించాలంటూ ఏళ్ల తరబడి చెప్పులరిగేలా రెవిన్యూ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నా రెండున్నరేళ్లుగా ఎందుకు పట్టించుకోవడం లేదు?

ఫీజుల బకాయిలే ఇయ్యలేదు... వచ్చే ఏడాది నుండి అడ్వాన్స్ గా జమ చేస్తామంటే నమ్మేదెలా?

కోర్టు మెట్టికాయలు వేసినా ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం అడ్వాన్స్ గా రీయంబర్స్ మెంట్ పైసలు ఇస్తామంటే నమ్మేదెవరు?

కాంగ్రెస్ కు చిత్తు శుద్ధి ఉంటే ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలన్నీ చెల్లించాలి

కాంగ్రెస్ అభయ హస్తం తెలంగాణ ప్రజల పాలిటి భస్మాసుర హస్తమైంది.

కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనకు తేడా ఏముంది?

ఒక్క ఆసరా పెన్షన్ కూడా ఇయ్యలే. నిరుద్యోగ భృతి ఇయ్యలే. పేదోడికి డబుల్ బెడ్రూం ఇల్లు ఇయ్యలే. ఆరోగ్య శ్రీ ఇయ్యలే. ఫీజు రీయంబర్స్ మెంట్ ఇయ్యలే.కేసీఆర్ 10 ఏళ్లలో 6 లక్షల కోట్ల అప్పు చేస్తే.. రేవంత్ రెడ్డి రెండున్నరేళ్లలో 3 లక్షల కోట్ల అప్పు చేశారు



ఎన్నికల్లో హామీలిచ్చి మోసం చేయడం బీఆర్ఎస్ కు అలవాటుగా మారితే... 6 గ్యారంటీలు, 420 హామీల పేరుతో అధికారంలోకి కాంగ్రెస్ కూడా హామీల పేరుతో మోసాలను కంటిన్యూ చేస్తోంది

బీఆర్ఎస్ పాలనలో ఒక కుటుంబమే దోచుకుంటే...... కాంగ్రెస్ పాలనలో ఎమ్మెల్యేలు, మంత్రులు, సీఎంతోపాటు ఢిల్లీ పెద్దలకు కూడా దోచి పెడుతున్నారు

హామీలిచ్చినప్పుడు డబ్బులు లేవని తెలియవా? డైవర్షన్ రాజకీయాలతో ఇంకెన్నాళ్లు మోసం చేస్తారు?

50 ఏళ్లు దేశాన్ని, రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ నేతలకు ఆ మాత్రం తెలియకుండానే అడ్డగోలు హామీలిస్తారా?

21 ఏళ్లకే యువత చట్ట సభలకు వచ్చేలా తీర్మానం చేస్తామంటే కాదనే వారెవరు?

కాంగ్రెస్ కు చిత్త శుద్ధి ఉంటే జెన్ జీకి మంత్రి పదవులు, ఎమ్మెల్సీ సీట్లు ఇవ్వండి.జెన్ జీలారా... కాంగ్రెస్ మోసాలను ఎండగట్టండి

కాంగ్రెస్ నేతల మాటల వెనుక ఉన్న అంతరార్ధాన్ని గుర్తించి నిలదీయండి.అవినీతికి తావులేకుండా పాలన చేస్తున్న బీజేపీకి తెలంగాణలో అవకాశమివ్వండి.12 ఏళ్లలో తెలంగాణకు రూ.13 లక్షల కోట్లు ఖర్చు చేసిన ఘనత మోదీదే.హైవేస్, ట్రిపుల్ ఆర్ కోసమే రూ.1.74 లక్షల కోట్లు ఖర్చు చేసినం.బుల్లెట్ ట్రైన్ కారిడార్ కోసం మరో రూ.1.5 లక్షల కోట్లు ఖర్చు చేసేందుకు సిద్ధం.డబుల్ ఇంజిన్ సర్కార్ తోనే మరింత అభివృద్ధి సాధ్యం

# నల్గొండలో జాతీయ పతాకావిష్కరణ చేసిన మంత్రి కోమటిరెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ప్రజాప్రతినిధులకు అధికారులకు స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబ సభ్యులకు నా అన్నదమ్ములకు, ఆడబిడ్డలకు, విద్యార్థిని, విద్యార్థులకు, మీడియా సోదరులకు, నా ప్రాణ సమానమైన నా నల్లగొండ ప్రజలందరికీ పేరు పేరునా 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు..!

''పుట్టుక నీది, చావు నీది బతుకంతా దేశానిది.. అన్న కాళోజీ గారి మాటలను గుర్తు చేసుకుంటూ ''..

''కన్నీళ్లు కారిస్తే కాదు చెమట చుక్క చిందిస్తే చరిత్రను తిరగ రాయగలమన్న శ్రీ శ్రీ స్ఫూర్తితో'' ..

ఈ రోజు 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మీ బిడ్డగా మీ మధ్యలో జరుపుకోవడం నాకు ఎంతో సంతోషంగా, గర్వంగా ఉన్నది.

ఎందరో మహనీయుల త్యాగ ఫలమే.. నేటి మన స్వాతంత్ర్య భారతదేశం.

బ్రిటిష్ పాలన నుంచి దేశానికి విముక్తి కల్పించేందుకు ఎందరో దేశభక్తులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడారు.

1857 నాటి సిపాయిల తిరుగుబాటుతో ప్రారంభమైన స్వాతంత్ర్య సంగ్రామానికి కొనసాగింపుగా ..

మన జాతిపిత మహాత్మా గాంధీ,
పండిట్ జవహర్ లాల్ నెహ్రూ,
సర్దార్ వల్లభాయ్ పటేల్ ,
నేతాజీ సుభాష్ చంద్రబోస్,
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్,
భగత్‌సింగ్ లాంటి..

ఎందరో త్యాగధనులు తమ రక్తం చిందించి, చెమట చుక్కలు రాలిస్తే మనకు ఈ స్వేచ్ఛ లభించింది.

1947 ఆగస్టు 15న మన దేశం బ్రిటిష్ "నిరంకుశ సంకెళ్లు బద్దలు కొట్టుకుని, విముక్తి పొంది స్వతంత్ర్య భారతదేశంగా అవతరించింది."

అందుకే స్వాతంత్ర్యం అంటే కేవలం ''ఒక రోజు'' పండుగ కాదు.

''స్వాతంత్ర్యం అంటే మన దేశం కోసం అసువులు బాసిన వారి

త్యాగాలను గుర్తు చేసుకోవడం.

స్వాతంత్ర్యం అంటే దేశం అభివృద్ధి కోసం మన వంతు కృషి చేయడం.

స్వాతంత్ర్యం అంటే దేశం కోసం నిజాయితీగా పనిచేయడం...

స్వాతంత్ర్యం అంటే సమాజం కోసం బాధ్యతగా నిలబడడం...''

భారతదేశం మరింత బలమైన, అభివృద్ధి చెందిన దేశంగా ఎదగడానికి మన వంతు పాత్ర పోషించడమే నిజమైన స్వాతంత్ర్య స్ఫూర్తి.

''నిరంకుశ పాలకుల తుపాకులకు ఎదరొడ్డి నెత్తురు చిందించిన వీరులను కన్న పుణ్యభూమి నా నల్లగొండ''

నల్లగొండ పేరు వింటేనే తనువు గర్వంతో ఉప్పొంగి పోతుంది!

అందుకే నేను గర్వంగా చెబుతున్నాను...

నల్లగొండ అంటే పోరాటం!
నల్లగొండ అంటే త్యాగం!
నల్లగొండ అంటే తిరుగుబాటు!
నల్లగొండ అంటే ఆత్మగౌరవం!
నల్లగొండ అంటే ప్రేమాభిమానాలకు ప్రతీక.

స్వాతంత్ర్య ఉద్యమంలో, సాయుధ పోరాటంలో నా నల్లగొండ జిల్లా సింహభాగం పాత్ర పోషించింది.

గుండె బలమున్నది.. చేతిలో దివ్వె ఉన్నది!
నల్లగొండ బిడ్డల రక్తంలో సమరసింహాల ధైర్యమున్నది!
బానిస సంకెళ్లను తెంచిన గొడ్డలి దెబ్బ మనది..
స్వేచ్ఛా జెండాను ఎగరేసిన పౌరుషాల గడ్డ మనది!
నాడు దొరల అరాచకాలకు,
దేశ్‌ముఖ్‌ల దుర్మార్గపు అణచివేతకు
వ్యతిరేకంగా ఈ గడ్డ ఎలా తిరగబడిందో మనందరికీ తెలుసు.

బందూకు పట్టి...
ప్రాణాలను పణంగా పెట్టి...
వెట్టి చాకిరీకి, దోపిడీకి, దౌర్జన్యానికి వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర ఈ నల్లగొండ మట్టిది.

వీరనారి చాకలి ఐలమ్మ...
భూమి కోసం...
భుక్తి కోసం....
నాటి దొరల గడీలను బద్దలు కొట్టి...
నైజాం సైన్యాన్ని పారద్రోలిన ఆ వీరనారి పోరాటం తలుచుకుంటే ఇప్పటికీ ఒళ్లు గగుర్పొడుస్తుంది!

"నా భూమి జోలికొస్తే... ఆ భూమిలోనే నీ గోరి కడుతాం" అనే తెగువతో దొరల గుండెల్లో వణుకు పుట్టించిన పోరాట స్ఫూర్తికి ఈ నల్లగొండ మట్టే సాక్ష్యం.

కంటిమీద కునుకు లేకుండా విప్లవ శంఖం పూరించి, నైజాం గుండెల్లో నిద్రపోయిన మహానేత, రైతు బాంధవుడు మన రావి నారాయణరెడ్డి గారు!

ఆరుట్ల రామచంద్రారెడ్డి, ఆరుట్ల కమలాదేవి దంపతులు మరియు బొమ్మగాని ధర్మభిక్షం త్యాగాలకు ప్రతీకగా నిలిచి, నల్లగొండ వీధుల్లో చావుకు భయపడకుండా స్వాతంత్ర్య నినాదాలు మార్మోగించిన మన వీరుల త్యాగాలను స్మరించుకోవడం మన బాధ్యత...

''ఏ పోరాటంలోనైనా నల్లగొండది
కేవలం ఒక పాత్ర కాదు... ఒక చరిత్ర!''

''అందుకే ఉద్యమ చరిత్రను తిరగేస్తే...
ప్రతి పేజీలో నల్గొండ పోరాట స్ఫూర్తి కనిపిస్తుంది.''

నల్లగొండ... నా ఊపిరి..

మీ ఆశలు, మీ ఆకాంక్షలు నెరవేర్చడానికి నా శ్వాస ఉన్నంత వరకు పాటుపడుతూనే ఉంటా...

మన నల్లగొండ నీటి కష్టాలు తీర్చడానికైనా...
ప్రగతి బాటలో ముందుంచడానికైనా ...
నా ప్రాణాలైనా అడ్డుపెడతా.. నా సర్వ శక్తుల కృషి చేస్తా...

పోరాటాల వారసత్వం మనది...
సాధించుకునే నైజం మనది!
అమరవీరుల త్యాగాల సాక్షిగా..

మన నల్లగొండను అగ్రభాగాన నిలబెడతానని స్వాతంత్ర్యదినోత్సవ వేడుక సందర్భంగా మీ బిడ్డగా మాట ఇస్తున్న...!

తెలంగాణ కోసం తన మంత్రి పదవిని త్యాగం చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ వంటి మహనీయులు నాకు ఆదర్శం.

30 ఏళ్ళుగా మీరు ఎంతగానో ఆదరించి, అక్కున చేర్చుకున్న మీ బిడ్డ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎప్పుడూ పదవుల కోసం ఆశపడలేదు.

నాడు తెలంగాణ రాకపోతే, నా ప్రజల ఆకాంక్ష నెరవేరకపోతే ఈ పదవులు ఎందుకని.. నా మంత్రి పదవిని తృణప్రాయంగా విసిరికొట్టి, ఆమరణ నిరాహారదీక్షతో ఉద్యమ క్షేత్రంలోకి దిగి.. తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను శ్రీమతి సోనియా గాంధీ గారికి తెలియజెప్పిన చరిత్ర నాది!

నాడు చావుకు బయపడకుండా దీక్షబూనితే... నా వెనుక నిలబడ్డది నా నల్లగొండ ప్రజలు.. వారి ఆశీస్సులు!

అధికారం శాశ్వతం కాదు.
ప్రజల కోసం చేసిన పోరాటం మాత్రమే శాశ్వతం.
ప్రజల కోసం చేసిన త్యాగమే చరిత్రలో నిలిచిపోతుంది.

తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత మనపై ఇంక ఎంతో బాధ్యత పెరిగింది.

తెలంగాణ తెచ్చుకున్నది కేవలం ఒక భౌగోళిక రాష్ట్రం కోసం కాదు..

తెలంగాణ ప్రజల జీవితాల్లో మార్పు కోసం..
ప్రతి పేదవాడి ఇంట్లో వెలుగులు నిండాలి..
ప్రతి రైతు ముఖంలో చిరునవ్వు కనిపించాలి.
యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రావాలి.
మహిళలకు భద్రత, గౌరవం, ఆర్థిక స్వావలంబన కలగాలి.
ప్రతి గ్రామానికి మంచి రహదారి ఉండాలి.
ప్రతి కుటుంబానికి తాగునీరు అందాలి.
ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలి.
ఇదే ప్రజా ప్రభుత్వ లక్ష్యం.
ఇదే మన ప్రభుత్వ బాధ్యత.

ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతు రుణమాఫీ, రైతు భరోసా, మహాలక్ష్మి వంటి సంక్షేమ కార్యక్రమాలతో పాటు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, రహదారుల అభివృద్ధి, తాగునీరు, విద్య, వైద్యం, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టాం.

# నిజాంపేట్ జర్నలిస్ట్ కాలనీలో ఘనంగా 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.

- జాతీయ జెండాను ఆవిష్కరించిన జర్నలిస్ట్ కాలనీ అధ్యక్షుడు తన్నీరు శ్రీనివాస్.
- కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి)ఆగస్టు 15:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ డివిజన్ జర్నలిస్ట్ కాలనీలో శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం ఆవరణలో 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని, కాలనీ అధ్యక్షుడు తన్నీరు శ్రీనివాస్ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు



ఇంత ప్రశాంతమైనటువంటి జీవనాన్ని కొనసాగిస్తున్నామంటే దానికి ఎందరో మహానుభావులు దేశ స్వాతంత్రం కోసం పోరాడారన్నారు వారందరినీ స్మరించుకొని వారి త్యాగాన్ని గుర్తు చేశారు. దేశం అభివృద్ధి చెందాలంటే దేశంలోని ప్రతి ఒక్క పౌరులు కూడా వ్యక్తిగత అభివృద్ధి చెందాలని విద్యార్థులు మంచి పౌరులుగా ఎదిగి సమాజంలో మంచి పేరు ప్రతిష్టలు పొంది దేశానికి మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు.

దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు.

కుత్బుల్లాపూర్ టి డబ్ల్యు జె ఎఫ్ ప్రధాన కార్యదర్శి అంగూరు గోవిందరావు మాట్లాడుతూ దేశ ఐక్యత, సమగ్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, యువత దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో ఆలయ పూజారి రాకేష్ పంతులు, టేకుల సుధాకర్ రెడ్డి , నాగేంద్ర చారి, రాముయాదవ్, మల్లికార్జున్,ముక్క దేవేందర్ గుప్తా, వెంకట్రావు, రమేష్, లక్ష్మణ్ ,బంటి, లక్ష్మీనారాయణ,

శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం ఉత్సవ కమిటీ సభ్యులు , జర్నలిస్ట్ లు, విద్యార్థులు, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) ఆగస్టు 15:**

80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అంగూరు గోవిందరావు,మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమీది అశోక్ హాజరై జండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించి, దేశభక్తి నినాదాలతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను అర్పించిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు.

నియోజకవర్గ ప్రజలకు, జర్నలిస్ట్ లకు తమ హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను స్మరించుకోవడం, దేశభక్తి, ఐక్యత మరియు జాతీయ సమగ్రత వంటి విలువలను నిలబెట్టడం యొక్క ప్రాముఖ్యతను తెలిపారు.

యువత దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, ఐక్యత, దేశభక్తి సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని అన్నారు.



రాష్ట్ర కమిటీ సభ్యులు నాగరాజుగౌడ్, మాట్లాడుతూ.... జర్నలిస్టుల సంక్షేమం కోసం అనేక రకాల ఆందోళనలు, పోరాటాలు నిర్వహిస్తూ జర్నలిస్టులు పక్షాన నిలబడిన ఏకైక సంఘం టిడబ్ల్యూజేఎఫ్ అని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ శివకుమార్, బాలరాజు, సంజీవరెడ్డి, రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు చిన్నబాబు, పి.శంకర్, జోగు వెంకటేష్, కోటేశ్వరరావు, సామల వెంకటేష్, సౌభాగ్య వతి,సురేష్,బబ్ బాయ్, సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

# ఆహార భద్రతకు చారిత్రాత్మక విస్తరణకు నాంది

- సంగారెడ్డి వేదికగా 1.06 కోట్ల స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి
- 3.42 కోట్ల మందికి ఆహార భద్రత
- ప్రతి లబ్ధిదారుడికి నెలకు 6 కిలోల సన్నబియ్యం ఉచితం
- కాంగ్రెస్ ప్రభుత్వ ఆహార భద్రతా విజయాలను ఉత్తమ్ వివరిస్తుండగా హర్షధ్వానాలతో మార్మోగిన భారీ సభ
- స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హర్షం

**సంగారెడ్డి, వెలుతురు ఆగస్టు 15:**

తెలంగాణలో 3.42 కోట్ల మందికి ఆహార భద్రత కల్పిస్తూ 1.06 కోట్లకు పైగా స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయడం చారిత్రాత్మక మైలురాయని, దేశంలోనే అతిపెద్ద ఆహార భద్రతా కార్యక్రమాల్లో ఇదొకటని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ బృహత్తర కార్యక్రమాన్ని సాకారం చేసిందన్నారు.స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సంగారెడ్డిలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని లాంఛనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, స్మార్ట్ రేషన్ కార్డు అంటే కేవలం ఒక భౌతిక గుర్తింపు కార్డు మాత్రమే కాదని, తెలంగాణలోని ప్రతి అర్హ కుటుంబానికి ఆహార భద్రతతో పాటు గౌరవప్రదమైన జీవనానికి ప్రభుత్వం ఇస్తున్న భరోసా అని స్పష్టం చేశారు."స్మార్ట్ రేషన్ కార్డు ఒక కార్డు మాత్రమే కాదు... ప్రతి అర్హ కుటుంబానికి ఆకలి భయం లేని జీవితాన్ని అందిస్తామన్న ప్రభుత్వ హామీ" అని మంత్రి ప్రకటించగా సభికుల నుంచి పెద్ద ఎత్తున హర్షధ్వానాలు వెల్లువెత్తాయి.<

రాష్ట్రంలోని మొత్తం 33 జిల్లాల్లో ఒకేసారి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభమైందని మంత్రి తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా 1,06,28,092 స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా 3,42,57,109 మంది లబ్ధిదారులు ఆహార భద్రత పరిధిలోకి వచ్చారని చెప్పారు. ఇది తెలంగాణ జనాభాలో సుమారు 85 శాతానికి సమానమని వివరించారు.

## ప్రజా పంపిణీ వ్యవస్థలో విప్లవాత్మక మార్పు

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పంపిణీ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గతంలో రేషన్ దుకాణాల ద్వారా సరఫరా చేసిన దొడ్డు బియ్యం స్థానంలో ప్రజలు ఇష్టంగా తినే నాణ్యమైన సన్నబియ్యాన్ని ఉచితంగా అందించే చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నామని చెప్పారు.

ఆహార భద్రతా వ్యవస్థ విస్తరణకు ముందు రాష్ట్రంలో సుమారు 89.95 లక్షల రేషన్ కార్డుల ద్వారా 2.81 కోట్ల మంది లబ్ధిదారులు ఉన్నారని తెలిపారు. 2025 జనవరి 26 నుంచి ప్రభుత్వం అదనంగా 16.32 లక్షల రేషన్ కార్డులను మంజూరు చేసి, 61 లక్షలకు పైగా కొత్త లబ్ధిదారులను ఆహార భద్రత పరిధిలోకి తీసుకొచ్చిందన్నారు.

రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని మంత్రి స్పష్టం చేశారు. "ఇంకా ఏ అర్హ కుటుంబమైనా రేషన్ కార్డు పొందకుండా మిగిలి ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చు. అర్హతను పరిశీలించిన అనంతరం వారికి రేషన్ కార్డు మంజూరు చేస్తాం. ప్రతి అర్హుడికి నెలకు ఆరు కిలోల సన్నబియ్యం ఉచితంగా అందిస్తాం. ఆహార భద్రత విషయంలో ఒక్క అర్హుడినీ విస్మరించేది లేదు" అని చెప్పారు.

## రూ.14,850 కోట్లతో సన్నబియ్యం కార్యక్రమం

ప్రజా పంపిణీ వ్యవస్థలో తీసుకొచ్చిన అత్యంత కీలకమైన మార్పు ఉచిత సన్నబియ్యం పంపిణీ అని ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతి అర్హ లబ్ధిదారుడికి నెలకు ఆరు కిలోల చొప్పున ఫోర్టిఫైడ్ సన్నబియ్యాన్ని పూర్తిగా ఉచితంగా అందిస్తున్నామని, ఇందుకోసం ప్రభుత్వం ఏటా దాదాపు రూ.14,850 కోట్లు వ్యయం చేస్తోందని తెలిపారు.

గతంలో రేషన్ దుకాణాల ద్వారా అందించిన దొడ్డు బియ్యాన్ని చాలామంది లబ్ధిదారులు వినియోగించకపోవడంతో అది అక్రమ మార్గాల్లోకి వెళ్లే పరిస్థితులు ఉండేవని చెప్పారు. ఈ పరిస్థితిని సమూలంగా మార్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను సన్నరకాల వరి సాగు వైపు ప్రోత్సహిస్తూ, క్వింటాల్‌కు రూ.500 బోనస్ చెల్లించి ధాన్యాన్ని కొనుగోలు చేసి, అదే నాణ్యమైన సన్నబియ్యాన్ని ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా కుటుంబాలకు అందిస్తోందన్నారు.

"ప్రజలు నిజంగా తినాలనుకునే నాణ్యమైన బియ్యం వారి ఇంటి గడపకు చేరుతోంది. ఆహార భద్రతకు అసలైన అర్థం ఇదే" అని మంత్రి పేర్కొన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెలా సుమారు 2.16 లక్షల మెట్రిక్ టన్నుల ఫోర్టిఫైడ్ సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, అంగన్‌వాడీ కేంద్రాలకు కూడా నాణ్యమైన



సన్నబియ్యం సరఫరా చేస్తూ విద్యార్థులు, చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు మెరుగైన పౌష్టికాహారం అందిస్తున్నామని చెప్పారు.

రైతు పొలం నుంచి పేదవాడి భోజన పళ్లెం వరకు

తెలంగాణ ఆహార భద్రతా కార్యక్రమానికి రైతు సంక్షేమంతో విడదీయరాని సంబంధం ఉందని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం ఒకవైపు ప్రజలకు నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా అందిస్తూనే, మరోవైపు రైతులు పండించిన ధాన్యాన్ని కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసి, నగదును నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తోందన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో నీటి నిల్వలపై ఆధారపడకుండానే తెలంగాణ రికార్డు స్థాయిలో వరి ఉత్పత్తి, ధాన్యం సేకరణ సాధించిందని చెప్పారు.

2025–26లో సుమారు 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం సేకరించిందని, గత మూడు వ్యవసాయ సంవత్సరాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మొత్తంగా 376.51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి, సన్నరకాల ధాన్యం బోనస్‌తో కలిపి సుమారు రూ.90,314 కోట్లను రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేసిందని వివరించారు.

"ఒకవైపు రైతు పండించిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేసి రైతుకు అండగా నిలుస్తోంది. మరోవైపు అదే నాణ్యమైన ఆహార ధాన్యాన్ని పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఉచితంగా అందిస్తోంది. రైతు పొలం నుంచి కుటుంబం భోజన పళ్లెం వరకు సాగుతున్న సంపూర్ణ సంక్షేమ శృంఖల ఇది" అని ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## స్మార్ట్ కార్డులతో సాంకేతికత —— పారదర్శకత

కొత్త లామినేటెడ్ స్మార్ట్ రేషన్ కార్డులు లబ్ధిదారులకు సురక్షితమైన భౌతిక గుర్తింపును కల్పించడంతో పాటు ప్రజా పంపిణీ వ్యవస్థలో సాంకేతికత, పారదర్శకతను మరింత పెంచుతాయని మంత్రి తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వ హోలోగ్రామ్, అధికారిక చిహ్నం, వాటర్‌మార్క్, మైక్రోటెక్స్ట్, హిడెన్ ఇమేజెస్, యూవీ సెక్యూరిటీ ఫీచర్లు, ఎన్‌క్రిప్టెడ్ క్యూఆర్ కోడ్ తదితర భద్రతా లక్షణాలను కార్డుల్లో పొందుపరిచినట్లు చెప్పారు. దీనివల్ల నకిలీ కార్డులు, దుర్వినియోగాన్ని సమర్థంగా అరికట్టవ




చ్చన్నారు.

T-Ration యాప్ ద్వారా కుటుంబ సభ్యుల వివరాలు, నెలవారీ ఆహార ధాన్యాల కేటాయింపు, లావాదేవీలు, సంబంధిత చౌకధరల దుకాణం వివరాలు తదితర డిజిటల్ సేవలను లబ్ధిదారులు పొందవచ్చని తెలిపారు.

ప్రజా పంపిణీ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న 17,350 మంది చౌకధరల దుకాణాల డీలర్ల సేవలను మంత్రి అభినందించారు. వారి న్యాయమైన సమస్యలు, డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా పనిచేస్తుందని హామీ ఇచ్చారు.

## ఆకలి నుంచి విముక్తే నిజమైన స్వాతంత్ర్యం

స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుందని ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఆకలి, పేదరికం, అభద్రత నుంచి ప్రతి కుటుంబానికీ విముక్తి లభించినప్పుడే స్వాతంత్ర్య ఫలాలు సంపూర్ణంగా ప్రజలకు చేరినట్లవుతుందని అన్నారు.ఈ భారీ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేస్తున్న పౌర సరఫరాల శాఖ అధికారులు, జిల్లా యంత్రాంగాలు, చౌకధరల దుకాణాల డీలర్లు, సిబ్బందిని మంత్రి అభినందించారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి పారదర్శకతతో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

రేషన్ కార్డుల విస్తరణ, ఉచిత సన్నబియ్యం పంపిణీ, రైతులకు ధాన్యం కొనుగోలు ద్వారా అందిస్తున్న భరోసా గురించి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించిన ప్రతిసారీ సంగారెడ్డి సభ హర్షధ్వానాలు, చప్పట్లతో మార్మోగింది.

"స్మార్ట్ రేషన్ కార్డు కేవలం గుర్తింపు కార్డు కాదు. ప్రతి అర్హ కుటుంబానికి గౌరవంతో కూడిన ఆహార భద్రతను కల్పిస్తామన్న ప్రభుత్వ సంకల్పానికి ప్రతీక" అని మంత్రి పునరుద్ఘాటించారు.

ఈ చారిత్రాత్మక కార్యక్రమాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆకలిలేని, సుభిక్షమైన, సమ్మిళిత తెలంగాణ నిర్మాణమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com